సూర్య www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

visit us @ http://epaper.suryaa.com
శనివారం | 27 డిసెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 66
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం సప్తమి ఉ.9.01, ఉత్తరాభాద్ర తె.5.08, వర్జ్యం మ.3.12 నుంచి 4.45 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.19 నుంచి 7.48 వరకు

# 'జెన్-జీ'పై నమ్మకముంది



● మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి ● జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నా ● క్రమశిక్షణతో, కష్టపడి మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి ● వీర్ బాల్ దివస్' జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోడీ

జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నానని, వారు కష్టపడి పనిచేసి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

6 లో

## జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి ముర్ము



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. డిసెంబరు 28న కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి సీ సార్టీ చేయనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఆమె గోవా, ఝార్ఖండ్, కర్ణాటకలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోనే జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. రెండు నెలల క్రితం కూడా రాష్ట్రపతి ఇలాంటి సాహసమే చేశారు.

## భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం

● వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిన దేశం మనది ● సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం ● సున్నాను ఆవిష్కరించాం...భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు చేయాలి ● దేశ సంస్కృతిని పరిరక్షిస్తూ... దేశాభివృద్ధికి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం ● తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు




2 లో

## నష్టాలతో ముగిసిన సూచీలు



● సెన్సెక్స్ 367.25 పాయింట్ల నష్టం ● నిఫ్టీ 99.80 పాయింట్ల వద్ద స్థిరం ● డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.86

5 లో

## ఏపీలో భారీగా మున్సిపల్ కమిషనర్లు బదిలీ..!




ఏపీలో కొత్త ఏడాది వేళ పలువురు మున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.

2 లో

## హెచ్-1బీ' అంశాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లాం



విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గజ్వేల్ గడ్డ ఇకపై కాంగ్రెస్ అడ్డా



2 లో

● రేవంత్ సర్కార్ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు ఆశీర్వదించారు ● రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

గజ్వేల్ గడ్డ ఇక పై కాంగ్రెస్ అడ్డా అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని చెప్పారు.

## ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

● నారా లోకేష్ విద్యా అమృతంకు శ్రీకారం ● మాజీ ఎంపి దివంగత కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు నిర్వహణ ● 32 ఉన్నత పాఠశాలలో 1836 విద్యార్థిని, విద్యార్థులకు 100 రోజులు పౌష్టికాహారం ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



2 లో

## మేడారం.. ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

● కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణ ● శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు ● మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి.. ● ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట ● ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు.. ● సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం



2 లో

## అంతే ఇంతే!




జగన్ మీద కోపం అందరి మీద చూపిస్తున్నారా సార్!

## 42 శాతంతోనే ఎన్నికలకు వెళ్లాలి

● పెంచిన రిజర్వేషన్లతోనే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించాలి ● వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రిజర్వేషన్లపై చర్చ జరపాలి ● చట్టబద్ధంగా అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలి ● సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



7 లో

బీసీలకు వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయి.

## ఇంకా వందరోజులూ కూడా లేదు



6 లో

● టార్గెట్ పూర్తి చేసేందుకు భద్రతా బలగాల స్కెచ్ ● ముమ్మరమైన మావోయిస్టుల గాలింపు ● దండకారణ్యంలోకి చొచ్చుకెళ్తున్న భద్రతా బలగాలు ● కేంద్రం విధించిన గడువు మరో మూడు నెలల సమయమే ● అత్యధికంగా ఈ ఏడాదే 74 క్యాంపులు ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు మరో మూడు నెలలు మాత్రమే ఉండటంతో మిగిలిపోయిన మావోయిస్టుల పరిస్థితిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇంకా 95రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. నానాటికీ అడవుల్లోకి చొచ్చుకెళ్తున్న భద్రతా బలగాల నుంచి వారు ఎలా తప్పించుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్పులకు రూ.90.50 కోట్లు మంజూరు

● పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా పీఎం యశస్వి పథకం కింద రెండో విడతగా కళాశాల, పాఠశాల ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల నిమిత్తం రూ.90.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యా సంవత్సరానికి గానూ రెండో విడతగా రూ.69.40 కోట్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు కోసం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.



2 లో

# భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం

● వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిన దేశం మనది ● సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం ● సున్నాను ఆవిష్కరించాం... భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు చేయాలి ● దేశ సంస్కృతిని పరిరక్షిస్తూ... దేశాభివృద్ధికి ఆర్ఎస్ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం ● తిరుపతిలో భారతీయ విజ్ఞాన సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా పరిఢవిల్లింది. ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్యభట్ట సున్నా, ఫ్లోటింగ్ అంటే ఏమిటో ప్రపంచానికి నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం... ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోదీ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించాం. 2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించింది. పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్వహించుకున్న దేశం మన భారత దేశం. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్సిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది... జీరోను భారతీయులే కనుగొన్నారు. మెడికల్ సర్జరీని క్రీస్తు కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతం. అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యం వంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు."అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్**

"మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు... మరింత విస్తృత పరిధిలోకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అద్భుతంగా కృషి చేస్తోంది. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాంతమైన తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు... వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్ వంటి దేశాల్లో 2 వేల ఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారత దేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్ గానే ఉండేది... కానీ విదేశీ పాలన, స్వాతంత్య్రం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీల వల్ల దేశం ఇబ్బంది పడింది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి... ఐటీ రివల్యూషన్ అందిపుచ్చుకున్నాం. వివిధ దేశాల్లోని ప్రముఖ సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2047 నాటికి భారత దేశం ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలుస్తుంది. ప్రతి ఇంట ముగ్గురు పిల్లలు కనాలని మోహన్ భగవత్ చెబుతున్నారు... నేనూ అదే చెబుతున్నా. ఇప్పుడు మన జనాభానే అస్సెట్ మారారు. కొన్ని దేశాలు వయోభారం సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. మనకు ఆ ఇబ్బంది లేదు. తిరుగులేని యువశక్తితో కూడిన దేశం మనది. ఈ సంపద దేశాన్ని అగ్ర భాగంలో నిలుపుతుంది. భారతదేశం నెంబర్-1 స్థానంలోకి వెళ్లనున్న సందర్భంలోనే పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గే వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. గంగా-కావేరీ నదుల అనుసంధానం అనేది జరగాలి... అప్పుడు నీటి భద్రత కలుగుతుంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత దేశం ఛాంపియన్. దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారు... ఇప్పుడు ప్రధాని నరేంద్ర అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు. విప్లవ ఆలోచనలు చేయాలి... కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. భారత దేశం భవిష్యత్తులో సూపర్ పవర్ గా మారబోతోంది. ఇదే సమయంలో దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ప్రత్యేకంగా నిలబట్టేంది మన



విలువలు, సంప్రదాయాలే. ఆ దిశగా మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. విలువలు, నైతికత వంటి అంశాలను పెంపొందించేందుకు మోహన్ భగవత్ 'గ్రౌండ్ ప్రిపేర్' చేస్తున్నారు. భారతదేశంలో అద్భుతమైన కుటుంబ వ్యవస్థ ఉంది. అందరికీ భద్రత కల్పించేలా మన కుటుంబ వ్యవస్థ ఉంటుంది. మన పూర్వీకుల గురించి పిల్లలకు సోదాహరణంగా వివరించాలి. మన పురాణ పురుషుల గొప్పదనాన్ని యువతకు తెలియచెప్పాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏపీలో అభివృద్ధి చెందేలా ప్రణాళికలు**

"ఏపీలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నాం. క్వాంటం, ఏఐ వంటి వాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే ఏపీ నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నాం. టెలికాం సంస్థలతో కనెక్టివిటీ పెరిగింది. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎయిరో స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్క్ వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు విశాఖలో పెట్టబోతోంది. అలాగే ఇంకా చాలా కంపెనీలు ఏపీకి రాబోతున్నాయి. ప్రాంతాల వారీగా ఏయే రంగాల్లో అభివృద్ధి చేయవచ్చో ప్రణాళికలు వేసుకుని రూపొందించాం."అని సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్ రెడ్డి, సంస్కృత విద్యాపీఠం కులపతి జీఎస్ఆర్కే శాస్త్రి పాల్గొన్నారు.

# సూపర్ మ్యాన్ గురించి కాదు... హనుమాన్ గురించి చెప్పండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. పురాణాలు.. పురాణ పురుషుల గొప్పదనం గురించి సీఎం చక్కగా వివరించారు. భారత దేశం

● అవతార్ సినిమా గురించి కాదు... భగవంతుని అవతారాల గురించి వివరించండి ● భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో అందర్నీ ఆకట్టుకునేలా సీఎం చంద్రబాబు ప్రసంగం ● చరిత్ర, పురాణ పురుషుల గొప్పదనం అర్థమయ్యేలా ముఖ్యమంత్రి ప్రసంగం ● సీఎం ప్రసంగంతో చప్పట్లతో మార్మోగిన భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రాంగణం

గొప్పదనాన్ని నేటి తరానికి అర్థమయ్యేలా చెప్పిన చంద్రబాబు ప్రసంగానికి సభికుల నుంచి చక్కటి స్పందన వచ్చింది. భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా... మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింతగా పరిఢవిల్లింప చేసేలా కృషి చేస్తున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ 7వ సదస్సు తిరుపతిలో ప్రారంభమైంది. ఇలాంటి సదస్సులో సీఎం చంద్రబాబు చేసిన ప్రసంగం అందరిలోనూ ఆలోచనను రేకెత్తించింది. మన సంస్కృతిని చాటి చెప్పేవి పురాణాలే : భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."స్పైడర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్ వంటివి కాకుండా... మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి. హాలీవుడ్ సూపర్ హీరోల కంటే మన పురాణ పురుషులు గొప్ప వారు.. వారి చరిత్రను వివరించాలి. సూపర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడు... ఆ విషయాన్ని యువతకు, చిన్నారులకు చెప్పాలి. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మన అర్జునుడు గొప్ప యోధుడు. మన కృష్ణుని మహిమలు, శివుడి మహత్యం గురించి యువతకు బోధించాలి. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవ్వరూ లేరు... రామరాజ్యం గురించి వివరించాలి. అవతార్ సినిమాకంటే మన భారత, రామాయణాలు గొప్పవి.. భగవంతుని అవతారాల గురించి పిల్లలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. బకాసురుడు, కంసమామ లాంటి రాక్షసుల గురించి కూడా చెప్పాలి. ఎవరు మంచి వాళ్లో... ఎవరు చెడ్డవాళ్లో చెప్పగలిగితే మంచికి, చెడుకి వ్యత్యాసాలు పిల్లలకు తెలుస్తాయి. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణ గాథలతో కూడిన సినిమాలు చేశారు. విలువలను చెబుతూ సినిమాల ద్వారా చైతన్యం తెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్. పురాణాలకు, మన సంస్కృతికి అంతటి గొప్పదనం ఉంది. వీటిని పిల్లలకు వివరించి చెప్పినప్పుడే యువత, చిన్నారుల్లో మనో వికాసం కలుగుతుంది. మన దేశ ఔన్నత్యం గురించి తెలుస్తుంది. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి"అని సీఎం చెప్పారు.

## ఏపీలో భారీగా మున్సిపల్ కమిషనర్లు బదిలీ..!

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కొత్త ఏడాది వేళ పలువురు మున్సిపల్ కమిషన్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మరికొందరికి షాకులిచ్చింది. ఈ మేరకు రాష్ట్రంలో 11 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో పలువురు వివిధ హోదాల్లో ఉన్న వారు కూడా ఉన్నారు. వీరిని తక్షణం బదిలీ అయిన కొత్త ప్రాంతాలకు వెళ్లి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో వారు బదిలీపై వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో ఇవాళ జరిగిన బదిలీల్లో అనంతపురం డిప్యూటీ కమిషనర్ గా ఉన్న పావనిని పార్వతీ పురం మున్సిపల్ కమిషనర్ గా మార్చారు. పార్వతీపురంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ కిషోర్ కుమార్ ను అక్కడి నుంచి సీడీఎంఏలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నరసాపురం మున్సిపల్ కమిషనర్ గా ఉన్న అంజయ్యను అనంతపురం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేసారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆర్ వెంకట్రామిరెడ్డిని నరసాపురం మున్సిపల్ కమిషన్ గా బదిలీ చేశారు. టిడ్కో జనరల్ మేనేజర్ గా ఉన్న శారదా దేవిని తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ లో అదనపు కమిషనర్ గా బదిలీ చేశారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో సహాయ కమిషనర్ గా ఉన్న కొండయ్యను పెడన మున్సిపాలిటీ కమిషనర్ గా పంపారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న మంజునాథ్ గౌడ్ ను ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సహాయ కమిషనర్ గా పంపారు. అలాగే వెయిటింగ్ లో ఉన్న డానియల్ జోసఫ్ ను చీరాల మున్సిపల్ కమిషనర్ గా పంపారు. చీరాల మున్సిపల్ కమిషనర్ గా ఉన్న అబ్దుల్ రషీద్ ను సీడీఎంఏలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కడప కార్పోరేషన్ శానిటరీ సూపర్ వైజర్ గా ఉన్న లక్ష్మీనారాయణను రాజంపేట మున్సిపల్ కమిషనర్ గా మార్చారు. రాజంపేట మున్సిపల్ కమి,నరర్ గా ఉన్న అతని అసలు పోస్టు అయిన కర్నూలు కార్పోరేషన్ లో శానిటరీ ఇన్ స్పెక్టర్ గా మార్చారు. భీమిలి జోనల్ కమిషనర్ గా ఉన్న ఇపినాయుడిని మధురవాడ 2 జోనల్ కమిషనర్ గా మార్చారు. వెంకటగిరి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ గా ఉన్న వెంకట్రామిరెడ్డిని నందికొట్కూరు కమిషనర్‌గా పంపారు.

# హైకోర్టు ముంగిట.. టీటీడీ పరకామణి చోరీ కేసు

## 'ఆస్తుల దాకా' వెళ్లిన ఏసీబీ దర్యాప్తు!

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి, డిసెంబర్ 26: తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో చోటుచేసుకున్న సంచలన చోరీ కేసు ఇప్పుడు నేరుగా హైకోర్టు పర్యవేక్షణలోకి వెళ్లింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించబడిన రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మధ్యంతర నివేదికను సిద్ధం చేసి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించడం కేసును మరింత కీలక మలుపులోకి నెట్టింది. పరకామణిలో హుండీ లెక్కలు, నగదు నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. కోట్ల రూపాయల నగదు దారి మళ్లింపుపై అనుమానాలు వ్యక్తమవ్వడంతో దర్యాప్తు దిశ పూర్తిగా మారింది. మొదట అంతర్గత విచారణగా మొదలైన ఈ కేసు, తర్వాత ఏసీబీ దర్యాప్తు వరకు వెళ్లింది. దర్యాప్తులో భాగంగా రవికుమార్ ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఆయనతో పాటు కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న స్థిర, చర ఆస్తుల వివరాలను ఏసీబీ సేకరించింది. ఈ నేపథ్యంలోనే మధ్యంతర నివేదికను సిద్ధం చేసి, ఏసీబీ డీజీ శుక్రవారం హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన హైకోర్టు, దానిపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే తగిన ఉత్తర్వులు ఇస్తామని స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ కేసులో మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా అనే అంశాన్ని సీఐడీ పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. గతంలో నమోదైన కేసు పరిధి కంటే బయటకు వెళ్లిన అంశాలు ఉన్నాయన్న అభిప్రాయం కోర్టు వ్యక్తం చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

విచారణ సందర్భంగా న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తికరంగా మారాయి. ఈ కేసులో దర్యాప్తు చాలా వరకు పూర్తయ్యిందని, కానీ కొన్ని కీలక అంశాలపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉందని కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు ఇచ్చిన పూర్వపు తీర్పుల ప్రకారం, పరిస్థితులు కోరితే మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం




చట్టబద్ధమేనని హైకోర్టు అభిప్రాయపడింది. పరకామణి చోరీ కేసు వెలుగులోకి వచ్చిన నాటి నుంచి టీటీడీ వ్యవస్థపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. భక్తుల హుండీ డబ్బు భద్రతపై ప్రశ్నలు తలెత్తగా, రాజకీయంగా కూడా ఈ అంశం పెద్ద చర్చకు దారి తీసింది. గతంలోనూ పరకామణి నిర్వహణపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ, ఈ స్థాయిలో చట్టపరమైన దర్యాప్తు జరగడం ఇదే మొదటిసారి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను 2025 జనవరి 5వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ సమర్పించిన నివేదిక ఆధారంగా కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. అవసరమైతే కొత్త ఎఫ్ఐఆర్, ఆస్తుల అటాచ్‌మెంట్, మరింత లోతైన విచారణ దిశగా కేసు వెళ్లే అవకాశాలు ఉన్నాయని సంకేతాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి, టీటీడీ పరకామణి చోరీ కేసు ఇక కేవలం చోరీ కేసుగానే కాకుండా, వ్యవస్థలోని లోపాలపై పెద్ద న్యాయపోరాటంగా మారుతున్నట్టుగా పరిస్థితులు సూచిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ కేసు రాజకీయంగానూ, చట్టపరంగానూ సంచలనాలు సృష్టించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

● నారా లోకేష్ విద్యా అమృతంకు శ్రీకారం ● మాజీ ఎంపి దివంగత కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు నిర్వహణ ● 32 ఉన్నత పాఠశాలలో 836 విద్యార్థిని, విద్యార్థులకు 100 రోజులు పౌష్టికాహారం ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి నారా లోకేష్ విద్యాఅమృతం పేరిట రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టి, సంబంధిత ఉన్నత పాఠశాలలకు విద్యాఅమృతం సరుకుల వాహనాలను జెండా ఊపి ఆయా మండలాలకు పంపించారు. విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో గెలుపొందిన నాలుగు మందికి ప్రశంశా పత్రాలు, మెడల్స్ ను అందించి వారిని అభినందించారు. దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ, దేశంలో మన ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపును తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పీ4 కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ ను ఆసక్తిగా గమనిస్తున్నారని అన్నారు. మా తండ్రి నిరుపేద కుటుంబం లో పుట్టారని, ఆర్టీసీలో ప్రయాణం చేస్తే డబ్బులు అవుతాయని క్వారీ లారీలను ఆపి ప్రయాణించేవారని, మా తల్లి,నన్ను అలాగే ప్రయాణం చేసేలా చేసేవారని అన్నారు. ఆయన చేసిన సేవలు, పడ్డ కష్టానికి రుణం తీర్చుకోవాలని ఆయన పేరిట చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కేవలం రెండు నెలలు ముందు నియోజక వర్గానికి వచ్చినను, ప్రజలు మంచి మెజారిటీతో గెలుపు నిచ్చారని ప్రజలకు ఎన్నిసేవలు చేసినా తక్కువ అవుతాయని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు కోసం నా తండ్రి సర్గీయ కొలుసు పెదరెడ్డయ్య ఛారిటల్ ట్రస్టు చేస్తున్న కార్యక్రమాలకు నారా లోకేష్ విద్యామృతం పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చదువులో ఏకాగ్రత పెంపొందించడం, మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు, నూజివీడు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు అల్పాహారం ఈ రోజునుండి అందించ నున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమాన్ని నా తండ్రి కొలుసు పెద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమలు చేయడం జరుగు తోందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఈ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించుట నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో 32 ఉన్నత పాఠశాలలు, మొత్తం విద్యార్థులు సంఖ్య 1,836 మంది ఉన్నారని అన్నారు. పబ్లిక్ పరీక్షలు అయ్యేవరకు 100 రోజులు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మధ్యాహ్నం పౌష్టిక అల్పాహారం అందించ బడుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి వారానికి సుమారు రూ 1.5 లక్షలు



చొప్పున 100 రోజులకు రూ 20 లక్షలు అవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోషకాహార లోపం లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ లోకేష్ విద్యామృతంపేరిట నూజివీడు నియోజకవర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి డా.పి.యస్. సుధాకర్, తహశీల్దారు ప్రసాదు, యంపిడివో బి.భార్గవి, డివిజన్ వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఉన్నత పాఠశాల హెచ్ యం పి.పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యా కమిటి చైర్మన్ ఆవుల నరేష్, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తల్లితండ్రులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




స్మగ్లింగ్ అరికట్టిన

# పోలీసులకు అభినందనలు

● అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు ● తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



తిరుపతి : ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్థుల కంటే పోలీసులు ఎప్పుడూ ఆలోచించగలగాలని... వారిని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్థుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలిసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకొన్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రౌడీయిజంపై ఉక్కుపాదం రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్పులకు

# రూ.90.50 కోట్లు మంజూరు

● పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా పీఎం యశ్వసి పథకం కింద రెండో విడతగా కళాశాల, పాఠశాల ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల నిమిత్తం రూ.90.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు . ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ రెండో విడతగా రూ.69.40 కోట్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు కోసం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న బీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు ఉపకరిస్తాయన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గానూ రెండో విడతగా రూ. 21.10 కోట్లను విడుదల చేసిందన్నారు. పాఠశాల స్థాయిలో చదువుతున్న అర్హులైన బీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించనున్నామన్నారు. రెండు ఉత్తర్వుల ద్వారా రూ. 90.50 కోట్లను వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందన్నారు.

బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బీసీ విద్యార్థులు విద్యకు దూరం కాకూడదన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ లు మంజూరు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం నిధులు అన్ని వర్గాలతో పాటు బీసీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులా అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. బీసీ గురుకులాల్లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.






# జనవరిలో తిరుపతి శ్రీ కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు





తిరుపతి, : తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో జనవరి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 3, 10, 17, 24, 31వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. జనవరి 3న పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తారు. జనవరి 4, 31వ తేదీలలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. జనవరి 18న అమావాస్య సందర్భంగా ఉదయం 8.30 గంటలకు సహస్ర కలశాభిషేకం జరుగనుంది.


AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

(CIN:L36911RJ1996PLC011381)

## అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23630000046593, నట్టా రాజశేఖర్ ఉప్పు భారతి | 28-May-25 Rs. 9,51,400/-27-మే-25 నాటికి తొమ్మిది లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే | 19-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
లింగపాలెం మండలం, చింతలపూడి సబ్-డివిజన్, ఏలూరు జిల్లాలోని బోగోలు గ్రామం మరియు పంచాయతీ, డోర్ నెం. 3-16 వద్ద గల ఆర్ఎస్ నెం. 507-1లో ఉన్న 121-0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం, ఈ క్రింది సరిహద్దులతో ఉంది: తూర్పు: సత్తునూరి రత్నం గారి ఇంటి స్థలం, పడమర: పంచాయతీ సిమెంట్ రోడ్డు, ఉత్తరం: తడేపల్లి భవాని రత్న కుమార్ గారి ఇంటి స్థలం, దక్షిణం: నట్ట రాజేష్ గారి ఇంటి స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23250000023431, తనంకి గోపీనాత్, తనంకి సుమతీ దేవి | 15-Mar-25 Rs. 15,03,102/- 14-మార్చి-25 నాటికి పదిహేను లక్షల మూడు వేల నూట రెండు రూపాయలు మాత్రమే | 19-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా, నూజివీడు సబ్-డివిజన్, ముసునూరు రెవెన్యూ మండలం, గుల్లాపూడి పంచాయతీ, గుల్లాపూడి గ్రామంలోని డోర్ నెం. 5-48 వద్ద గల, ఆర్.ఎస్.నెం. 7/2లో 484-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి యొక్క పూర్తి భాగం. ఈ ఆస్తి క్రింది సరిహద్దుల లోపల ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మొత్తం 484-0 చదరపు గజాల విస్తీర్ణం, అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: విక్రేతల మిగిలిన స్థలం, పడమర: కురపాటి వరలక్ష్మి, పెరూరి భాస్కర రావు ఇళ్లు, స్థలాలు, ఉత్తరం: వడ్లపూడి ధర్మారావు ఇల్లు, స్థలం, దక్షిణం: రహదారి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000179330, మేడిపల్లి శృతి, మేడిపల్లి మణికంత్ | 08-Jul-25 Rs. 8,03,954/- 08-జూలై-25 నాటికి ఎనిమిది లక్షల మూడు వేల తొమ్మిది వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే | 19-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా గుడివాడ గ్రో నందివాడ మండలం రామాపురం పంచాయతీ ఏరియాలో రూ. నం. 43/1 డా. నెం 1-73 315 చదరపు గజాల ఆస్తితో పాటు ఏసీ రూఫింగ్ ఉన్న ఇంటితో పాటు అన్ని సౌలభ్యం హక్కులు తూర్పున సరిహద్దులుగా ఉన్నాయి: వెన్న మరియన్న ఆస్తి, పశ్చిమం: పంచాయితీ బజార్, పంచాయితీ బజార్ దక్షిణం. మణిబాబు మరియు మేడేపల్లి యేసుపాదం

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660001046567, వెగురు కవిత, వెగురు సురేష్ | 25-Jun-24 Rs. 10,66,337/-20-జూన్-24 నాటికి పది లక్షల అరవై ఆరు వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, దగదర్తి మండలం, పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి, పెదపుతేడు గ్రామం, పేడిసన్‌పేట విలేజ్ సర్వే నెం. 757/1, 4వ బ్లాక్ పైడిసన్ పేటలో గల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, అసెస్‌మెంట్ నెం. 961. 30 అంకణములు అనగా 240 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన 432 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం మరియు ఆ భవనానికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, పైకప్పు, విద్యుత్ సర్వీస్ నెం. 3241221000253, అన్ని సుఖభోగపు హక్కులు మొదలైనవి, మరియు ఆ భవనంలో ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. తూర్పు: అద్దంకి లక్ష్మయ్య గారి ఇల్లు మరియు స్థలం, పడమర: రాజా వీధి, ఉత్తరం: వేగూరు సురేష్ గారి ఖాళీ స్థలం, దక్షిణం: అద్దంకి వెంకయ్య గారి ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000790842 & 23660001374567, కొప్పుల లక్ష్మీదేవి, కొప్పుల రమేష్ | 25-Jun-24 Rs. 13,27,408/-20-జూన్-24 నాటికి పదమూడు లక్షల ఇరవై ఏడు వేల నాలుగు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి సంఖ్య మరియు సరిహద్దులు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, దగ్గుబల్లి రెవెన్యూ మండలం - పెదపుట్టేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి, పెదపుట్టేడు మజరా- ప్యాడిసన్‌పేట గ్రామం- సర్వే నెం.756/1- డి.నెం.10-45, అసెస్‌మెంట్ నెం.845లో గల 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలంలో, 504 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏ.సి.సి. ఇల్లు మరియు దానితో పాటు ఉన్న నిర్మాణాలు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. తూర్పు: రహదారి, పడమర: పి. రమణయ్య ఇల్లు, ఉత్తరం: సి.పి. పెంచలయ్య ఇల్లు, దక్షిణం: సి. చిట్టిబాబు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000670899, చింతం ఉమా చింత బ్రహ్మయ్య | 18-Jul-24 Rs. 9,56,649/- 17-జూలై-24 నాటికి తొమ్మిది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి సంఖ్య మరియు సరిహద్దులు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, దగ్గుబల్లి రెవెన్యూ మండలం - పెదపుట్టేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి, పెదపుట్టేడు మజరా- ప్యాడిసన్‌పేట గ్రామం- సర్వే నెం.756/1- డి.నెం.10-45, అసెస్‌మెంట్ నెం.845లో గల 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలంలో, 504 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏ.సి.సి. ఇల్లు మరియు దానితో పాటు ఉన్న నిర్మాణాలు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. తూర్పు: రహదారి, పడమర: పి. రమణయ్య ఇల్లు, ఉత్తరం: సి.పి. పెంచలయ్య ఇల్లు, దక్షిణం: సి. చిట్టిబాబు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000878998, దాసరి సుజాతమ్మ, దాసరి సందీప్ | 21-Aug-24 Rs. 10,82,269/- 13-ఆగస్టు-24 నాటికి పది లక్షల ఎనభై రెండు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తిని కలిగి ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం ఉపజిల్లా, దగదర్తి మండలం, పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయితీ ప్రాంతం, పెదపుతేడు మజరా పైడిసంపేట గ్రామం సర్వే నెం-756/1, P4, నియోజకవర్గం పరిధిలోని నియోజకవర్గం. ఇల్లు, అసెస్‌మెంట్ నెం-947, అడ్మీషరింగ్ 30 అంకనాములు లేదా 240 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలం 720 చ.అ. అడ్మీజర్‌లో Acc ఇల్లు నిర్మించబడింది, తూర్పు: రాజా వీధి, పశ్చిమం: దాసరి రమణయ్య ఇల్లు, ఉత్తరం: దాసరి రమణయ్య ఇల్లు, దక్షిణంబోయిన వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షిణంబోయిన వెంకటేశ్వర్లు ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660001010225, లేటి కుమార్, సిద్ధం మానస | 26-Aug-24 Rs. 10,19,529/-19-ఆగస్టు-24 నాటికి పది లక్షల పంతొనిమిది వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, దగదర్తి రెవెన్యూ మండలం, పెదపుట్టేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధిలోని పెదపుట్టేడు మలర ప్యాడిసన్‌పేట గ్రామంలోని సర్వే నెం. 757/1-బ్లాక్ నెం 4, అసెస్‌మెంట్ నెం 909 గల స్థిరాస్తి పార్సెల్, దీనికి తూర్పున సి. నవీన్ గారి స్థలం మరియు ఇల్లు, దక్షిణాన పి. హరికృష్ణ గారి స్థలం మరియు ఇల్లు, పడమరన రాజా వీధి, ఉత్తరాన టి. విజయ్ కుమార్ గారి స్థలం మరియు ఇల్లు సరిహద్దులుగా ఉన్నాయి. 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలంలో, 396 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు, దాని నిర్మాణం మరియు ఫిక్చర్లు, అలాగే 3241221000280 నంబర్ గల విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. తూర్పు: సి. నవీన్ గారి స్థలం మరియు ఇల్లు, పడమర: రాజా వీధి, ఉత్తరం: టి. విజయ్ కుమార్ గారి స్థలం మరియు ఇల్లు, దక్షిణం: పి. హరికృష్ణ గారి స్థలం మరియు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000756148, నేలపాటి బ్రహ్మయ్య, నేలపాటి శైలజ | 24-Sep-24 Rs. 10,02,198/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల రెండు వేల నూట తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, కోడవలూరు మండలం, కొత్తవంగల్లు గ్రామ పంచాయతీ, సర్వే నెం. 1397, హరిజనవాడ ప్రాంతం, ఇంటి నెం. 10-184, అసెస్‌మెంట్ నెం. 184లో ఉన్న స్థిరాస్తి. 14 అంకణాల 16 చదరపు అడుగులు లేదా 113.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు మరియు స్థలం, దానిలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు, దానితో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్లు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 3251217000132తో సహా. తూర్పున: చర్చి ఖాళీ స్థలం, పడమరన: యు. మాధవి ఇల్లు మరియు స్థలం, ఉత్తరాన: టి. బుజ్జమ్మ ఇల్లు మరియు స్థలం, దక్షిణాన: రాజా వీధి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000061655, కుడుముల లక్ష్మమ్మ, కుడుముల అనిల్ కుమార్ | 30-Sep-24 Rs. 10,15,641/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల పదిహేను వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆస్తి వివరాలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నాగయగుంట గ్రామ పంచాయతీ, రెబాల మజరా, నాగయగుంట గ్రామం, సర్వే నెం-775, అసెస్‌మెంట్ నెం-488, తలుపు నంబరు లేని ఇల్లు మరియు స్థలం, 25 అంకణములు లేదా 200 చదరపు గజములు లేదా 167.25 చదరపు మీటర్ల స్థలం, అందులో 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు కలదు. తూర్పు: రహదారి, పడమర: కొడవటిగంటి దీనమ్మ ఇల్లు, ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: వీధి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000383015, మేకల వెంకయ్య, మేకల సునీత | 30-Sep-24 Rs. 9,59,098/- 13-సెప్టెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం తేది: 06.02.2024 డాక్యుమెంట్ నెం. 2040/2024 శ్రీ మేకల వెంకయ్య S/o లేట్ యానాదయ్యకు అనుకూలంగా ) శ్రీ పొట్టి శ్రీరాములు రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగదర్తి మండలం చవటపుటేడు గ్రామం 1వ జిల్లా చవటపుటేడు గ్రామం 1వ గ్రామ పంచాయతీ అసెస్‌మెంట్ నంబర్ 42 ఇంటి స్థలం ఈ సరిహద్దుల పరిధిలో 30 అంకనాలు లేదా 240 చదరపు గజాల స్థలంలో 360 చదరపు అడుగుల Rcc హౌస్ H Sc నెం 10 మొత్తంలో అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్స్‌చర్‌లతో సహా అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్స్‌చర్‌లతో సహా అన్ని సౌలభ్యం హక్కులు: హరి కాలా హౌస్, పశ్చిమాన, నా ఇల్లు, పశ్చిమాన చూడండి దక్షిణం: హౌస్ ఆఫ్ మేకల పెద్ద మస్తాన్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660001029090, రాగి కొండల రావు నేనపాటి జ్యోత్స్న | 13-Nov-24 Rs. 10,03,012/- 14-అక్టోబర్-24 నాటికి పది లక్షల మూడు వేల పన్నెండు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, కొడవలూరు రెవెన్యూ మండలం, కొత్తవంగల్లు గ్రామ పంచాయతీ పరిధి, కొత్తవంగల్లు గ్రామం, సర్వే నెం. 624లో గల 33 అంకణాల (264 చదరపు గజాల) స్థలంలో నిర్మించిన భవనం, అసెస్‌మెంట్ నెం. 186. ఆ స్థలంలో నిర్మించిన 252 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఆర్‌సిసి భవనం మరియు ఆ భవనానికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, వెంటిలేషన్లు, విద్యుత్ సర్వీస్ హెచ్‌ఎస్‌సి నెం. 3251217000232, అన్ని సులభతర హక్కులు మరియు ఆ భవనంలోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. సరిహద్దులు: తూర్పు: గంటిపల్లి మల్లికార్జున ఇల్లు మరియు చర్చి, పడమర: వీధి, ఉత్తరం: నాగేళ్ల శ్రీదేవమ్మ భూమి, దక్షిణం: దార్ల రమేష్ స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000362097, కతి రవిచంద్ర, కతి రత్నమ్మ | 31-Dec-24 Rs. 6,24,895/- 12-డిసెంబర్-24 నాటికి ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి బేరింగ్ నెం. మరియు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం ఉప జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం మండలం - నాగాయగుంట గ్రామ పంచాయితీ - రేబాల మంజర నాగాయగుంట గ్రామం అరుంధతివాడ సర్వే నెం. 775లోని అరుంధతివాడ సర్వే నెం. 16 అంకనాలు లేదా 128 చదరపు గజాలు లేదా 107 . 04 చదరపు మీటర్ల స్థలం మరియు దానిలో 252 చదరపు మీటర్ల విస్తీర్ణంలో Rcc ఇల్లు నిర్మించబడింది. పాదాలతో కలిపి.. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: మంద రమణమ్మ ఇల్లు, ఉత్తరం: వేగూరు వెంకయ్య ఇల్లు, దక్షిణం: మర్లపాటి హజరతయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000472420, గంప వంశీ కృష్ణ, పండిపాటి సురేఖ | 31-Dec-24 Rs. 10,15,420/- 12-డిసెంబర్-24 నాటికి పది లక్షల పదిహేను వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీరాములు, నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, బుచ్చిరెడ్డిపాలెం మండలం - నాగయ్యగుంట గ్రామ పంచాయతీ - రెబాల మజరా - నాగయ్యగుంట గ్రామం, సర్వే నెం.775 - అసెస్‌మెంట్ నెం.366 - తలుపు నంబర్ లేని ఇంటి స్థలం, సరిహద్దులు: గల స్థిరాస్తి యొక్క పూర్తి భాగం. 24 అంకణములు లేదా 192 చదరపు గజాల స్థలంలో, 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. ఇల్లు మరియు 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏ.సి.సి. ఇల్లు, వాటి నిర్మాణాలతో మరియు అమరికలతో పాటు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.3251220000209 మొదలైన వాటితో సహా. తూర్పు: గంపా కృష్ణయ్య ఏ కిష్టయ్య గారి స్థలం, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: గంపా గణేష్ గారి ఇల్లు, దక్షిణం: గంపా సుమతి గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001950203, అరల తిరుమల, అరల యమున | 31-Dec-24 Rs. 9,18,501/- 12-డిసెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల ఒక్క రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బచిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రేషన్, దగ్దర్తి మండలం, చలతపుతేడు గ్రామ పంచాయతీ పరిధి, చవలపుతేడు గ్రామం, సర్వే నెం. 123లో గల ఆర్‌సిసి ఇల్లు, అసెస్‌మెంట్ నెం. 296 ప్రకారం, 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలంలో నిర్మించబడిన 432 చదరపు అడుగుల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి ఇల్లు, దానిపై ఉన్న నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో సహా, హెచ్‌ఎస్‌సి నెం. 3241204000338 మొదలైనవి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సి. ప్రభావతి గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000101820, పీతల రమణయ్య, పీతల రవణమ్మ | 21-Jan-25 Rs. 7,08,009/-16-జనవరి-25 నాటికి ఏడు లక్షల ఎనిమిది వేల తొమ్మిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్ - దగదర్తి మండలం - పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి - పెదపుతేడు (శ్రీరామపురం) మజరా - పైడిసానిపేట గ్రామం - సర్వే నెం. 756-1 - అసెస్‌మెంట్ నెం. 873 గల, 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలంలో నిర్మించిన 216 చదరపు అడుగుల ఆర్.సి.సి. ఇల్లు మరియు 216 చదరపు అడుగుల ఏ.సి.సి. ఇల్లు, వాటి నిర్మాణాలు మరియు అమరికలతో పాటు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 3241221000264 మొదలైన వాటితో కూడిన స్థిరాస్తి యొక్క పూర్తి భాగం. సరిహద్దులు: తూర్పు: చిట్టిబాబు గారి ఇల్లు మరియు స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎస్. పెంచలయ్య గారి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: ఎస్. చిట్టిబాబు గారి ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002162859, తిరుమల శెట్టి దావీదు, తిరుమల శెట్టి నాగ రాజు, & తిరుమల శెట్టి కుమారి | 01-Feb-25 Rs. 10,33,640/- 16-జనవరి-25 నాటికి పది లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల నలభై రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(శ్రీ తిరుమలశెట్టి దావీదు తండ్రి నాగరాజు గారికి అనుకూలంగా 13.10.2023 తేదీన నమోదు చేయబడిన సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 3443/2023 ప్రకారం) ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, పడుగుపాడు పంచాయతీ, పడుగుపాడు గ్రామం, సర్వే నెం. 117, 7వ వార్డు, ఎన్.టి.ఆర్. నగర్, ఇంటి నెం. 7-1-1, పాత అసెస్‌మెంట్ నెం. 2889, కొత్త అసెస్‌మెంట్ నెం. 2101 గల ఇంటి స్థలం యొక్క సరిహద్దులు. ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజములు లేదా 120.42 చదరపు మీటర్ల స్థలం, అందులో 6 అంకణములు లేదా 432 చదరపు అడుగుల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 3221302004906 మీటర్, పంచాయతీ కుళాయి మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: రోడ్డు, పడమర: బచ్చు రాగమ్మ భర్త చంద్రమౌళి గారి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బిట్ట నిర్మల భర్త సురేష్ గారి ఇల్లు.

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23630000093123, కరేటి శ్రీనివాసులు, కరేటి మల్లిక | 07-Mar-25 Rs. 5,98,228/- 24-02-2025 నాటికి పది ఐదు లక్షల తొంబై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ నెం. సిపి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం సబ్-రిజిస్టర్ కార్యాలయం, కొడవలూరు మండలం, కొత్త వాగల్లు గ్రామ పంచాయితీ ప్రాంతం, కొత్త వంగల్లు గ్రామం, సర్వే నెం.1163, 2008 లేదా 2008, 2008 చదరపు గజాలు సైట్, ఇంటి బేరింగ్ ఆన్ అసెస్‌మెంట్ No.R.C.C. స్లాబ్ హౌస్ , బంధించబడినది : నెం.589 తూర్పు: నన్నం నాగేశ్వరరావు ఇల్లు పశ్చిమం: గుండాల చెన్నమ్మ ఇల్లు ఉత్తరం: సాలి రత్నం ఇల్లు దక్షిణం: రోడ్డు,

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000093843, బిరదవోలు భరణ్ కుమార్, బిదరవోలు నరసమ్మ | 15-Mar-25 Rs. 10,13,361/- 24-ఫిబ్రవరి-25 నాటికి పది లక్షల పదమూడు వేల మూడు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం, తేదీ 05.08.2023/ బేరింగ్ డాక్యుమెంట్ నెం.2745/2023 శ్రీ బిరదవోలు భరణ్ కుమార్, S/o వెంకట రామయ్యకు అనుకూలంగా) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవడూరు సబ్ రిజిస్ట్రార్, కొడమ్మాపాల్ పంచాయతీ బొడ్డువారిపాలెం మజరా, కమ్మపాలెం గ్రామం, సర్వే నెం.690/A, వార్డ్ నెం.02, గుర్రాలదిన్నె లోక్షన్, పాత అసెస్‌మెంట్ నెం.505, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.681, ఇల్లు మరియు స్థలం యొక్క డోర్ నెం.2-31, సరిహద్దు:- తూర్పు: రోడ్డు, పశ్చిమ ప్రాంతం: ఎల్. మాలకొండయ్య., దక్షిణం: ఇల్లు, కిరీటం శీనయ్య స్థలం,

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000421649, దేవరకొండ రాధమ్మ, దేవరకొండ నాగార్జున | 27-Mar-25 Rs. 9,00,066/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల అరవై ఆరు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, దగదర్తి మండలం, పెదపుతేడు గ్రామ పంచాయతీ, పెదపుతేడు మజరా ప్యాడిసన్ పేట గ్రామం, సర్వే నెం.756/1, 4వ బ్లాక్, ప్యాడిసన్ పేటలో గల మొత్తం 61 అంకణాల 28 చదరపు అడుగుల స్థలంలో, తూర్పు వైపున ఉన్న 30 అంకణాల స్థలం, పాత అసెస్‌మెంట్ నెం.941, కొత్త అసెస్‌మెంట్ నెం.942 గల ఇంటి స్థలం యొక్క అన్ని భాగాలు మరియు పార్సెల్, దీని విస్తీర్ణం 30 అంకణాలు లేదా 240 చదరపు గజాలు. మరియు ఆ స్థలంలో 266 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు మరియు 574 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏసీసీ పంచవంత గది, మరుగుదొడ్డి, స్నానాల గది. మరియు ఆ ఇంటికి అమర్చిన తలుపులు, వెంటిలేషన్లు, తలుపుల ఫ్రేములు, పైకప్పు, విద్యుత్ సర్వీస్ నెం.324222100205 మొదలైన అన్ని వస్తువులు, అన్ని సులభతర హక్కులు మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. తూర్పు: రాజా వీధి, పడమర: సురెడ్డి కృష్ణమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం: సురెడ్డి సుమతి ఇల్లు, స్థలం, దక్షిణం: దాసరి వెంకటేశ్వర్లు ఇల్లు, స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001964477, కకులూరి రమాతుల్లా, కకులూరు పద్మ | 27-Mar-25 Rs. 8,19,297/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల పంతొనిమిది వేల రెండు వందల తొంబై ఏడు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దగదర్తి మండలం, చవటపుతేది గ్రామ పంచాయతీ పరిధి, చవటపుతేది గ్రామం, సర్వే నెం. 123లో, అసెస్‌మెంట్ నెం. 275 గల ఇంటి స్థలం (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 2-75), ఈ సరిహద్దుల లోపల 25 అంకణములు లేదా 200 చదరపు గజాల స్థలంలో, అందులో 432 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు నిర్మాణం ఉంది. ఈ ఇంటికి స్థిరంగా అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, హెచ్ఎస్‌సి నెం. 404 కరెంట్ సర్వీస్ మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: నూనె వెంకట రమణమ్మ ఇల్లు, దక్షిణం: తలారి బాబు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002069604, ఆలూరు మంగమ్మ, ఆలూరు బాబు | 27-Mar-25 Rs. 10,14,047/- 26-మార్చి-25 నాటికి పది లక్షల పద్నాలుగు వేల నలభై ఏడు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం, దగ్గుదర్తి మండలం, చౌటపుతేడు గ్రామ పంచాయతీ పరిధి, చౌటపుతేడు గ్రామం, సర్వే నెం. 123, అసెస్‌మెంట్ నెం. 145 గల ఇంటి స్థలం యొక్క సరిహద్దులు. (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 10/45) ఈ సరిహద్దుల లోపల 25 అంకణములు లేదా 200 చదరపు గజాల స్థలంలో, అందులో 504 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణం ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, హెచ్ ఎస్ సి నెం. 32412040002881 కరెంట్ సర్వీస్ మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: తలారి బాబు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: నూనె వెంకటమ్మ ఇల్లు, దక్షిణం: పోలిచెర్ల పెద మస్తానయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660001351619, పజర్ల సురేష్, గంపాల సోనియ | 04-Apr-25 Rs. 8,43,538/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల నలభై మూడు వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రేషన్, దగ్గుమల్లి మండలం, చవటపుత్తేడు గ్రామ పంచాయతీ పరిధి, చవటపుత్తేడు గ్రామం, సర్వే నెం 123, అసెస్‌మెంట్ నెం 277 గల ఇంటి స్థలం, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉన్న 20 అంకణములు లేదా 160 చదరపు గజముల స్థలంలో, అందులో 432 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణంతో కూడిన ఇల్లు. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం 32123045000356, కరెంట్ మీటర్ సెక్యూరిటీ డిపాజిట్ మొదలైన వాటితో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: గొర్రెపోతు శేషమ్మ ఇల్లు, ఉత్తరం: పెతూరు నరసయ్య ఇల్లు, దక్షిణం: పోలిచెర్ల నవేశ్వరి ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000278394, తొండల వెంకటేశ్వర్లు, తొండల కుమారి | 29-Apr-25 Rs. 5,89,164/- 25-ఏప్రియల్-25 నాటికి ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల నూట అరవై నాలుగు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దగదర్తి మండలం, చవటపుత్తేడు గ్రామ పంచాయతీ పరిధి, చవటపుత్తేడు గ్రామం, సర్వే నెం. 123, అసెస్‌మెంట్ నెం. 142 గల ఇంటి స్థలం, (పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 1-15) ఈ సరిహద్దుల లోపల 20 అంకణములు లేదా 160 చదరపు గజాల స్థ లంలో, అందులో 360 చదరపు అడుగుల ఆర్.సి.సి స్లాబ్ ఇంటి నిర్మాణం కలదు. ఈ ఇంటికి తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, కరెంట్ సర్వీస్ హెచ్ఎస్‌సి నెం. 335, మొదలైన అన్ని సౌకర్యపు హక్కులతో సహా. తూర్పు: పోలిచెర్ల పెద మస్తాన్ ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పజర్ల తిరుపతయ్య ఖాళీ స్థలం, దక్షిణం: సిమెంట్ రోడ్డు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001189035, దేవల్ల మనోజ్ కుమార్, దేవల్ల రమణమ్మ | 08-May-25 Rs. 8,90,289/- 08-మే-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై వేల రెండు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, నాగయగుంట గ్రామ పంచాయతీ పరిధి, రెబాల మజరా అనంతనారాయణపురం గ్రామం, సర్వే నెం. 775, అసెస్‌మెంట్ నెం. 475 గల ఇంటి స్థలం, 25 అంకణములు లేదా 200 చదరపు గజముల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన 360 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు మరియు 216 చదరపు అడుగుల ఏసిసి ఇల్లు, వాటి నిర్మాణాలతో మరియు ఫిక్చర్‌లతో పాటు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 3251201000032 మొదలైన వాటితో సహా. సరిహద్దులు: తూర్పు: వీధి, పడమర: దేవళ్ల వెంకటయ్య ఇల్లు, ఉత్తరం: దేవళ్ల రమణయ్య ఇల్లు, దక్షిణం: దేవళ్ల మస్తాన్ స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000024184, గంగపట్నం హైమావతి, జి రవికుమార్ | 28-Nov-24 Rs. 11,47,032/- 13-నవంబర్-24 నాటికి పదకొండు లక్షల నలభై ఏడు వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(09.03.2023 తేదీన నమోదు చేయబడిన మరియు 1218/2023 పత్ర సంఖ్య గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం, శ్రీమతి గంగాపట్నం హైమావతి భార్య రవి కుమార్ గారికి అనుకూలంగా) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, దగ్గదర్తి మండలం, చవటపుత్తేడు గ్రామం, చవటపుత్తేడు విలేజ్, సర్వే నెం. 123, అసెస్‌మెంట్ నెం. 269 గల ఇల్లు మరియు స్థలం యొక్క సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 20 అంకణములు లేదా 160 చదరపు గజాల స్థలంలో, 792 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, కరెంట్ సర్వీస్ మీటర్ నెం. 205, మరియు అందులోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు సులభతర హక్కులతో సహా. తూర్పు: సి సి రోడ్డు, పడమర: కాకులూరి చిన వెంకయ్య గారి ఇల్లు, ఉత్తరం: కాకులూరి వెంకటేశ్వర్లు గారి ఇల్లు, దక్షిణం: ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002405853, నందిపోగు రాజేష్, నందిపోగు రమణయ్య & నందిపోగు సౌజన్య | 28-May-25 Rs. 9,55,094/- 27-మే-25 నాటికి తొమ్మిది లక్షల యాభై ఐదు వేల తొంబై నాలుగు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
(శ్రీ నానిపోగు రాజేష్ తండ్రి రమణయ్య గారికి అనుకూలంగా 18.11.2023 తేదీన నమోదు చేయబడిన సెటిల్‌మెంట్ డీడ్ నెం. 6278/2023 ప్రకారం) ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోడవలూరు మండలం ఎల్లాయపాలెం గ్రామ పంచాయతీ ఎల్లాయపాలెం గ్రామం సర్వే నెం. 156లో గల 20 అంకణములు లేదా 160 చదరపు గజముల స్థలం, అసెస్‌మెంట్ నెం. 843 గల ఇల్లు మొదలైనవి. సరిహద్దులు (ఆస్తి పన్ను రసీదు డోర్ నెం. బి-125 ప్రకారం): ఈ సరిహద్దుల లోపల 20 అంకణములు లేదా 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, దానిలో కిచెన్, బాత్రూమ్ మరియు వరండా ఉన్నాయి. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 3251242001990 మొదలైనవి. మరియు దానిలో ఉన్న అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: రోడ్డు, పడమర: తాటిపర్తి బుజ్జియ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: తాటిపర్తి రమణయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000824551 & 23660001784885, నల్లబోతుల నరేష్, నల్లబోతుల సారిక | 28-May-25 Rs. 11,59,420/- 27-మే-25 నాటికి పదకొండు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, దగదర్తి మండలం, పెదపుతేడు గ్రామ పంచాయతీ పరిధిలోని పెదపుతేడు మజరా, ప్యాడిసన్‌పేట గ్రామం, సర్వే నెం.757/1, 4వ బ్లాక్, ప్యాడిసన్‌పేట అసెస్‌మెంట్ నెం.955 గల ఇల్లు మరియు స్థలం యొక్క మొత్తం స్థిరాస్తి వివరాలు మరియు సరిహద్దులు: 30 అంకణములు లేదా 240 చదరపు గజాల స్థలంలో, 252 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి ఇల్లు మరియు 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏ.సి.సి ఇల్లు, వాటితో పాటు నిర్మాణాలు మరియు అమరికలు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.3241221000020 మొదలైన వాటితో సహా. అన్ని సులభతర హక్కులు మరియు ఆ భవనంపై ఉన్న అన్ని అమరికలు మరియు ఫిట్టింగ్‌లతో సహా. తూర్పు: రాజా వీధి, పడమర: ఎన్. సుబ్రహ్మణ్యం గారి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: వీధి, దక్షిణం: ఎన్. సుబ్రహ్మణ్యం గారి ఇల్లు మరియు స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000065954, కొమరగిరి సుందర్, కొమరగిరి పల్లవి | 08-Jul-25 Rs. 6,26,478/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డగదర్తి మండలం, పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి, పెదపుతేడు మజరా, ప్యాడిసొంపేట గ్రామం, సర్వే నెం. 756/1, అసెస్‌మెంట్ నెం. 86 గల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు మరియు స్థలానికి సంబంధించిన స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది: ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలం, దానిపై నిర్మించిన 630 చదరపు అడుగుల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, అన్ని సులభతర హక్కులతో పాటు, తూర్పు: తొట్టెంపూడి రమణమ్మ గారి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: మెడిదం నాగభూషణం గారి ఇల్లు, దక్షిణం: రోడ్డు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001989490, గ్రిద్ద అనిల్‌కుమార్, గంగపట్నం సింధు | 27-Mar-25 Rs. 7,17,552/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల పదిహేడు వేల ఐదు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కోడవలూరు మండలం, మిక్కిలింపేట గ్రామ పంచాయతీ పరిధి, ఎల్లాయపాలెం మజరా, మిక్కిలింపేట గ్రామం, సర్వే నెం 944, 12వ బ్లాక్, హరిజనవాడ ప్రాంతం, అసెస్‌మెంట్ నెం 71 గల ఇంటికి (ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నెం 1-71) ఈ క్రింది సరిహద్దుల లోపల ఉన్న 14 అంకణములు లేదా 112 చదరపు గజముల స్థలంలో, 216 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణం మరియు 144 చదరపు అడుగుల ఏసిసి నిర్మాణం కలిగి ఉన్న ఇల్లు. హెచ్ఎస్‌సి నెం 3251219000374. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, విద్యుత్ ఉపకరణాలు మొదలైన వాటితో సహా అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: రోడ్డు, పడమర: గంగపట్నం వెంకయ్య ఇల్లు, ఉత్తరం: దాసరి వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షిణం: చిట్టేటి పరంధమయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000755836, సిగినం తిరుపతయ్య, సిగినం పద్మ | 08-Jul-25 Rs. 7,55,872/- 08-జూలై-25 నాటికి ఏడు లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, కోడవలూరు మండలం, కొత్తవంగల్లు గ్రామ పంచాయతీ, కొత్తవంగల్లు గ్రామం, ఎల్.పి. నెం. 589, అసెస్‌మెంట్ నెం. 243, సర్వే నెం. 1163 గల ఆర్‌సిసి ఇల్లు. ఇందులో 20 అంకణములు లేదా 160 చదరపు గజాల స్థలంలో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు, దానితో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్లు, విద్యుత్ సర్వీస్ నెం. 3712117000480 మొదలైనవి. తూర్పు: రాజా వీధి, పడమర: యు. సుజాత ఇల్లు, ఉత్తరం: వి. సుజాత ఖాళీ స్థలం, దక్షిణం: వీధి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000037760, రావూరు మల్లికార్జున్, రావూరు కామాక్షమ్మ | 08-Jul-25 Rs. 9,63,711/- 08-జూలై-25 నాటికి తొమ్మిది లక్షల అరవై మూడు వేల ఏడు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామం, సర్వే నెం. 170/1A, అసెస్‌మెంట్ నెం. 690 గల ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల లోపల 16 అంకణములు లేదా 128 చదరపు గజముల స్థలంలో 432 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, ప్రస్తుత సర్వీస్ మీటర్ నెం. 3251242002046, దానిలోని అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, అన్ని హక్కులతో పాటు. తూర్పు: నక్క వెంకటేశ్వర్లు గారి ఇల్లు, పడమర: కోడూరు రాజా గారి ఖాళీ స్థలం, ఉత్తరం: బల్లెం చిట్టి బాబు గారి ఇల్లు, దక్షిణం: వీధి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001291373, తిరుమూరు నాగరాజు తిరుమూరు కామేశ్వరి | 04-Apr-25 Rs. 9,89,378/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ సంఖ్య మరియు సరిహద్దు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా-కోవూరు సబ్-రిజిస్ట్రేషన్-కోవూరు మండలం-కోవూరు పంచాయితీ-కోవూరు గ్రామం R.C.C.హౌస్ వీడ్ హాయిస్ డోర్ నెం.2-11-73/Aలో నం.2-11-73/ఏ. పెళ్లకూరు రామచంద్రారెడ్డి నగర కాలనీ - సర్వే నెం.1058-2 - సరిహద్దు. 12 అంకనాములు, లేదా 96 చ.గజాలు, లేదా 80.28 చ.మీ.ల స్థలం మరియు దానిలో 8 అంకనాములు లేదా 576 చ.అ.ల విస్తీర్ణంలో నిర్మించబడింది. ఆర్.సి.సి. విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.3221201010291తో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కూడిన ఇల్లు, తూర్పు: హౌస్ ఆఫ్ ఎన్ సీనయ్య, పశ్చిమం: హౌస్ ఆఫ్ టి. యాడ్ ఇషేషయ్య, ఉత్తరం: రాజా వీధి, దక్షిణం: హౌస్ ఆఫ్ పారంజ్యోతి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000911494, నందిపోగు రాజశేఖర్, నందిపోగు వెంకమామ్మ | 01-Jul-25 Rs. 10,32,934/- 25-జూన్-25 నాటికి పది లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే | 20-Dec-25 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కోడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామ పంచాయతీ, యల్లాయపాలెం గ్రామం, ఎల్పి నెం 2154, సర్వే నెం 156-1A లోని స్థలంలో, దానిలో 22 అంకణములు లేదా 176 చదరపు గజముల విస్తీర్ణంలో, ఇంటి అసెస్‌మెంట్ నెం 820 మొదలైనవి. ఈ సరిహద్దుల లోపల, దానిలో 22 అంకణములు లేదా 176 చదరపు గజముల స్థలంలో, 06 అంకణములు లేదా 432 చదరపు అడుగుల ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు నిర్మాణం ఉంది. ఈ ఇంటికి తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి అమర్చబడ్డాయి. ఒక అడుగు స్థలం, ప్రస్తుత సర్వీస్ నెం 3712142001990 మొదలైనవి, దానిలోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: తాటిపర్తి రమణయ్య ఇల్లు, పడమర: గూడి శ్రీనివాసులు ఇల్లు, ఉత్తరం: నూనె శేషమ్మ ఇల్లు, దక్షిణం: వీధి.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 24/12/2025 స్థలం : ఆంధ్రప్రదేశ్ సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## ఊబకాయంపై ఔషధ యుద్ధం!

భారతదేశంలో ఇటీవల కాలంలో బరువు తగ్గించే మందుల వాడకం గణనీయంగా పెరుగుతోంది. ఒకప్పుడు కేవలం వ్యాయామం, ఆహార నియమాలకే పరిమితమైన బరువు తగ్గించే ప్రక్రియ, ఇప్పుడు అత్యాధునిక ఔషధాల వైపు మళ్లుతోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, మారుతున్న జీవనశైలి కారణంగా ఎదు-రవుతున్న ఊబకాయం మరియు మధుమేహం వంటి సమస్యల నుండి త్వరగా ఉపశమనం పొందడానికి ఈ మందుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బరువు తగ్గించే ఇంజెక్షన్లు మరియు మాత్రలు ఇప్పుడు భారతీయ మార్కెట్లో కూడా విరివిగా లభ్యమవుతున్నాయి.

భారతదేశంలో ఈ మందుల ప్రభావం గత రెండు మూడు ఏళ్లలో ఊపందుకున్నప్పటికీ, అధికారికంగా పెద్ద ఎత్తున మార్పులు మాత్రం ఇటీవల కాలంలోనే మొదలయ్యాయి. అంతకుముందు కూడా కొన్ని రకాల మాత్రలు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి అంతగా ప్రభావం చూపలేదు. కానీ ఎప్పుడైతే విదేశాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన అధునాతన మందులు భారత ప్రభుత్వ ఆమోదం పొంది మార్కెట్లోకి ప్రవేశించాయో, అప్పటి నుండి ప్రజల ఆసక్తి ఒక్కసారిగా పెరిగింది. మధుమేహం కోసం వాడే కొన్ని మందులు బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పని చేస్తాయని తెలియడంతో, చాలా మంది వైద్యుల సలహాతో వీటిని వాడటం ప్రారంభించారు.

**భారతదేశంలో ప్రస్తుతం బరువు తగ్గడానికి ఉపయోగిస్తున్న మందుల విషయానికి వస్తే, కొన్ని నిర్దిష్టమైన పేర్లు మార్కెట్లో అత్యంత ప్రభావవంతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీ విడుదల చేసిన మౌంజారో (టిర్జెపటైడ్) ప్రస్తుతం దేశంలోనే అత్యధికంగా అమ్ముడవుతున్న ఔషధంగా రికార్డు సృష్టించింది. ఇది కేవలం మధుమేహానికే కాకుండా, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుండటంతో దీనికి డిమాండ్ భారీగా పెరిగింది. దీనితో పాటు నోవో నార్డిస్క్ సంస్థకు చెందిన వెగోవీ మరియు ఓజెంపిక్ (సెమాగ్లూటైడ్) వంటి ఇంజెక్షన్లు కూడా ప్రాచుర్యం పొందాయి. ఇవే కాకుండా మన దేశంలో రైబెల్సస్ అనే పేరుతో లభించే మాత్రలు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు గతంలో నుంచి వాడుకలో ఉన్న ఆర్లిస్టాట్ వంటి మందులు శరీరంలో కొవ్వు శోషణను అడ్డుకోవడం ద్వారా బరువును నియంత్రిస్తాయి. ఫెంటర్మైన్ మరియు టోపిరామేట్ వంటి మందుల మిశ్రమాలు ఆకలిని అణిచివేయడానికి సహాయపడతాయి. అయితే, ప్రస్తుతం జీఎల్పీ వన్ రిసెప్టర్ అగోనిస్ట్ రకానికి చెందిన సరికొత్త ఇంజెక్షన్లే వాటి పనితీరు కారణంగా భారతీయ మార్కెట్ ని శాసిస్తున్నాయి.**

భారతదేశంలో బరువు తగ్గించే మందుల మార్కెట్ గత 5 ఏళ్లలో ఎవరూ ఊహించని రీతిలో వృద్ధి చెందింది. గణాంకాల ప్రకారం, 2021లో కేవలం 16 మిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్ విలువ, నేడు 100 మిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే కేవలం 5 ఏళ్ల కాలంలోనే ఈ మార్కెట్ 6 రెట్లు పెరగడం గమనార్హం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని సంపన్న వర్గాల వారు మరియు యువ నిపుణులు ఈ మందుల పట్ల అమితమైన ఆసక్తిని కనబరుస్తున్నారు. ఢిల్లీ వంటి నగరాల్లో జరిగిన వైద్య సమావేశాల నివేదికల ప్రకారం, ఈ మందులు మార్కెట్లోకి విడుదలైన కొద్ది నెలల్లోనే వేల సంఖ్యలో రోగులు వీటిని వాడటం ప్రారంభించారని తెలుస్తోంది. మార్కెట్ వాటా విషయానికి వస్తే, నోవో నార్డిస్క్ సంస్థకు చెందిన సెమాగ్లూటైడ్ బ్రాండ్లు ప్రస్తుతం అగ్రగామిగా ఉన్నాయి. 2022లో విడుదలైన రైబెల్సస్ అనే ఔషధం ఒక్కటే మార్కెట్లో దాదాపు 2/3 వంతుల వాటాను కలిగి ఉంది. ఇక ఎలి లిల్లీ సంస్థ ఈ ఏడాది ప్రారంభంలో విడుదల చేసిన మౌంజారో, కేవలం సెప్టెంబర్ నాటికే భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండెడ్ మందులలో 2వ స్థానానికి చేరుకుంది. ఈ మందుల ధరలు నెలకు 14,000 నుండి 27,000 రూపాయల వరకు ఉన్నప్పటికీ, అధిక బరువు సమస్య నుండి త్వరగా బయటపడాలనే కోరికతో చాలా మంది వీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ భారీ డిమాండ్ కారణంగా నల్లబజారులో కూడా విదేశీ ఇంజెక్షన్ల విక్రయాలు జరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారతీయ బరువు తగ్గించే మందుల మార్కెట్ పరిమాణం ఆశ్చర్యకరంగా పెరుగుతోంది. మన దేశంలో ఊబకాయం మరియు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ప్రస్తుతానికి ఈ మందుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేనంత ఎక్కువగా ఉన్నప్పటికీ, రానున్న కాలంలో వీటి పేటెంట్ గడువు ముగియడం వల్ల స్థానిక కంపెనీలు తక్కువ ధరకే వీటిని తయారు చేసే అవకాశం ఉంది. దీనివల్ల సాధారణ ప్రజలకు కూడా ఇవి అందుబాటులోకి వచ్చి మార్కెట్ మరింతగా విస్తరించే అవకాశం ఉంది.

ఈ మందులు ఎంత ప్రభావవంతంగా పనిచేసినప్పటికీ, వీటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి కూడా ప్రజలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. వీటిని వాడే వారిలో సర్వసాధారణంగా కనిపించే సమస్యలు జీర్ణ వ్యవస్థకు సంబంధించినవి. వికారం, వాంతులు, అతిసారం మరియు కడుపు నొప్పి వంటి సమస్యలు చాలా మందిలో ఎదురవుతున్నాయి. కొంతమందిలో కడుపు ఉబ్బరం మరియు మలబద్ధకం కూడా కనిపిస్తాయి. ఇవి కాకుండా అలసటగా అనిపించడం, తల తిరగడం వంటి లక్షణాలు కూడా సహజం. ఈ లక్షణాలు మందులు వాడటం మొదలుపెట్టిన కొత్తలో ఎక్కువగా ఉండి, కాలక్రమేణా తగ్గే అవకాశం ఉంటుంది.

అయితే వీటి వల్ల కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల క్లోమ గ్రంథి వాపు, పిత్తాశయంలో రాళ్లు ఏర్పడటం మరియు మూత్రపిండాల పనిరు దెబ్బతినడం వంటి ప్రమాదాలు ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు లేదా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ మందులు వాడటం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, కేవలం మందుల మీద ఆధారపడకుండా సరైన ఆహారం మరియు వ్యాయామం కూడా తోడైతేనే శాశ్వత ఫలితాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఈ మందులను కచ్చితంగా వైద్యుని ప్రిస్క్రిప్షన్ తో మాత్రమే వాడాలి.

బరువు తగ్గించే మందుల పట్ల పెరుగుతున్న ఈ మోజు యువతలో ఆందోళన కలిగించే స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా ఇరవైలలో ఉన్న యువత కూడా తమ బరువును తగ్గించుకోవడానికి ఈ ఇంజెక్షన్ల కోసం వైద్యులను ఆశ్రయిస్తున్నారు. అయితే, వ్యాయామం చేయకుండా కేవలం ఈ మందుల మీద ఆధారపడటం వల్ల శరీరంలోని కొవ్వుతో పాటు కండరాలు కూడా క్షీణించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి ఈ మందులు వాడటం ఆపేస్తే, తిరిగి పాత ఆహారపు అలవాట్ల వల్ల బరువు వేగంగా పెరిగే అవకాశం ఉంది. ఈ ఔషధాలు సరైన ఆహారం మరియు జీవనశైలి మార్పులకు ప్రత్యామ్నాయం కాదని, ఇవి కేవలం సహాయకారిగా మాత్రమే పనిచేస్తాయని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. భారతదేశంలో బరువు తగ్గించే మందుల విప్లవం ఒక వైపు ఊబకాయం మరియు మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలతో పోరాడుతున్న వారికి కొత్త ఆశను కలిగిస్తోంది. 2021 నుండి 2025 మధ్య కాలంలో ఈ మార్కెట్ ఆరు రెట్లు పెరగడం అనేది ప్రజల్లో మారుతున్న ప్రాధాన్యతలకు అద్దం పడుతోంది. అయితే, మౌంజారో లేదా వెగోవీ వంటి అత్యాధునిక మందులు కేవలం ఒక మంత్రదండం లాంటివి కావని, వీటిని వాడేటప్పుడు క్రమబద్ధమైన వ్యాయామం మరియు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తప్పనిసరి అని గుర్తించాలి. వైద్యుల పర్యవేక్షణ లేకుండా కేవలం త్వరగా బరువు తగ్గాలనే ఆరాటంతో వీటిని వాడితే, కండరాల క్షీణత మరియు ఇతర జీర్ణకోశ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో ఈ మందుల పేటెంట్ గడువు ముగిసి, స్థానిక కంపెనీలు తక్కువ ధరకే వీటిని అందుబాటులోకి తెస్తే సామాన్యులకు కూడా ఇవి వరంగా మారతాయి. కానీ, నిజమైన మరియు శాశ్వతమైన ఆరోగ్య మార్పు అనేది కేవలం మందుల డబ్బాలో ఉండదని, అది మన జీవనశైలి మార్పులలోనే ఉందని గ్రహించడం ముఖ్యం. మందులు బరువు తగ్గడానికి ఒక సాధనంగా మాత్రమే ఉండాలి తప్ప, అవే జీవన విధానంగా మారకూడదు. సరైన అవగాహన, వైద్య సలహా మరియు క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు మాత్రమే భారతీయులను ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు నడిపిస్తాయి.

# ఆరావళి వర్సెస్ పి4 ఏపి మెడికల్ కాలేజీలు

■ అసంబద్ధ నిర్ణయాలకు ప్రజా వ్యతిరేకత ఖాయం ■ గౌరవ ప్రదంగా వాటిని వెనక్కి తీసుకోవటమే నాయకుడి లక్షణం ■ ప్రధాని మోడీ అనేక సందర్భాలలో వెనక్కి తగ్గిన వైనం ■ ఎన్ డిఏ కూటమి పార్టీలకు ఆయనే ఆదర్శం కావాలి ■ వైద్య కళాశాలల వివాదం పై మంకుపట్టులెందుకు?




తేజస్విని
హైదరాబాద్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజల ప్రయోజనాల కోసమే ఉండాలి. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం తీసుకునే విధానాలు ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నప్పుడు, ఆ నిర్ణయా లను గౌరవప్రదంగా వెనక్కి తీసుకోవడం బలహీనత అనిపించుకోదు. అది అసలైన నాయకత్వ లక్షణం మరియు ప్రజాస్వామ్యంపై ఉన్న గౌరవానికి నిదర్శనం. భారత ప్రధాని నరేంద్ర మోదీ తన పాలనలో అనేకసార్లు ఈ విషయాన్ని నిరూపించారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కోసం మరియు దేశవ్యాప్త నిరసనల కారణంగా ఆరావళి పర్వత శ్రేణులలో మైనింగ్ లీజులను రద్దు చేయడం ఇందులో ప్రధానమైనది. ఢిల్లీ, గుజరాత్, హర్యానా మరియు పంజాబ్ రాష్ట్రాల మీదుగా సాగే ఈ పర్వతాలను కాపాడాలని ప్రజలు చేసిన పోరాటానికి ప్రభుత్వం తలొగ్గింది.

**నరేంద్ర మోదీ ఉపసంహరించుకున్న కీలక చట్టాలు:**

నరేంద్ర మోదీ తన పదవీ కాలంలో దేశ ప్రయోజనాలను మరియు ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని వెనక్కి తీసుకున్న కొన్ని ప్రధాన చట్టాలు మరియు నిర్ణయాలు కింద వివరించబడ్డాయి: వ్యవసాయ చట్టాల రద్దు: ప్రభుత్వం మూడు కొత్త వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చినప్పుడు, ముఖ్యంగా పంజాబ్, హర్యానా మరియు ఉత్తరప్రదేశ్ రైతుల నుండి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దాదాపు ఏడాది కాలం పాటు రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో పోరాటం చేశారు. చివరికి గురునానక్ జయంతి సందర్భంగా ప్రధాని స్వయంగా టీవీ ద్వారా దేశ ప్రజలకు క్షమాపణలు చెబుతూ, ఆ మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భూసేకరణ చట్ట సవరణలు: 2015లో ప్రభుత్వం భూసేకరణ చట్టానికి కొన్ని సవరణలు తీసుకురావాలని ప్రయత్నించింది. అయితే ఇది రైతులకు వ్యతిరేకమని మరియు కార్పొరేట్ సంస్థలకు అనుకూలమని ప్రతిపక్షాలు మరియు రైతు సంఘాలు ఆందోళన చేపట్టాయి. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను గమనించిన ప్రధాని, ఆ సవరణల విషయంలో పట్టుదలకు పోకుండా ఆర్డినెన్స్‌ను పదే పదే జారీ చేయకుండా వెనక్కి తగ్గారు. ఆరావళి మైనింగ్ లీజుల రద్దు: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆరావళి ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం పర్యావరణ ప్రేమికుల నుండి ప్రశంసలు పొందింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్న ప్రజా ఆవేదనను ప్రభుత్వం గుర్తించింది.

నరేంద్ర మోదీ ప్రభుత్వం కేవలం ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా, పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతటి సాహసోపేతమైన నిర్ణయానికైనా వెనకాడదని ఆరావళి మైనింగ్ రద్దు నిర్ణయం మరోసారి నిరూపించింది. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించిన ఈ పర్వత శ్రేణులు దేశ రాజధాని ప్రాంతానికి ఊపిరితిత్తుల వంటివి. అక్కడ మైనింగ్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడం, కాలుష్యం పెరగడం పై సామాన్యుల నుంచి పర్యావరణవేత్తల వరకు అందరూ గళమెత్తారు. ప్రజల పోరాటంలో ఉన్న న్యాయాన్ని గుర్తించిన మోదీ, పారిశ్రామిక ఒప్పందాల కంటే ప్రకృతి రక్షణే ముఖ్యమని భావించి వాటిని రద్దు చేశారు. ఇది పాలకుడికి ఉండాల్సిన దూరదృష్టిని మరియు ప్రజాభిప్రాయం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ పరిస్థితి– వైద్య కళాశాలల వివాదం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. గతంలో ఉన్న సవాళ్లను అధిగమిస్తూ, రాష్ట్రాన్ని మళ్ళీ పట్టాలెక్కించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారిస్తూ ఉన్నారు. అభివృద్ధి – సంక్షేమం మధ్య సమతుల్యత పాటిస్తూ, విద్య, మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామికాభివృద్ధి రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇన్ని చేస్తూ ఉన్న 'పి4' మాత్రం ప్రజా వ్యతిరేకతను పెంచుకుంటూ ఉంది. ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక పథకాలు, పెట్టుబడులు, మౌలిక సదు-పాయాలు వంటివి ఎన్నో తీసుకువచ్చింది. అన్నిటి పట్ల ప్రజలు సానుకూలంగానే ఉన్నారు. ఆ మార్పుల క్రమాన్ని సమగ్రంగా గమనిస్తే, ఈ 'పి4' పట్ల ప్రభుత్వం ప్రజలకు ఆమోద పద్ధతిలో వ్యవహరించాల్సిన ఆవశ్యకత స్పష్టమవుతుంది.

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంలో వైద్య కళాశాలల పీపీపీ విధానం ఒక సెన్సిటివ్ ఇష్యూగా మారింది. అభివృద్ధి అంటే కేవలం పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా, సామాన్యుడికి అవసరమైన కనీస వసతులను ప్రభుత్వమే నేరుగా అందించడం కూడా అందులో భాగమే. నరేంద్ర మోదీ ఆరావళి పర్వతాల విషయంలో గానీ, వ్యవసాయ చట్టాల విషయంలో గానీ పట్టుదలకు పోకుండా నిర్ణయాలను ఉపసంహరించుకోవడానికి ప్రధాన కారణం ప్రజా వ్యతిరేకతను గుర్తించడమే. చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో ప్రయాణించి, విద్యార్థుల మరియు వారి తల్లిదండ్రుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలి. వైద్య విద్య అనేది ఒక వ్యాపారంగా మారితే, భవిష్యత్తులో కేవలం సంపన్న వర్గాలకే డాక్టర్ అయ్యే అవకాశం ఉంటుంది, ఇది సామా జిక సమతుల్యతను దెబ్బతీస్తుంది.

**పీపీపీ విధానంపై ఆందోళనలు:**

వైద్య విద్యను ప్రైవేటు శక్తుల చేతుల్లో పెట్టడం వల్ల కలిగే అనర్థాలపై మేధావులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కలిగే ప్రధాన నష్టాలు ఇక్కడ ఉన్నాయి: ఫీజుల భారం: ప్రభుత్వ కళాశాలల్లో అతి తక్కువ ఫీజులతో పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం ఉంటుంది. ఒకసారి ప్రైవేటు భాగస్వామ్యం ప్రవేశిస్తే, లాభాపేక్ష పెరిగి ఫీజులు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకుంటాయి. వైద్య సేవల ధర: బోధనా ఆసుపత్రులు కేవలం విద్యకే కాకుండా, పేదలకు ఉచిత వైద్యం అందించే కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి. ప్రైవేటు నిర్వహణలోకి వెళ్తే అక్కడ సామాన్యులకు వైద్యం ఖరీదైనదిగా మారుతుంది. స్థానిక నిరసనలు: ఇప్పటికే పులివెందుల, విజయనగరం వంటి ప్రాంతాల్లో విద్యార్థులు వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారు. వైద్య విద్య అనేది వ్యాపార వస్తువు కాకూడదని వారు గట్టిగా నినదిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు కేవలం విద్యార్థులకే పరిమితం కాలేదు, ఇవి రాజకీయంగా కూడా పెద్ద ఎత్తున ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రజల గొంతుకను అణిచివేయడం కంటే, ఆ గొంతుకలో ఉన్న ఆవేదనను అర్థం చేసుకునే నాయకుడికి ప్రజలు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్త నిరసనల కారణంగా తన నిర్ణయాలను మార్చుకున్నప్పుడు, అది ఆయన నాయకత్వంలోని పరిణతిని చాటిచెప్పింది. చంద్రబాబు నాయుడు కూడా ఈ కీలక సమయంలో మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ విధానాన్ని పక్కన పెట్టి, వాటిని ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రకటిస్తే, అది ఆయన ఇమేజ్‌ను శిఖరాగ్రానికి తీసుకెళ్తుంది. నాయకుడి గొప్పతనం తన నిర్ణయాన్ని సమర్థించుకోవడంలో లేదు, ప్రజల కోసం తన నిర్ణయాన్ని సవరించుకోవడంలోనే ఉంది.

**నరేంద్ర మోదీ బాటలో చంద్రబాబు నాయుడు: ఒక అవశ్యకత**

చంద్రబాబు నాయుడు గారి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆయన ఎప్పుడూ అభివృద్ధికి మారుపేరుగా నిలిచారు. అయితే, ప్రస్తుతం వైద్య కళాశాలల విషయంలో తలెత్తిన వివాదం ఆయనకు ఒక పరీక్షా సమయం వంటిది. గతంలో మోదీ గారు ఏ విధంగానైతే రైతుల కోసం వ్యవసాయ చట్టాలను, పర్యావరణం కోసం మైనింగ్ లీజులను వెనక్కి తీసుకున్నారో, అదే విధంగా చంద్రబాబు గారు కూడా రాష్ట్రంలోని పేద విద్యార్థుల కోసం మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ ఒక నిర్ణయం ద్వారా ఆయన కేవలం నిరసనలను ఆపడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటారు. పట్టుదలకు పోకుండా ప్రజల గొంతుకను వినే నాయకుడికి తిరుగుండదని చరిత్ర చెబుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడిగా పేరు పొందారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న నిరసనల నేపథ్యంలో ఆయన ప్రధాని మోదీ అనుసరించిన వెనక్కి తగ్గే వ్యూహాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. నాయకత్వ పరిణతి: వివాదాస్పద నిర్ణయాలను వెనక్కి తీసుకోవడం ఓటమి కాదు, అది ప్రజల పట్ల పాలకులకు ఉన్న బాధ్యత. వ్యవసాయ చట్టాల విషయంలో మోదీ ఏ విధంగానైతే వెనక్కి తగ్గి దేశవ్యాప్త శాంతిని నెలకొల్పారో, చంద్రబాబు కూడా అలాగే వ్యవహరించాలి. ప్రజాదరణ పెంపు: ప్రజల కోసం తన నిర్ణయాన్ని మార్చుకున్న నాయకుడిని ప్రజలు మరింతగా ఆరాధిస్తారు. మెడికల్ కాలేజీలను పూర్తిస్థాయి ప్రభుత్వ సంస్థలుగానే ఉంచుతామని చంద్రబాబు ప్రకటించగలిగితే, అది ఆయన రాజకీయ ప్రతిష్టను మరియు ఇమేజ్‌ను అమాంతం పెంచుతుంది.

భవిష్యత్ తరాల మేలు: రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల కలలను కాపాడటం ద్వారా ఆయన చరిత్రలో నిలిచిపోతారు.

చరిత్రను పరిశీలిస్తే, గొప్ప నాయకులు ఎప్పుడూ ప్రజాభిప్రాయానికి తలొగ్గారు. మోదీ ప్రభుత్వం భూసేకరణ చట్టం సవరణలు లేదా వ్యవసాయ చట్టాల విషయంలో వెనక్కి తగ్గినప్పుడు వారి ఇమేజ్ తగ్గలేదు, సదా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పీపీపీ విధానాన్ని రద్దు చేసి, అన్ని కళాశాలలను ప్రభుత్వమే నడుపుతుందని భరోసా ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ప్రజల నుండి మద్దతు రెట్టింపు అవుతుంది. పట్టుదలకు పోయి నిరసనలను అణిచివేయడం కంటే, ప్రజా ఆవేదనను అర్థం చేసుకుని ముందుకు సాగడం ఉత్తమమైన మార్గం.

**సామాజిక న్యాయం, ఉచిత వైద్యం – ప్రభుత్వ బాధ్యత:**

వైద్యం మరియు విద్య అనేవి లాభాపేక్ష లేని సేవా రంగాలని ప్రజలు బలంగా నమ్ముతారు. ప్రభుత్వ ఆసుపత్రులు మరియు కళాశాలలు సామాన్యుడికి ఆఖరి ఆశ వంటివి. ప్రైవేటు శక్తుల ప్రమేయం పెరిగితే సేవా భావం తగ్గి వ్యాపార ధోరణి పెరుగుతుందన్న భయం ప్రజల్లో ఉంది. నరేంద్ర మోదీ గారు ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాలను సవరించినట్లుగానే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ మెడికల్ కాలేజీలను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచి, ఉచిత వైద్యం మరియు సరసమైన ధరకే వైద్య విద్యను అందించాలి. ఇలా చేయడం వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో అపారమైన గౌరవం పెరుగుతుంది మరియు రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముఖ్యమంత్రి తీసుకునే ఒక చిన్న అడుగు, రాష్ట్ర భవిష్యత్తుపై పెద్ద ప్రభావాన్ని చూపిస్తుంది. చంద్రబాబు తర్వాత లోకేష్ ఆ వారసత్వాన్ని అందిపుచ్చుకోవాల్సి ఉంది. లోకేష్ కి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే, ప్రస్తుత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఇబ్బంది కలిగించేవిగా ఉండకూడదు. ప్రజల్లో వ్యతిరేకత పెరిగితే, అది భవిష్యత్తు నాయకత్వంపై కూడా ప్రభావం చూపుతుంది. చంద్రబాబు లోకేష్ రాజకీయ భవిష్యత్తుని కీలకంగా మలచాల్సిన ఈ దశలో తానే స్వయంగా 'పిపిపి' లాంటి ప్రజాగ్రహానికి గురయ్యే చర్యలు తీసుకుంటే, లోకేష్ భవిష్యత్తుతో ఆడుకున్నట్టే అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షిస్తోంది. ఇటువంటి తరుణంలో వైద్య విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలపడం రాష్ట్ర ప్రగతికి ఆటంకంగా మారుతుంది. పీపీపీ విధానం వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం పట్టుదలకు పోకుండా ఒక అడుగు వెనక్కి వేయడం వల్ల విద్యార్థుల్లో భరోసా కలుగుతుంది. చంద్రబాబు నాయుడు గారు తన అపార అనుభవంతో ఈ సవ ఎస్యను పరిష్కరించగలరు. మోదీ గారు ఏ విధంగానైతే సబ్‌కా సాత్ – సబ్‌కా వికాస్ అనే నినాదంతో ప్రజలందరినీ కలుపుకుని వెళుతున్నారో, అదే విధంగా ముఖ్యమంత్రి కూడా అందరి ఆమోదంతో వైద్య కళాశాలల నిర్వహణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి.

ప్రజాస్వామ్య పాలనలో ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు దాని వెనుక ఉన్న ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ, అది ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు ఆ నిర్ణయాన్ని మార్చుకోవడమే అసలైన రాజనీతి. నరేంద్ర మోదీ తన పాలనా కాలంలో ఇదే సూత్రాన్ని తు.చ. తప్పకుండా పాటించారు. ఆరావళి పర్వత ప్రాంతాల్లో మైనింగ్ రద్దు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం తగ్గుతుందని తెలిసినా, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ రక్షణే ముఖ్యం అని ఆయన భావించారు. ఈ నిర్ణయం ద్వారా ఆయన పారిశ్రామికవేత్తల కంటే సామాన్య ప్రజల పక్షపాతి అని నిరూపించుకున్నారు. ఇటువంటి సాహసోపేతమైన వెనక్కి తగ్గుదలే మోదీని ప్రజల హృదయాలకు దగ్గర చేశాయి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం అటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాల్సిన సంధిగ్ధంలో ఉన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంది, ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం నుండి కేవలం అభివృద్ధిని మాత్రమే కాకుండా భరోసాను కూడా కోరుకుంటున్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంపై రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమవుతున్న నిరసనలు కేవలం రాజకీయ ప్రేరేపితమైనవి కావు, అవి సామాన్యుల గుండెల్లో ఉన్న భయం నుంచి పుట్టినవి. ఒకవేళ చంద్రబాబు గారు ఈ నిరసనలను గౌరవించి, పీపీపీ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తే, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల దృష్టిలో ఆయన స్థానాన్ని మరింత పదిలం చేస్తుంది. నాయకుడికి ఉండవలసిన అతిపెద్ద లక్షణం ప్రజల ఆవేదనను తన ఆవేదనగా మార్చుకోవడం ఏ ప్రభుత్వానికైనా ప్రజల విశ్వాసమే అతిపెద్ద ఆస్తి. ఒక్కసారి ప్రజలు ప్రభుత్వాన్ని తమ సొంత అని నమ్మితే, ఆ ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా వారు మద్దతు ఇస్తారు. మోదీ గారు ఏ విధంగానైతే రైతు చట్టాలను వెనక్కి తీసుకున్న తర్వాత కూడా ప్రజల ఆదరణను ఏమాత్రం కోల్పోలేదో, చంద్రబాబు గారు కూడా మెడికల్ కాలేజీల విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. అభివృద్ధి అనేది కేవలం గణాంకాల్లోనే కాదు, ప్రజల ముఖాల్లోని చిరునవ్వులో ఉండాలి. విద్య మరియు వైద్యం వంటి మౌలిక రంగాల్లో ప్రభుత్వం నేరుగా బాధ్యత వహించడం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రజల గొంతుకను వినే నాయకుడే కాలగర్భంలో కలిసిపోకుండా ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోతాడు. మోదీ ఆరావళిని కాపాడినట్లే, చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ వైద్య విద్యను కాపాడతారని ఆశిద్దాం.

# దేశోద్ధారకులు అనుకున్న సివిల్ సర్వెంట్లు ఎక్కడా?

■ ఏ ఉద్దేశంతో అత్యున్నత పదవి చేపట్టారు ■ ఉద్యోగంలో చేరాక మారుతున్న వైఖరి ■ ప్రజాస్వామ్యంలో సివిల్ సర్వెంట్ ల వైఖరిపై ప్రశ్నలు ■ ప్రస్తుత సివిల్ సర్వెంట్లను చూసి తలలు పట్టుకుంటున్న వైనం ■ ఆమడ దూరంలో అసలు సిసలైన సివిల్ సర్వెంట్ ■ సమాజం అడుగుతున్న న్యాయమైన ప్రశ్న




విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో,
9391618181

స్వతంత్రం సిద్ధించి 70 సంవత్సరాలు పూర్తయినా సందర్భంలో కూడా సమాజానికి దిక్సూచిగా ఉండి నిరుపేదలను మార్చే సివిల్ సర్వెంట్ లు రాజకీయ నేతల సూచనలతో అవాసుగా మారుతున్నారు. ప్రభుత్వం తెలిసి తెలియని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల్లో పెద్దపెద్ద ప్రాజెక్టుల పేరుతో జరుగుతున్న అవినీతిని సైతం తమకు రుద్దుకుంటూ కేసుల్లో ఇరుక్కుని నానా ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి తమ మేధస్సును పదును పెట్టి సివిల్ సర్వీస్ లో ఎంపికైనప్పటికీ ఉద్యోగంలో చేరాక అవినీతి తొండ ముదిరి ఊసరవెల్లి అవుతుందన్న చందంగా తయారైంది అనడంలో ఎలాంటి సందేహమే లేదు. కొందరు అవినీతి అధికారులు జైలుకు వెళ్లి శిక్ష అనభవించిన సంఘటనలు కూడా కోకొల్లలు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారానికి మూలం ప్రజలే. ప్రజలు ఓటుతో రాజకీయ నాయకులను ఎన్నుకుంటారు. అయితే ఆ నాయకులు తీసుకునే నిర్ణయాలు ప్రజల జీవితాలను ప్రభావితం చేయాలంటే, వాటిని అమలు చేసే పరిపాలనా యంత్రాంగం సమర్థంగా, బాధ్యతతో పనిచేయాలి. ఈ కీలక బాధ్యత సివిల్ సర్వెంట్లపై ఉంది. కానీ నేటి పరిస్థితుల్లో ఒక గంభీరమైన ప్రశ్న ప్రజల మనసుల్లో నిలుస్తోంది తప్పును తప్పు అని, సరైనదాన్ని సరైనదని చెప్పలేని సివిల్ సర్వెంట్లు సమాజానికి ఎంతవరకు అవసరం? సివిల్ సర్వెంట్లు రాజకీయ నాయకులకు వ్యక్తిగత సేవకులు కారు. వారు ఏ పార్టీకి, ఏ ప్రభుత్వానికి శాశ్వత విధేయులు కాదు. వారు భారత రాజ్యాంగానికి మాత్రమే విధేయ-ులైన ప్రజా సేవకులు. ఒక విధానం చట్టపరంగా నిలబడదని తెలిసినా, ప్రజాహితానికి హానికరమని అర్థమైనా, దానిపై మౌనం పాటించడం రాజ్యాంగబద్ధ సేవ కాదు. ప్రజాస్వామ్యంలో మౌనం కూడా ఒక వైఖరే, అది చాలాసార్లు అన్యాయానికి మద్దతుగా మారుతుంది.

ఈ విమర్శ ఊహాగానమేం కాదు. దేశవ్యాప్తంగా అనేక మంది రాజకీయ నాయకులు, కొంతమంది సివిల్ సర్వెంట్లు కూడా అవినీతి, అధికార దుర్వినియోగం, విధానపరమైన తప్పిదాలకు సంబంధించి కోర్టుల్లో క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులు ఒక్కరోజులో పుట్టినవికాదు. అవి సంవత్సరాలుగా తీసుకున్న నిర్ణయాల ఫలితం. అప్పుడు ఒక ప్రశ్న సహజంగా తలెత్తుతుంది, ఈ నిర్ణయాలు తీసుకునే సమయంలో హెచ్చరించాల్సిన వారు ఎవరు? భారత రాజ్యాంగం సివిల్ సర్వెంట్లకు భద్రత కల్పించింది. సేవా భద్రత, స్థిరత్వం, రాజకీయ ఒత్తిడికి లోబడకుండా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ రక్షణలు రూపొందించబడ్డాయి. ఈ భద్రత ఉద్దేశ్యం మౌనంగా ఉండటానికి కాదు, నిజం చెప్పే ధైర్యం ఇవ్వటానికి. కానీ వాస్తవంలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. బదిలీల భయం, పదోన్నతుల ఆశ, విచారణల బెదిరింపులు కలసి "మాట్లాడకపోవడమే మంచిది" అనే భావనను పెంచుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య ఆరోగ్యానికి ప్రమాదకర సంకేతం. ఇక్కడే సమాజానికి ఒక మౌలిక సందేహం కలుగుతుంది. తప్పును సరిదిద్దే ధైర్యం లేని సేవకులు ఎందుకు? ప్రజల పన్నుల ద్వారా జీతాలు పొందుతూ, ప్రజల హక్కులకు భంగం కలిగే నిర్ణయాలను చూస్తూ కూడా నిశ్శబ్దంగా ఉండటం నైతికంగా సమర్థనీయమా? ప్రజాస్వామ్యంలో సివిల్ సర్వెంట్లు కేవలం ఆదేశాల అమలుదారులు మాత్రమే కాదు; వారు ప్రజా ప్రయోజనాన్ని కాపాడే బాధ్యతాయుతమైన భాగస్వాములు. సివిల్ సర్వెంట్ల మౌనం వల్ల మరో సమస్య తలెత్తుతోంది. పాలనలో జరిగే తప్పిదాలు నేరుగా న్యాయస్థానాలకు చేరుతున్నాయి. విధానపరమైన లోపాలు, చట్టబద్ధతపై స్పష్టత లేకపోవడం కోర్టుల్లో కేసుల రూపంలో ప్రతిఫలిస్తోంది. దీనివల్ల న్యాయవ్యవస్థపై భారం పెరుగుతోంది, పాలన స్తంభిస్తోంది, ప్రజలకు న్యాయం ఆలస్యమవుతోంది. ఈ పరిస్థితి ఎవరికీ మేలు చేయదు, రాజకీయ నాయకులకు కాదు, అధికారులకు కాదు, ప్రజలకు అయితే మరీ కాదు. ఈ నేపథ్యంలో ఒక కీలక ఆలోచన తప్పనిసరిగా ముందుకు వస్తోంది. సివిల్ సర్వెంట్లు తమ రాజ్యాంగబద్ధ పాత్రను సమర్థంగా నిర్వర్తించలేకపోతే, ప్రత్యామ్నాయ వ్యవస్థలను బలోపేతం చేయాలా? విధానాల రూపకల్పన, అమలుపై మేధావులు, న్యాయ నిపుణులు, ఆర్థికవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలతో కూడిన స్వతంత్ర కమిటీలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలన్న చర్చ బలపడుతోంది. ఇది పరిపాలనను బలహీనపరచడం కాదు; ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి తీసుకునే జాగ్రత్త చర్య అని చెప్పక తప్పదు. భారత రాజ్యాంగం ఒక స్థిరమైన పుస్తకం కాదు. అది కాలానుగుణంగా మార్పులను స్వీకరించే జీవంతమైన వ్యవస్థ. ప్రజల శ్రేయస్సుకు భంగం కలిగే స్థాయిలో పరిపాలనా వైఫల్యం ఉంటే, దాన్ని సరిదిద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేయడం కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమే. ఒకవేళ సివిల్ సర్వెంట్ల వైఖరిలోని అపోహలు, భయాలు, మౌన ధోరణులు సమాజానికి నష్టం కలిగిస్తే, వారి జవాబుదారీతనాన్ని మరింత స్పష్టంగా నిర్వచించే మార్పులు అనివార్యం అవుతాయి. ఇది వ్యక్తులపై దాడి కాదు, వ్యవస్థ పునర్నిర్మాణం. అదే సమయంలో, పరిపాలనా సంస్కృతిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకుడికి నిజం చెప్పడం తిరుగుబాటు కాదు. అది ప్రజాస్వామ్య ధర్మం. తప్పు నిర్ణయాలను ముందే సరిదిద్దితే, రేపు కోర్టుల్లో నిలబడాల్సిన పరిస్థితులు తగ్గుతాయి. ఇది రాజకీయ నాయకులకు కూడా రక్షణే. ధైర్యంగా సూచనలు ఇచ్చే అధికారి శత్రువు కాదు, వ్యవస్థకు బలం. ముగింపుగా చెప్పాలంటే, భారత ప్రజాస్వామ్యానికి ఈ రోజు అవసరమైనది భయంతో మౌనంగా ఉండే సేవకులు కాదు, బాధ్యతతో, ధైర్యంగా మాట్లాడే రాజ్యాంగ సేవకులు. సివిల్ సర్వెంట్లు తమ పాత్రను పునఃపరిశీలించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. వారు మాట్లాడకపోతే, సమాజమే మాట్లాడుతుంది. అవసరమైతే వ్యవస్థల మార్పును, రాజ్యాంగ సవరణలను కూడా కోరుతుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో తుది అధికారం ప్రజలదే. సేవ తత్పరత అంటే మౌనం కాదు. సత్యాన్ని చెప్పే ధైర్యమే నిజమైన ప్రజాసేవ అని చెప్పక తప్పదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## భారత బీమా రంగం మార్పు దిశలు వృద్ధి



రెండు వేల ఇరవై ఐదు నాటికి భారత బీమా రంగం విధాన మార్పులు, పెట్టుబడుల స్వేచ్ఛ, వినియోగదారుల అవసరాల మార్పులతో గణనీయంగా రూపాంతరం చెందింది. ఆరోగ్య, వ్యక్తిగత ప్రమాదం, ప్రయాణ బీమాలకు పన్ను మినహాయింపు వల్ల భద్రత మరింత అందుబాటులోకి వచ్చిందిలీ విదేశీ పెట్టుబడుల పరిమితి పెరగడం మూలంగా పోటీ, నూతన వేగం పెరిగింది. ఆరోగ్య బీమా ప్రీమియాలు స్థిరంగా పెరిగి, అధిక బీమా మొత్తాలు, కుటుంబ కవర్లు, సంక్షేమ ప్రయోజనాలపై వినియోగదారుల ఆసక్తి పెరిగింది. డిజిటల్ విధానాలు పాలసీలు, క్లెయిమ్‌లలో వేగం, పారదర్శకతను మెరుగుపరచగా, సలహాదారుల శిక్షణతో గ్రామీణ విస్తరణ బలపడింది. ఖర్చుల ఒత్తిడిని సమతుల్యం చేస్తూ వినియోగదారుల అనుభవం, సమాచారిత్మకత, నమ్మకం మీద దృష్టి పెట్టిన రంగం, అందరికీ బీమా లక్ష్యంతో స్థిరమైన వృద్ధి దిశగా అడుగులు వేసింది.

## కృత్రిమ మేధ ఆధారిత డేటా విశ్లేషణ విస్తరణ

రెండు వేల ఇరవై ఐదు డిసెంబర్‌లో హెచ్‌సీఎల్ సాఫ్ట్‌వేర్ డేటా మరియు కృత్రిమ మేధ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి బెల్జియంలో ఉన్న ప్రారంభ దశ సంస్థను స్వాధీనం చేసుకునే ఉద్దేశాన్ని ప్రకటించింది. ఈ చర్య ద్వారా సంస్థ వినియోగదారులు సహజ భాష ద్వారా సంక్లిష్ట డేటాను విశ్లేషించి వేగంగా, నమ్మదగిన వ్యాపార అవగాహన పొందగలుగుతారు. స్వయంచాలక విశ్లేషణ, డేటా పరిపాలన, జ్ఞాన గ్రాఫ్‌లతో కూడిన పరిష్కారాలు మరింత బలపడతాయి. ఫలితంగా డేటా ఆధారిత నిర్ణయాలు సులభమై, కృత్రిమ మేధ వినియోగం విస్తరించి, సంస్థల డిజిటల్ మార్పు ప్రయాణం వేగవంతం అవుతుంది.

## భవిష్యత్ వాహన రూపకల్పనలో యువత భాగస్వామ్యం




భారతదేశంలోని యువ రూపకల్పన ప్రతిభను వాహన పరిశ్రమతో అనుసంధానించే లక్ష్యంతో దేశంలోని ప్రముఖ ప్రయోగ వాహన సంస్థ తన తొలి రూపకల్పన పోటీని విజయవంతంగా నిర్వహించింది. దేశీయ మరియు అంతర్జాతీయ రూపకల్పన విద్యాసంస్థల నుంచి నాలుగు వందలకుపైగా విద్యార్థులు పాల్గొని చిన్న పరిమాణ వాహనానికి నూతన ఆలోచనలను ప్రదర్శించారు. పలు దశల మూల్యాంకనం అనంతరం ఉత్తమంగా నిలిచిన బృందాలకు నగదు బహుమతులు, ఆరు నెలల శిక్షణావకాశం కల్పించబడింది. ఈ కార్యక్రమం యువ రూపకర్తలకు వాస్తవ పరిశ్రమ అనుభవం అందించడంతో పాటు, కొత్త దృక్పథాలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్ చలన పరిష్కారాల రూపకల్పనకు దోహదపడింది.

## కృత్రిమ మేధ పరికరాలతో సామ్‌సంగ్ భవిష్యత్ దిశ



రెండు వేల ఇరవై ఆరు వినియోగ ఎలక్ట్రానిక్స్ ప్రదర్శనలో కృత్రిమ మేధ ఆధారిత గృహ పరికరాల తదుపరి దశను మరియు వినూత్న దృశ్య సాంకేతికతలను పరిచయం చేయడానికి ప్రముఖ సంస్థ సిద్ధమైంది. వినియోగదారుల దైనందిన జీవనశైలిని లోతుగా అర్థం చేసుకుని వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పనిచేసే పరికరాల ద్వారా గృహ అనుభవాన్ని మరింత మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. దుస్తుల సంరక్షణ, ఉష్ణోగ్రత నియంత్రణ, శుభ్రత వంటి రంగాల్లో స్వయంచాలక పరిష్కారాలు, ఆధునిక దృశ్య పరికరాలు, ఆహార గుర్తింపు సామర్థ్యాలు గల ఫ్రిజ్‌లు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. కృత్రిమ మేధ అభివృద్ధిలో భారతదేశంలోని పరిశోధనా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, భవిష్యత్ ప్రపంచ నూతన ఆవిష్కరణలకు భారత ప్రతిభ ప్రధాన ఆధారంగా మారనుందని సంస్థ వెల్లడించింది.

## డిజిటల్ మోసాల నివారణలో వినియోగదారుల భద్రత

డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులను సైబర్ మోసాల నుంచి రక్షించేందుకు ప్రముఖ ప్రభుత్వ బ్యాంకు విస్తృత అవగాహన కార్యక్రమాలను బలోపేతం చేసింది. అప్రమత్తత, జాగ్రత్త మరియు మోసగాళ్లను గుర్తించే సామర్థ్యం ఎంతో కీలకమని తెలియజేస్తూ సమాచారాత్మక దృశ్యాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తోంది. అదనంగా, నిరంతర సూచనలు, భద్ర బ్యాంకింగ్ చిట్కాల ద్వారా వినియోగదారులు మోసాలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తోంది. నకిలీ ప్రకటనలు, అనుమానాస్పద లింకులు, తెలియని అనువర్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తూ, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేసింది. ఈ చర్యల ద్వారా డిజిటల్ బ్యాంకింగ్‌లో భద్రతను పెంపొందించి, వినియోగదారులకు నమ్మకమైన లావాదేవీల వాతావరణాన్ని కల్పిస్తోంది.

## ఊబకాయం మధుమేహ చికిత్సలో కొత్త ముందడుగు

భారతదేశంలో పెరుగుతున్న ఊబకాయం మరియు టైప్ రెండు మధుమేహ సమస్యలను సమర్థంగా నిర్వహించేందుకు ప్రముఖ ఔషధ సంస్థ ఒక వారం వ్యవధిలో ఇంజెక్షన్ రూపంలో ఇచ్చే వినూత్న చికిత్సను ప్రారంభించింది. ఈ ఔషధం శరీరంలో చక్కెర నియంత్రణతో పాటు బరువు తగ్గడంలో సహాయపడే ద్వంద్వ క్రియాశీలత కలిగిన విధానంపై ఆధారపడి ఉంది మరియు ఆహారం, వ్యాయామంతో కలిపి వైద్యుల సలహా మేరకు వాడాల్సి ఉంటుంది. వివిధ మోతాదులలో సులభంగా ఉపయోగించగల పరికరంతో అందుబాటులో ఉండే ఈ చికిత్స ద్వారా ఎక్కువ మంది రోగులకు ప్రాప్యత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా విస్తృత పంపిణీ, రోగి అవగాహన కార్యక్రమాలు, సురక్షిత వినియోగంపై మార్గదర్శకత్వంతో ఈ ఆవిష్కరణ దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

## టాటా స్టీల్‌పై నెదర్లాండ్స్‌లో భారీ దావా

టాటా గ్రూప్‌కు చెందిన టాటా స్టీల్ నెదర్లాండ్స్ యూనిట్‌పై అక్కడి ఒక స్వచ్ఛంద సంస్థ భారీ పరిహారం కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కంపెనీ కార్యకలాపాల వల్ల కాలుష్యం పెరిగి స్థానికుల ఆరోగ్యానికి, పర్యావరణానికి నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ వేల కోట్ల రూపాయల పరిహారం చెల్లించాలని దావా దాఖలు చేసింది. అయితే ఈ ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని, తమ వాదనలకు బలమైన సాక్ష్యాలు ఉన్నాయని టాటా స్టీల్ స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ రెండు దశల్లో సుదీర్ఘంగా సాగనుందని, తక్షణ పరిహారం చెల్లించే పరిస్థితి లేదని తెలిపింది. ఇదే సమయంలో డచ్ ప్రభుత్వంతో కలిసి కాలుష్య నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు కంపెనీ వెల్లడించింది.

# నష్టాలతో ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 367.25 పాయింట్ల నష్టం-నిఫ్టీ 99.80 పాయింట్లు వద్ద స్థిరం**

**-డాలరుతో రూపాయి మారకం విలువ 89.86**




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలకు తోడు, సూచీలను ముందుకు నడిపించే అంశాలేవీ లేకపోవడం విక్రయాలు కొనసాగాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఏడాది చివరి కావడంతో ట్రేడింగ్ యాక్టివిటీ అంతంత మాత్రంగానే ఉంది. ఈ క్రమంలోనే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొ-త్తం విలువ రూ.1 లక్ష కోట్లు క్షీణించి రూ.474 లక్షల కోట్లకు పరిమితమైంది. సెన్సెక్స్ ఉదయం 85,225.28 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,408.70) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,937.82 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 367.25 పాయింట్ల నష్టంతో 85,041.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 99.80 పాయింట్ల నష్టంతో 26,042.30 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.86గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, ఎటెర్నల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. టైటాన్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.31 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,517 డాలర్ల ట్రేడవుతోంది.

# 2026లో భారత్ జీడీపీ వృద్ధి రేటు 7.5 శాతం

**ద్రవ్యలోటు తగ్గొచ్చని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అంచనా**




భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠమైన వృద్ధి పథంలో పయనిస్తోందని ప్రముఖ దేశీయ రేటింగ్ ఏజెన్సీ కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 7.5 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఆ తర్వాతి ఏడాది (2026-27 సంవత్సరం) భారత జీడీపీ స్వల్పంగా తగ్గి 7 శాతానికి పరిమితం కావచ్చని అంచనా వేసింది. కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నివేదికలోని ముఖ్యాంశాలు రూపాయి కోలుకునే అవకాశం: ప్రస్తుతం భారత రూపాయి విలువ ఎన్నడూ లేని విధంగా (91 మార్కును దాటి) జీవిత కాల కనిష్ఠాలకు పడిపోయింది. అయితే ఇది 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి కాస్త పుంజుకుని 89-90 స్థాయికి చేరుకోవచ్చని ఈ రేటింగ్స్ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది.

ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే అంశాలు : ప్రస్తుతం భారత్‌లో ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. దీనికి తోడు తక్కువ వడ్డీరేట్లు, తగ్గిన పన్నుల భారం మొదలైనవి దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని కేర్‌ఎడ్జ్ చీఫ్ ఎకానమిస్ట్ రజనీ సిన్హా అన్నారు. అంతేకాదు భారత్-అమెరికా మధ్య కుదిరే వాణిజ్య ఒప్పందం ఆర్థిక రంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

పెట్టుబడుల పునరుద్ధరణ జరిగే అవకాశం : ప్రస్తుతం కార్పొరేట్ గూడ్స్ కంపెనీల ఆర్డర్ బుక్స్ పెరుగుతున్నాయి. అందువల్ల ఇకపై ప్రైవేట్ పెట్టుబడులు (క్యాపెక్స్) మరింతగా పుంజుకుంటున్నాయి. వీటికితోడు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరుగుతున్నాయి. ఇవన్నీ గ్లోబల్ ఇన్వెస్టర్లకు భారత్‌పై ఉన్న నమ్మకాన్ని సూచిస్తున్నాయని కేర్‌ఎడ్జ్ రేటింగ్ నివేదిక తెలిపింది.

భారత ఎగుమతులకు సవాళ్లు : గతేడాదితో పోల్చితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో వస్తు ఎగుమతులు 1 శాతం మేర తగ్గే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ప్రధానంగా అధిక టారిఫ్‌ల వల్ల అమెరికా చేసే ఎగుమతులు తగ్గవచ్చని తెలిపింది. అయితే హాంకాంగ్, యూఏఈ లాంటి ప్రత్యామ్నాయ మార్కెట్లకు రత్నాలు, ఆభరణాలు, వస్త్రాల ఎగుమతులు పెరగడం గమనార్హం.

ద్రవ్యలోటు తగ్గే ఛాన్స్ : ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మంచి ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తోందని, అందువల్ల 2025-26లో ద్రవ్యలోటు (ఫిస్కల్ డెఫిసిట్) 4.4 శాతానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందని నివేదిక పేర్కొంది. అంతేకాదు ఆ తరువాతి ఆర్థిక సంవత్సరంలో ఈ ద్రవ్యలోటు మరో 0.2 శాతానికి తగ్గే అవకాశం ఉందని వేసింది.

మొత్తంగా చూసుకుంటే, అంతర్జాతీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ, దేశీయ సంస్కరణలు, బలమైన ఆర్థిక మూలాధారాలు ఉన్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధి సాధిస్తుందని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ తన తాజా నివేదికలో పేర్కొంది. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ కీలక పాత్ర! ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎండీ క్రిస్టాలినా జార్జివా అక్టోబర్‌లో వెల్లడించారు. సంస్థాగతంగా బలోపేతం చేసే న్యాయమైన పోటీని ప్రోత్సహించే సంస్కరణలు చేపట్టి ప్రైవేట్ రంగ ఉత్పాదకతను పెంచడంపై దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. దీర్ఘకాలిక జీడీపీని పెంచేందుకు అంతర్గత వాణిజ్యాన్ని మరింతగా పెంచాలని, సుంకాల అడ్డంకులను తగ్గించాలని కోరారు. ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంక్ 2025 వార్షిక సమావేశాల నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, 2026లో ప్రపంచ ఆర్థిక వృద్ధి 3.1శాతం రాణించగలదని ఐఎంఎఫ్ అంచనా వేసింది. భారత్ 6.4 శాతం వృద్ధిరేటుతో ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుందని పేర్కొంది. బహుపాక్షిక సమాఖ్య వృద్ధి (2025) అంచనాలను 0.8% నుంచి 1 శాతానికి ఐఎంఎఫ్ సవరించింది.

# పీఎఫ్ 3.0 పేరుతో కొత్త రూల్స్

**ఈపీఎఫ్ ను డిజిటల్, సులభతరం చేయాలనే లక్ష్యంతో కొత్తమార్పులు-పీఎఫ్ అకౌంట్లోని సొమ్మును సులువుగా విత్ డ్రా చేసుకునే అవకాశం-ఏప్రిల్ 1 నుంచి కేంద్రం అమల్లోకి తీసుకురానున్నట్లు సమాచారం**




పీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. 'పీఎఫ్ 3.0' పేరుతో కొత్త నిబంధనలను అమలులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఉద్యోగుల భవిష్య నిధి వ్యవస్థను మరింత డిజిటల్‌గా, సులభతరంగా మార్చడమే లక్ష్యమని కేంద్రం తెలిపింది.

కొత్త నిబంధనలతో పీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియ మరింత త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్ సేవలు మరింత మెరుగవడంతో ట్రాన్స్‌ఫర్‌లు, క్లెయిమ్‌లు, బ్యాలెన్స్ వివరాలు తక్షణమే తెలుసుకునే విధంగా వ్యవస్థను అప్‌గ్రేడ్ చేయనున్నారు. దీంతో పీఎఫ్ ఖాతాదారులకు మరింత సౌలభ్యం, స్పష్టత లభించనుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పీఎఫ్ ఖాతాలోని డబ్బును సులభంగా విత్‌డ్రా చేసుకునేలా కేంద్రం కీలక మార్పులు చేస్తోంది. గతంలో ఉన్న ఉపసంహరణ పరిమితులను సవరించి, అవసరమైనప్పుడు వెంటనే నగదు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటోంది. ఇకపై పీఎఫ్ సొమ్మును ఏటీఎం కార్డులు, యూపీఐ ద్వారా కూడా తీసుకునే వెసులుబాటు కల్పించనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త విధానం వచ్చే సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఇంతకుముందు ఉద్యోగం మానేసిన తర్వాత ఒక నెల పూర్తయిన తరువాత మాత్రమే పీఎఫ్ బ్యాలెన్స్‌లోని 75 శాతం సొమ్మును విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉండేది. మిగిలిన 25 శాతం మొత్తాన్ని తీసుకోవాలంటే రెండు నెలల వరకు వేచి ఉండాల్సి వచ్చేది. అయితే తాజా మార్పులతో ఉద్యోగం మానేసిన వెంటనే పీఎఫ్ బ్యాలెన్స్‌లోని 75 శాతం మొత్తాన్ని తీసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. మిగిలిన మొత్తాన్ని 12 నెలల తర్వాత పూర్తిగా విత్‌డ్రా చేసుకునే అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్రం తెలిపింది.

అదేవిధంగా, గతంలో విద్య, వివాహం లేదా ఇతర అవసరాల కోసం పీఎఫ్ సొమ్ము తీసుకోవాలంటే సంబంధిత ఆధార పత్రాలు సమర్పించాల్సి ఉండేది. అయితే ఇప్పుడు ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేకుండా విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# బిఎస్ఎన్ఎల్ న్యూ ఇయర్ స్పెషల్ ఆఫర్

**డైలీ అదనపు డేటా, 365 రోజుల వ్యాలిడిటీ**

ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం ఆపరేటర్ బిఎస్ఎన్ఎల్ తన ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం ఒక ప్రత్యేక పండుగ ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ ప్రమోషన్ కింద, వినియోగదారులు నాలుగు నిర్దిష్ట ప్రీపెయిడ్ ప్లాన్‌లపై అదనపు రోజువారీ డేటాను పొందుతారు. డేటా అధికంగా ఉపయోగించే వినియోగదారులకు ఉపయోగకరంగా ఉండనున్నాయి. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ అందిస్తున్న ఈ పరిమిత కాల ఆఫర్ డిసెంబర్ 24, 2025 నుండి జనవరి 31, 2026 వరకు చెల్లుతుంది. ఈ టైమ్ లో ఎంచుకున్న ప్లాన్‌లతో రీఛార్జ్ చేసుకునే ఏ వినియోగదారుడైనా ప్రతిరోజూ ఆటోమేటిక్ గా అదనపు డేటా అలవెన్స్ పొందుతారు. ఈ ఆఫర్ ఎస్‌టివి 225, ఎస్‌టివి 347, ఎస్‌టివి 485, సివి 2399 రీఛార్జ్ ప్లాన్‌లకు వర్తిస్తుంది. ఈ ప్రమోషనల్ ఆఫర్ ప్లాన్‌ను బట్టి రోజువారీ డేటా పరిమితిని 500 ఎంబి నుండి 1జిబి కి పెంచుతుంది. మీరు దీర్ఘకాలిక లేదా అధిక-డేటా ప్లాన్ కోసం చూస్తున్న బిఎస్ఎన్ఎల్ వినియోగదారు అయితే, రీఛార్జ్ చేసుకోవడానికి ఇదే ఉత్తమ సమయం. ప్రత్యేకంగా పివి 2399 ప్లాన్‌తో, మీరు జనవరి 31 గడువుకు ముందు రీఛార్జ్ చేసుకుంటే, ఏడాది పొడవునా ప్రతిరోజూ 1జిబి అదనపు డేటాను పొందవచ్చు. రూ. 225 ధరకు లభించే ఈ ప్లాన్ మొదట్లో 2.5 జిబి రోజువారీ డేటాను అందించింది.

పండుగ బోనస్‌తో, వినియోగదారులు ఇప్పుడు 28 రోజుల పాటు 3జిబి రోజువారీ డేటాను పొందుతారు. ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్ లు కూడా ఉన్నాయి. సాధారణంగా 2జిబి రోజువారీ డేటాను అందించే క్రింది మూడు ప్లాన్‌లు, ఆఫర్ వ్యవధికి రోజుకు 3జిబి కి అప్‌గ్రేడ్ అయ్యాయి. ఎస్టీవీ 347 ప్లాన్.. రూ. 347 తో రీఛార్జ్ చేస్తే 50 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 3జిబి డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఎస్టీవీ 485ప్లాన్.. రూ. 485తో రీఛార్జ్ చేస్తే 72 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 3 జిబి డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎన్ఎంఎస్ లు పొందొచ్చు.

పివి 2399 ప్లాన్.. రూ. 2,399 తో రీఛార్జ్ చేస్తే 365 రోజులు వ్యాలిడిటీతో రోజుకు 3జిబి డేటా, అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎన్ఎంఎస్ లు లభిస్తాయి.

# ఇన్ఫోసిస్‌లో ప్రత్యేక సాంకేతిక ఉద్యోగాలకు రికార్డు




భారత సమాచార సాంకేతిక రంగంలో అత్యధిక ప్రారంభ స్థాయి వేతనాన్ని ఇన్ఫోసిస్ ప్రకటించింది. కృత్రిమ మేధ మరియు డిజిటల్ నైపుణ్యాలు కలిగిన ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక సాంకేతిక హోదాలకు మాత్రమే వర్తించే ఈ వేతనం సంవత్సరానికి ఇరవై ఒక లక్షల రూపాయల వరకు ఉండనుంది. ఇతర సంస్థలతో పోలిస్తే ఇది అత్యధికంగా ఉండటం విశేషం.

ఇంజినీరింగ్ మరియు కంప్యూటర్ విద్య పూర్తి చేసిన యువత కోసం త్వరలో క్యాంపస్ వెలుపల నియామకాలు చేపట్టనున్నారు. ఈ నియామకాల్లో ఎంపికైన వారికి ఏడున్నర లక్షల నుంచి ఇరవై ఒక లక్షల రూపాయల వరకు వార్షిక పారితోషికం అందనుంది. ఈ చర్య ద్వారా సంస్థకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను వేగంగా సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

స్పెషలిస్ట్ ప్రోగ్రామర్ మరియు డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ వంటి హోదాల్లో నియామకాలు జరగనున్నాయి. విద్యార్హతగా ఇంజినీరింగ్, మాస్టర్స్ స్థాయి కంప్యూటర్ విద్యను పూర్తి చేసిన వారు అర్హులు. హోదా మరియు స్థాయి ఆధారంగా వేతనాలు నిర్ణయించగా, అత్యున్నత స్థాయిలో ఉన్న ట్రెయినీలకు ఇరవై ఒక లక్షల రూపాయల వరకు చెల్లించనున్నారు.

గత దశాబ్ద కాలంగా సమాచార సాంకేతిక రంగంలో ప్రారంభ వేతనాలు పెద్దగా పెరగకపోయినా, ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ఫ్రెషర్లకు మాత్రం ఇప్పుడు భారీ అవకాశాలు లభిస్తున్నాయి. ఇతర ప్రముఖ సంస్థలు కూడా డిజిటల్ మరియు ప్రత్యేక కార్యక్రమాల కింద ఎక్కువ వేతనాలు అందిస్తున్నప్పటికీ, ఇన్ఫోసిస్ నిర్ణయం రంగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పినట్టుగా కనిపిస్తోంది.

సమాచార సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో సంస్థలు నైపుణ్యాలున్న యువత కోసం తీవ్ర పోటీ పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇన్ఫోసిస్ తీసుకున్న నిర్ణయం విద్యార్థులు ఉన్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అభ్యసించేందుకు ప్రోత్సాహకరంగా మారనుంది. ముఖ్యంగా డేటా విశ్లేషణ, యంత్ర అభ్యాసం, క్లౌడ్ ఆధారిత పరిష్కారాల్లో నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ మరింత పెరగనుంది.

ఈ వేతన విధానం వల్ల ఫ్రెషర్లలో ఆశలు పెరగడమే కాకుండా, ఇతర సమాచార సాంకేతిక సంస్థలు కూడా తమ పారితోషిక విధానాలను పునఃసమీక్షించే అవకాశముంది. గతంలో సాధారణ ప్రారంభ వేతనాలకే పరిమితమైన రంగంలో ఇప్పుడు ప్రతిభకు తగిన విలువ ఇవ్వాలన్న ఆలోచన బలపడుతోంది. దీని ప్రభావంగా ఉద్యోగ మార్కెట్‌లో నాణ్యత, నైపుణ్యాలపై దృష్టి మరింత పెరిగే అవకాశం ఉంది.

# భారీగా పెరిగిన గోల్డ్ రేట్లు..



వామ్మో.. బంగారం ధరలు చూస్తుంటే గుండె గుభేల్ మంటోంది! ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పసిడి ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు తులం బంగారం లక్ష రూపాయలు దాటుతుందా అని అనుమానపడిన వారందరికీ షాక్ ఇస్తూ, ధరలు ఏకంగా లక్ష నలభై వేలు దాటింది. రేట్లు తగ్గుతాయేమోనని వేచి చూస్తున్న సామాన్యులకు, ప్రతిరోజూ పెరుగుతున్న ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుత మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర సామాన్యుడి నెల జీతం కంటే ఎక్కువగా ఉండటంతో, ఇకపై బంగారం కొనడం అనేది ఒక కలగానే మిగిలిపోతుందా అనే భయం పసిడి ప్రియుల్లో వ్యక్తమవుతోంది.

బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,39,250 కాగా.. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,020 వద్ద ఉంది. అలాగే గురువారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,650 ఉండగా.. నేడు శుక్రవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,350 వద్ద ఉంది. నేడు ఒక్కరోజే 10 గ్రాముల బంగారం పై రూ.770 పెరిగింది.

**అసలు బంగారం ధరలు ఎందుకు పెరుగుతున్నాయ్?**

అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న యుద్ధ వాతావరణం, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం, ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని నిల్వ చేసుకోవడం వంటి కారణాల వల్ల ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా ఇంట్లో పెళ్లిళ్లు, శుభకార్యాలు పెట్టుకున్న వారు ఈ ధరల పెరుగుదల చూసి బెంబేలెత్తిపోతున్నారు. నిపుణుల అంచనాల ప్రకారం 2026 నాటికి ధరలు మరింత పెరిగి రూ.1.5 లక్షల నుండి రూ. 1.75 లక్షల వరకు వెళ్లే అవకాశం ఉందని వస్తున్న వార్తలు సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ధరలు ఇలాగే ఉంటే భవిష్యత్తులో సామాన్యులు బంగారం షాపు గడప తొక్కడమే కష్టమని, పసిడి మంటతో మధ్యతరగతి కలలు కాలిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హైదరాబాద్‌లో నేటి బంగారు ధరలు ఇలా..**

హైదరాబాద్‌లో నేడు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,40,020 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,350 వద్ద పలుకుతోంది.

**విశాఖపట్నంలో బంగారం ధరలు ఇలా..**

వైజాగ్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,40,020 కాగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,28,350 వద్ద కొనసాగుతోంది.

**విజయవాడలో నేటి బంగారం ధరలు..**

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,40,020 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,28,350 వద్ద ఉంది.

**ఢిల్లీలో బంగారం ధరలు..**

ఢిల్లీలో నేడు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,40,170 కాగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,28,500 వద్ద కొనసాగుతోంది.

**నేటి సిల్వర్ ధరలు ఇలా..**

దేవుడా.. ఏంట్రా బాబు సిల్వర్ ధరలు ఇలా మండిపోతున్నాయి. ఒక్క రోజే ఇంతా దారుణంగా ధరలు పెరిగితే ఇక సామాన్య ప్రజలు సిల్వర్ కొనడం కూడా మానేస్తారు. నిన్న గురువారం కేజీ సిల్వర్ ధర రూ. 2,45,000 ఉండగా.. నేడు శుక్రవారం కేజీ సిల్వర్ ధర రూ. 2,54,000 వద్ద కొనసాగుతోంది. నేడు కేజీ సిల్వర్ ధరపై రూ.9,000 పెరిగింది. అలాగే ముంబై, కలకత్తా, ఢిల్లీలో కేజీ సిల్వర్ ధర రూ. 2,40,000 వద్ద పలుకుతోంది.

# రైల్వే స్టాక్స్ దూకుడు.. ఆర్ వి ఎన్ ఎల్ 12 శాతం జంప్



రైల్వే సంబంధిత స్టాక్స్‌లో ర్యాలీ కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా ఈ స్టాక్స్ పెరుగుతుండగా.. శుక్రవారమూ ఆ పరుగు కొనసాగింది. రైల్వే సంబంధిత ప్రధాన స్టాక్స్ అయిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ , ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ , రైల్‌టెల్ స్టాక్స్ రాణిస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి ఆర్‌వీఎన్‌ఎల్ స్టాక్ ఎన్ఎస్ఈలో 12.58 శాతం లాభంతో రూ.389.20 వద్ద కొనసాగుతోంది. ఐఆర్‌ఎఫ్‌సీ 9.27 శాతం, ఐఆర్‌సీటీసీ 4.59 శాతం, జుపిటర్ వ్యాగన్స్ 2.85 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి.

సవరించిన రైల్వే ఛార్జీలు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రైల్వే స్టాక్స్ రాణిస్తున్నాయని అనలిస్టులు చెబుతున్నారు. రైల్వే ఛార్జీలు పెంచడం ఈ ఏడాది ఇది రెండోసారి. తాజా పెంపుతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు రూ.600 కోట్లు అదనంగా ఆదాయం సమకూరనుంది. ఈ పెంపు సెక్టార్ వృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తున్నారు. ఛార్జీల పెంపు వల్ల ప్రత్యక్షంగా ఆయా కంపెనీలకు ప్రయోజనం చేకూరకపోయినా, రైల్వే ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే పరోక్షంగా లబ్ధి చేకూరుతుందన్న అంచనాలతో ఈ దూకుడు కొనసాగుతోంది. దీనికి తోడు 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రైల్వేకు సంబంధించి పెద్దఎత్తున ప్రకటనలు ఉండొచ్చన్న అంచనాలు కూడా మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు.

**పెరిగిన రైల్వే ఛార్జీలు**

నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీలు అమల్లోకి వచ్చాయి. 215 కిలోమీటర్ల దూరానికి పైబడిన ప్రయాణానికి కిలోమీటరుకు గరిష్ఠంగా 2 పైసలు చొప్పున ధరలు పెంచారు. నాన్-మెయిల్/నాన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో స్లీపర్, సాధారణ క్లాస్, ఏసీ తరగతుల్లో కిలోమీటరుకు 1 పైసా; మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ, నాన్ ఏసీ తరగతుల్లో ప్రతి కిలోమీటరుకు 2 పైసలు పెంచుతున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. సబర్బన్, నెలవారీ సీజన్ టికెట్లు, ఆర్డినరీ క్లాస్‌లో 215 కిలోమీటర్ల దూరాన్ని ధరల పెంపు నుంచి మినహాయించింది.

# ఇమిగ్రేషన్ ఫర్ ఎవ్రీవన్ మూడో ఎడిషన్ ఆవిష్కరణ

అమెరికా ఇమిగ్రేషన్ ప్రక్రియపై సమగ్ర అవగాహన అందించే 'ఇమిగ్రేషన్ ఫర్ ఎవ్రీవన్' మూడో ఎడిషన్ పుస్తకాన్ని బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో నిర్వహించిన ఘన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నటి అనన్య నాగళ్లతో కలిసి న్యూయార్క్‌కు చెందిన గెహీ & అసోసియేట్స్ సంస్థ స్థాపకులు మరియు ప్రధాన న్యాయవాది నరేష్ ఎం. గెహీ ఆవిష్కరించారు.

**SRG HOUSING FINANCE LIMITED**
CIN: L65922RJ1999PLC015440
నమోదిత కార్యాలయం: యస్ యం లోధ కాలనీ, శాస్త్రి సర్కిల్ దగ్గర, ఉదయ్‌పూర్-313001 (రాజస్థాన్)
Phone: 0294-2412609 E-mail: info@srghousing.com Website: www.srghousing.com

**సర్ఫేసి చట్టం, 2202లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారులుగా, SRG హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SRGHFL) నుండి మీ స్థిరాస్తి(ల)ను తనఖా పెట్టి రుణ సౌకర్యాన్ని పొందారు మరియు దాని తిరిగి చెల్లింపులో డిఫాల్ట్ అయ్యారు, మరియు మీ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా వర్గీకరించబడింది. అధీకృత అధికారి, సదరు కేటాయింపు ప్రకారం మరియు బకాయిలను వసూలు చేయడానికి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (చట్టం)లోని సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాన్ని ఉపయోగించి, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (నియమాలు)తో కలిపి చదివి, సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేశారు. రుణగ్రహీత లేదా అతని ఏజెంట్ నోటీసును స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని లేదా మరేదైనా కారణం వల్ల నోటీసును అందజేయడం సాధ్యం కావడం లేదని అధీకృత అధికారికి విశ్వసించడానికి కారణం ఉంది. దానిలోని విషయాలు ప్రత్యామ్నాయ సేవా పద్ధతి ద్వారా మీకు ఇక్కడ ప్రచురించబడుతున్నాయి. కాబట్టి, మీరు రుణగ్రహీతలుగా, ఈ నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజులలోపు, దిగువ పేర్కొన్న మొత్తాన్ని భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, చార్జీలు మొదలైన వాటితో సహ పూర్తిగా చెల్లించాలని కోరడమైనది. మీరు www.srghousing.com లో లాగిన్ చేయడం ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో (డెబిట్ / క్రెడిట్ / NEFT / RTGS / UPI) కూడా సదరు మొత్తాన్ని భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, చార్జీలు మొదలైన వాటితో సహ తేదీ వరకు చెల్లించవచ్చు మరియు విజయవంతమైన చెల్లింపు తర్వాత వివరాలను పంపవచ్చు. అలా చేయడంలో విఫలమైతే, దిగువ సంతకందారు చట్టంలోని సెక్షన్ 13(4) & 14 కింద చర్య తీసుకోవలసి వస్తుంది. సురక్షిత ఆస్తులను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయం మరియు మా సమ్మతి లేకుండా సురక్షిత ఆస్తులను అమ్మడం, లీజుకు ఇవ్వడం లేదా మరే విధంగానూ బదిలీ చేయకూడదనే విషయానికి సంబంధించి సెక్షన్ 13(8) & 13(13)లోని నిబంధనలకు మీ దృష్టిని ఆహ్వానిస్తున్నాము.

| S. NO. | Loan Account Number / రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారులు(లు) | 1) డిమాండ్ నోటీసు తేదీ 2) డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ మొత్తం | స్థిరాస్తి యొక్క వివరణ (దానిపై నిర్మించిన మరియు నిర్మించబోయే భవనాలు మరియు నిర్మాణాలతో పాటు, భూమికి అమర్చిన ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు మరియు భూమికి జతచేయబడిన ఏదైనా వస్తువుతో సహా.) |
|---|---|---|---|
| 1. | HLR00000000021256 శ్రీ గిరిపోగు నగేష్ తండ్రి శ్రీ పెద్ద మద్దిలేటి (రుణగ్రహీత) శ్రీమతి మల్లెపోగు మంజుల W/o శ్రీ గిరిపోగు నగేష్ (సహ-రుణగ్రహీత) | 1. డిమాండ్ నోటీసు తేదీ- అక్టోబర్ 13, 2025 2. డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ మొత్తం - 24,23,960/- అక్టోబర్ 07, 2025 నాటికి,అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే, అదనంగా అక్టోబర్ 08, 2025 నుండి భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి. | శ్రీమతి మల్లెపోగు మంజుల భర్త శ్రీ గిరిపోగు నాగేశ్ గారికి చెందిన, హౌస్ నెం. 4-11318, అసెస్‌మెంట్ నెం.-1052, సర్వే నెం.- 39312A, గ్రామం - జి. సింగవరం, తహసీల్- జి సింగవరం, జిల్లా-కర్నూలు (ఆంధ్రప్రదేశ్) చిరునామాలో ఉన్న, సుమారు 93.33 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి యొక్క పూర్తి భాగం. చుట్టుపక్కల సరిహద్దులు:- తూర్పు - దేవమ్మ గారి ఇల్లు, పడమరు చిన్న మద్దిలేటి గారి స్థలం, ఉత్తరం-రస్తా, దక్షిణం - అనంత రెడ్డి గారి స్థలం. |
| 2. | Hlr00000000021830 శ్రీ S. నరసన్న S/o శ్రీ. S నరసయ్య (రుణగ్రహీత) శ్రీమతి పి ఉషా కిరణ్ W/o శ్రీ. S. నరసన్న (సహ-రుణగ్రహీత-1) శ్రీ సల్కాపురం సురేష్ S/o శ్రీ S నరసయ్య (సహ-రుణగ్రహీత-2) శ్రీ సల్కాపురం నరసప్ప S/o శ్రీ S నరసయ్య (సహ-రుణగ్రహీత-3) శ్రీ సల్కాపురం ఉరుకుండి శ్రీ సల్కాపురం ఉరుకుండి S/o S నరసయ్య (సహ-రుణగ్రహీత-4) శ్రీ సంపతి నాగి రెడ్డి S/o శ్రీ సంపతి ధన రెడ్డి (హామీదారు) | 1. డిమాండ్ నోటీసు తేదీ- అక్టోబర్ 14, 2025 2. డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ మొత్తం 32,04,780/- మాటలలో అక్టోబర్ 07, 2025 నాటికి ముప్పై రెండు లక్షల నాలుగు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే, అదనంగా అక్టోబర్ 08, 2025 నుండి భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, చార్జీలు మొదలైనవి. | కింది వ్యక్తుల యాజమాన్యంలో ఉన్న భూమి యొక్క పూర్తి భాగం: - శ్రీ ఎస్. నరసన్న తండ్రి శ్రీ ఎస్ నరసయ్య, శ్రీ సల్కాపురం సురేష్ తండ్రి శ్రీ ఎస్ నరసయ్య, శ్రీ సల్కాపురం నరసప్ప తండ్రి శ్రీ ఎస్ నరసయ్య, శ్రీ సల్కాపురం ఉరుకుండి తండ్రి శ్రీ ఎస్ నరసయ్య పేరు మీద ఉన్న ఆస్తి - ఇంటి నెం. 741 80-2, అసెస్‌మెంట్ నెం.-1016009310, కర్నూలు, వార్డు నెం - 74, సర్వే నెం - 464 పైకి, కర్నూలు నగరం, తహసీల్ - కల్లూరు, జిల్లా - కర్నూలు (ఆంధ్రప్రదేశ్), సుమారు 48.88 చదరపు గజాల విస్తీర్ణం. చుట్టూ ఉన్నవి:- తూర్పు - కిష్టన్న ఇల్లు, పడమర - నరసయ్య ఇల్లు, ఉత్తరం - 30 అడుగుల రహదారి, దక్షిణం - సురేష్ ఇల్లు. |
| 3. | HLR00000000022121 శ్రీ కొనగండ్ల చిన్నయ్య S/o శ్రీ కొనగండ్ల నాగేశ్వరరావు (రుణగ్రహీత) శ్రీమతి కొనగండ్ల వెంకటసునీత W/o శ్రీ చిన్నయ్య (సహ-రుణగ్రహీత) శ్రీ కొనగండ్ల కామేశ్వరరావు S/o శ్రీ కొనగండ్ల నాగేశ్వరరావు (హామీదారు) | 1. డిమాండ్ నోటీసు తేదీ- అక్టోబర్ 14, 2025 2. డిమాండ్ నోటీసు ప్రకారం అక్టోబర్ 18, 2025 నాటికి, క్లెయిమ్ మొత్తం రూ. 29,66,160/- అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల నూట అరవై రూపాయలు మాత్రమే, అదనంగా అక్టోబర్ 19, 2025 నుండి భవిష్యత్ వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి. | కింది వ్యక్తికి చెందిన మొత్తం భూమి: శ్రీ కోనగండ్ల చిన్నయ్య, తండ్రి శ్రీ కోనగండ్ల నాగేశ్వర రావు గారి పేరు మీద ఉన్నది, అసెస్‌మెంట్ నెం. 528, ఆర్‌సిసి, మహాలక్ష్మీపురం, కొడూరు-1, తోటపల్లిగూడూరు, తహసీల్- తోటపల్లిగూడూరు, జిల్లా-నెల్లూరు (ఆంధ్రప్రదేశ్). విస్తీర్ణం సుమారు 144 చదరపు గజాలు. చుట్టూ ఉన్నవి: తూర్పు - దావాదారుని స్థలం, పడమర - బైనబోయిన శ్రీనివాసులు గారి ఇల్లు, ఉత్తరం - రాజా వీధి, దక్షిణం - షేక్ షంషాద్ బేగం గారి ఇల్లు. |

స్థలం: ఆంధ్రప్రదేశ్
తేది: 27-12-2025
సం/-
అదీకృత అధికారి, SRG హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



# జెన్-జీపై నాకు గొప్ప నమ్మకముంది

**- మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి -జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నా**

**- క్రమశిక్షణతో, కష్టపడి మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి- వీర్ బాల్ దివస్ జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నానని, వారు కష్టపడి పనిచేసి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. యువతకు వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. శుక్రవారం వీర్ బాల్ దివస్ సందర్భంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు యువతను ప్రోత్సహించారు. వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాలని మోదీ యువతకు సలహా ఇచ్చారు.
మీరు అందరూ జెన్-జీ, జెన్-ఆల్ఫా తరంవారు. మీ తరం భారత్ను అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యం వైపు తీసుకువెళ్తుంది. నేను జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నాను. వారిని అర్థం చేసుకుంటున్నాను. మీకు నాకు గొప్ప నమ్మకం ఉంది. ఎవరు చిన్నవారు, ఎవరు పెద్దవారు అనేది వయస్సు నిర్ణయించదు. మీరు చేసే పనులు, సాధించే విజయాల ఆధారంగా గొప్పవారు అవుతారు. మీరు వయస్సులో చిన్నవారు అయినప్పటికీ, ఇతరులు మీ నుంచి స్ఫూర్తి పొందేలా మీరు పని చేయగలరు.
**– ప్రధాని నరేంద్ర మోదీ**

**షార్ట్ టెర్మ్ పాపులారిటీ కోసం చూడకండి!**

స్వల్పకాలిక ప్రజాదరణ (పాపులారిటీ) వల్ల యువత పరధ్యానానికి గురికావద్దని ప్రధాని మోదీ సలహా ఇచ్చారు. దేశ నిర్మాణానికి సహకరించిన మహానుభావుల నుంచి, గొప్ప వ్యక్తుల నుంచి ఆదర్శాలను, మంచి విషయాలను నేర్చుకోవాలని సూచించారు. తమ విజయాన్ని తమకే పరిమితం చేసుకోకుండా, దేశ విజయంగా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు.
ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలను చేపట్టి దేశంలోని నిరాశ, నిస్సహాయత వాతావరణాన్ని రూపుమాపిందని, ఇప్పుడు యువతకు ప్రతి రంగంలో పురోగతి సాధించడానికి అవకాశం ఏర్పడిందని మోదీ అన్నారు.
గతంలో యువత కలలు కనడానికి కూడా భయపడేవారు. ఎందుకంటే పాత వ్యవస్థలు మంచి ది ఏదీ జరగదనే వాతావరణాన్ని సృష్టించాయి. అప్పట్లో ప్రతి చోట నిరాశ, నిస్సహాయత నెలకొని ఉండేది.
కష్టపడి పనిచేయడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రజలు ఆలోచించారు. కానీ నేడు పరిస్థితి మారింది. నేడు మన దేశం ప్రతిభను వెతికి పట్టుకుని, వారికి సరైన వేదికను అందిస్తోంది. 140 కోట్ల దేశ ప్రజల బలం వారి కలల వెనుక ఉంది. అని – ప్రధాని మోదీ అన్నారు.
డిజిటల్ ఇండియా విజయంతో, ప్రజలకు ఇంటర్నెట్ అనే శక్తి అందుబాటులోకి వచ్చింది. నేడు మీరు నేర్చుకోవడానికి కావాల్సిన వనరలు ఉన్నాయి. సైన్స్, టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో ప్రవేశించాలని అనుకునేవారికి స్టార్టప్ ఇండియా లాంటి మిషన్లు ఉన్నాయి. క్రీడల్లో రాణించాలని అనుకునేవారికి ఖేలో ఇండియా మిషన్ ఉంది అని మోదీ అన్నారు.
వీర్ సాహిబ్జాదాలను ప్రస్తావిస్తూ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, యువత పెద్ద పెద్ద కలలు కనాలని, కష్టపడి పనిచేయాలని, తమ ఆత్మవిశ్వాసాన్ని ఎప్పుడూ సడలనివ్వకూడదని మోదీ సూచించారు. యువత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటేనే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని, వారి ధైర్యం, ప్రతిభ, అంకిత భావం దేశ ప్రగతికి మార్గనిర్దేశం చేస్తాయని మోదీ అన్నారు.
దేశవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు అటల్ టింకరింగ్ ల్యాబ్స్లో ఆవిష్కరణలు, పరిశోధనల్లో నిమగ్నమై ఉన్నారని మోదీ అన్నారు. పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్, ఏఐ, సుస్థిరత, డిజైన్ థింకింగ్ పరిచయం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రయత్నాలతో పాటు, జాతీయ విద్యా విధానం మాతృభాషలో విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. దీని వల్ల పిల్లలు సులభంగా పాఠాలను అర్థం చేసుకోగలుగుతారని చెప్పారు.
2022 జనవరి 9న ప్రధాన నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. శ్రీ గురు గోవింద్ సింగ్ జీ కుమారుల అమరత్వాన్ని స్మరించుకుంటూ డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్గా పాటిస్తామని ప్రకటించారు. అప్పటి నుంచి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**సజీవ సమాధి**

మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ మత ఛాందసత్వంతో 1704 డిసెంబర్ 26న గురు గోవింద్ సింగ్ చిన్న కుమారులైన సాహిబ్జాదా జోరావర్ సింగ్ను, ఫతే సింగ్లను సజీవ సమాధి చేయించాడు. సిక్కు మతాన్ని వీడి ఇస్లాం స్వీకరించడానికి నిరాకరించారనే నెపతంతో అత్యంత దారుణంగా వారిని బతికి ఉండగానే చూట్టూ గోడ కట్టించి, సమాధి చేశాడు. మరోవైపు గురు గోవింద్ సింగ్ పెద్ద కుమారులు సాహిబ్జాదా అజిత్ సింగ్, సాహిబ్జాదా జుజార్ సింగ్, చమ్కౌర్లు యుద్ధంలో ధైర్యంగా పోరాడి అమరులయ్యారు.



# ఇంకా వందరోజులూ కూడా లేదు

**టార్గెట్ పూర్తి చేసేందుకు భద్రతా బలగాల స్కెచ్-ముమ్మరమైన మావోయిస్టుల గాలింపు**

**- దండకారణ్యంలోకి చొచ్చుకెళ్తున్న భద్రతా బలగాలు- కేంద్రం విధించిన గడువు మరో మూడు నెలల సమయమే**

**- అత్యధికంగా ఈ ఏడాదే 74 క్యాంపులు ఏర్పాటు**

రాయ్ పూర్ : కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు మరో మూడు నెలలు మాత్రమే ఉండటంతో మిగిలిపోయిన మావోయిస్టుల పరిస్థితిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇంకా 95రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. నానాటికీ అడవుల్లోకి చొచ్చుకెళ్తున్న భద్రతా బలగాల నుంచి వారు ఎలా తప్పించుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదం ఉనికి లేకుండా చేస్తామని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా మావోయిస్టులకు పెట్టనికోట లాంటి ఛత్తీస్గఢ్లోని దండకారణ్యంపై భద్రతా బలగాలు దండెత్తిన సంగతి తెలిసిందే. వ్యూహాత్మకంగా చుట్టుముడుతూ : ముఖ్యంగా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత రెండేళ్లుగా దాదాపు 66 వేల మంది పైగా భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. మావోయిస్టులకు లొంగిపోవడం తప్ప మరోమార్గం లేదని ప్రకటించి వారు ఆవాసం పొందుతున్న ప్రాంతాలను వ్యూహాత్మకంగా చుట్టు ముడుతూ ముందుకు వెళ్తోంది. ప్రతి 5 కిలోమీటర్లకు ఒక క్యాంపు చొప్పున ఏర్పాటు చేసుకుంటూ ముందుకెళ్తోంది. ఇలా ఇప్పటివరకు దాదాపుగా 377 క్యాంపులు ఏర్పాటు చేసింది. గడిచిన ఏడేళ్లకాలంలో అత్యధికంగా ఈ ఏడాదే భారీ సంఖ్యలో 74 క్యాంపులు ఏర్పాటు చేసింది. 2019లో వీటి సంఖ్య కేవలం 24గా మాత్రమే ఉంది. మిగిలిన వారంతా ఆ జిల్లాల్లోనే : ఈ ఏడాది ఏప్రిల్లో మొత్తం 18 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా అక్టోబరు నాటికి కేవలం బీజాపూర్, సుక్మా, నారాయణ్పూర్ (మూడు) జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యారు. ఈ ఒక్క ఏడాదే 2 వేల మందికిపైగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా మరో వెయ్యి మంది వరకూ అరెస్టయ్యారు. 335 మంది ఎదురు కాల్పుల్లో చనిపోయారు. ఇంకా పోరాడగలిగే స్థాయిలో ఉన్నవారి సంఖ్య 500 కంటే ఉండక పోవచ్చని, వీరంతా ఈ మూడు జిల్లాల్లోనే ఉంటారని పోలీసులు అంచనాతో భావిస్తున్నారు. ఇందులోనే పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. 20 కిలో మీటర్ల మేర గాలింపు : చుట్టూ ఉన్న క్యాంపులు, వాటిలో మోహరించిన పోలీసులు, నిరంతర గాలింపుల నుంచి తప్పించుకొనే అవకాశాలు మావోయిస్టులకు నానాటికీ సన్నగిల్లుతున్నాయి. ప్రతి క్యాంపు చుట్టూ 20 కిలోమీటర్ల మేర పోలీసుల గాలింపు జరుగుతూ ఉంది. దాంతో ఒకవేళ తప్పించుకునేందుకు బయటకొస్తే కచ్చితంగా వారు పట్టుబడే అవకాశం ఉంది. మరోవైపు ఈ మూడు జిల్లాల భౌగోళిక స్వరూపం కూడా అత్యంత క్లిష్టమైంది కావడంతో మావోయిస్టులకూ ఇక్కడ గట్టి పట్టుంది. వీటన్నింటి నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరోమారు ఛత్తీస్గఢ్ కాల్పుల మోతతో దద్దరిల్లుతుందా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
కేంద్ర కమిటీ సభ్యుడి ఎన్కౌంటర్ : మరోవైపు మావోయిస్టుల ఏరివేత కొనసాగుతూనే ఉంది. ఒడిశాలోని కొంధమాల్ జిల్లాలో నిన్న జరిగిన ఎదురు మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికే అలియాస్ హనుమంతు (69)తో పాటు మరో ఆరుగురిని భద్రతా బలగాలు హతమార్చాయి. గణేశ్ స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల. కొంధమాల్ జిల్లా చకాపద పోలీసుస్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారంతో సంయుక్త భద్రతా బలగాలు (ఎస్ఓజీ, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్) మొత్తం 23 బృందాలుగా ఏర్పడి అడవుల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. గురువారం ఉదయం గంజాం జిల్లా సరిహద్దుల్లోని గస్మా అడవుల్లో ఎస్ఓజీ బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్రమైన ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి.

# అయోధ్యలో 'కొరియా రాణి'..



అయోధ్య: దక్షిణ కొరియాకు చెందిన రాణి హెయో వాంగ్-ఓక్ కాంస్య విగ్రహాన్ని అయోధ్యలో ఇటీవల ఆవిష్కరించారు. ఆమె పూర్వీకుల గౌరవార్థం దీన్ని ఏర్పాటు చేశారు. అయితే, అక్కడి వారితో మన పురాతన నగరానికి సంబంధం ఏంటని అనుకుంటున్నారా..? అవును. వాంగ్-ఓక్ (సురిరత్న) జన్మించింది కూడా శ్రీరాముడి పుట్టిన గడ్డమీదేనట. ఇది దక్షిణ కొరియాలోని ప్రధాన తెగ విశ్వాసం. ఈ క్రమంలోనే అయోధ్యలో సరయూనది ఒడ్డున ఆమెకు ఓ స్మారకచిహ్నం కూడా నిర్మించడం విశేషం.

**ఎవరీ సురి రత్న..?**

ఇతిహాసాల ప్రకారం.. సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం (48 ) అప్పటి అయోధ్య రాజుకు ఓ కల వచ్చిందట. తన కుమార్తె సురి రత్నను కొరియా రాజు కిమ్ సురో ( )తో వివాహం జరిపించాలని భగవంతుడు ఆదేశించాడు. తండ్రి కోరిక మేరకు వేల కిలోమీటర్ల సముద్రయానం చేసిన సురి రత్న.. కిమ్ సురోను వివాహం చేసుకున్నారు. వీరికి పది మంది సంతానం. ఈ దంపతులు 150 ఏళ్లు జీవించినట్లు అంచనా. గయ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఈ రాజ దంపతులు భారతీయ, బౌద్ధ సంప్రదాయాలను విస్తృతపరిచినట్లు ప్రచారంలో ఉంది.

**మెమోరియల్ పార్క్..**

ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం, దక్షిణ కొరియాలోని గిమ్హే నగరపాలిక కలిసి 2001లో సరయూనది ఒడ్డున రాణి పేరుతో ఒక స్మారకాన్ని నిర్మించారు. కొరియా ప్రతినిధుల బృందం విజ్ఞప్తి మేరకు కొంతకాలం క్రితం దీన్ని మరింత విశాలంగా, సుందరీకరించారు. 2018లో దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ జంగ్-సూక్ భారత పర్యటన సందర్భంగా ఈ మెమోరియల్ పార్కును సీఎం యోగి ఆదిత్యనాథ్తో కలిసి ప్రారంభించారు. రాణి సముద్రయానాన్ని ప్రతిబింబించేలా పార్కులో ఓ చిన్న కొలనును ఏర్పాటు చేయడం గమనార్హం.

**ఆ తెగలో లక్షలాది మంది..**

రాణి సురి రత్న వారసులమనీ, తమ మూలస్థానం అయోధ్య అనీ చెప్పే 60 లక్షలమంది కరక్ తెగవారు దక్షిణ కొరియాలో ఉన్నట్లు అంచనా. తమ రాణి జన్మస్థలంగా పేర్కొనే ఈ తెగకు చెందిన వారు ఏటా అయోధ్యకు వస్తుంటారు. ఈ ఏడాది మార్చిలోనూ 70 మంది ప్రతినిధుల బృందం అయోధ్య రామాలయాన్ని సందర్శించి, సరయూనది వద్ద హారతి కార్యక్రమంలో పాల్గొంది.



# చట్టం బలహీనతకు మధ్యవర్తిత్వం సంకేతం కాదు

**కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారానికి ప్రోత్సహిస్తాయి-ఇది అత్యున్నత పరిణామమన్న సుప్రీం సీజే సూర్యకాంత్**

న్యూఢిల్లీః మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదని, దాని అత్యున్నత పరిణామమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. శుక్రవారం దక్షిణ గోవాలోని సాంకోలేలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన మధ్యవర్తిత్వం- ప్రాముఖ్యత అనే సదస్సులో ఆయన ప్రసంగించారు. కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పెండిగ్ కేసులు తగ్గడంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సుప్రీం కోర్టు స్థాయిలో దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మధ్యవర్తిత్వం వల్ల కేసులు త్వరగా పరిష్కారం అవుతాయి. ఇంకా చాలా తక్కువ ఖర్చుతో ముగిసిపోతాయి. వ్యాపార, వివాహ సమస్యలు, వాహన ప్రమాద క్లెయిమ్లు, చెక్ బౌన్స్ కేసుల్లో మధ్యవర్తిత్వం చాలా మెరుగ్గా పనిచేస్తుంది. మనకు ప్రత్యేకంగా మీడియేషన్ సెంటర్ కూడా ఉంది. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మీడియేషన్ అండ్ కాన్సిలేషన్ ప్రాజెక్ట్ కమిటీ, సుప్రీం కోర్టు లీగల్ సర్వీస్ కమిటీలు ఉన్నాయి. వివాదాలను పరిష్కరించిం మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడంలో ఈ వేదికలు చాలా బాగా ఉపయోగపడతాయి. మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదు. దాని అత్యున్నత పరిణామం. ఇది తీర్పు సంస్కృతి నుంచి భాగస్వామ్య సంస్కృతికి నిజమైన పరివర్తనను తీసుకువస్తుంది. ఫలితంగా మనం సామరస్యాన్ని పెంపొందిస్తాము. మనకు దాదాపు 2.5 లక్షల మధ్యవర్తుల అవసరం ఉంది. దీనిపై అవగాహన కల్పించేందుకు వారికి సరిగ్గా శిక్షణ ఇవ్వాలి. ప్రైవేట్తో పాటు ప్రభుత్వ రంగాల నుంచి కూడా మధ్యవర్తిత్వం వహించేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. అని ---సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, అన్నారు. మధ్యవర్తిత్వం అనేది రెండు పక్షాలకు విజయవంతమైన ప్రక్రియగా విస్తృతంగా ఆమోదం పొందుతోందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. తక్కువ ఖర్చుతో ఇరుపక్షాలకూ ప్రయోజనకరమైన పరిష్కారంగా మారిపోతుందని అన్నారు. మధ్యవర్తిత్వం విషయంలో ఏ మధ్యవర్తి కూడా ఏ పక్షంపై ఏదీ బలవతంగా రుద్దరని సీజేఐ అన్నారు. పిటిషన్దారులకు ఒక సందేశాన్ని పంపడానికి సుప్రీం కోర్టు దేశం కోసం మధ్యవర్తిత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఇది న్యాయం కోరే వారికి మాత్రమే కాకుండా, బార్, బెంచ్ వంటి ప్రత్యక్ష వాటాదారులకు కూడా ప్రయోజనమన్నారు. అంతకుముందు మధ్యవర్తిత్వం నిర్వహించడంలో ప్రపంచానికి భారత దేశం కేంద్ర బిందువుగా మారనుందని, ఇందులో దేశం నాయకత్వం వహించే రోజులు ముందున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. ప్రభుత్వంతో సహా పబ్లిక్ రంగ సంస్థలు, న్యాయనిపుణులు, పరిశ్రమలు, పౌరసమాజం కృషితో దేశం ఈ స్థాయికి చేరనుందని తెలిపారు. ఇందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి ఉందని, మధ్యవర్తిత్వాన్ని పాఠశాల, కళాశాల, యూనివర్సిటీల దశ నుంచి ప్రారంభించి ఈ స్థాయిని పొందవచ్చన్నారు. అంతేగాకుండా పటిష్ఠ మౌలిక సదుపాయాలను కల్పించడం, శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మీడియేషన్ అన్నది భారతీయ సంప్రదాయంలో భాగమని, చోళుల కాలంలోనే వర్తకుల మధ్య వివాదాల పరిష్కారానికి దీన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. హైదరాబాద్లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ కేంద్రం(ఐఏఎంసీ) ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో నిర్వహించిన 'ఇండియా మీడియేషన్ వీకెండ్-2024' కార్యక్రమంలో జస్టిస్ హిమా కోహ్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగపూర్ ఐఎంసీ వంటి సంస్థలతో కలిపి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రపంచస్థాయిలో గుర్తింపు వస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మధ్యవర్తిత్వ నిర్వహణకు 2023లో చట్టం రావడం ఓ సానుకూల పరిణామమని, దీన్ని మన సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సవరణలు చేస్తూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

# హెచ్-1బీ' అంశాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లాం

**విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి**






న్యూఢిల్లీ : హెచ్-1బీ వీసా ల జారీలో జాప్యం, అపాయింట్మెంట్ల రద్దు వంటి అంశాలపై భారత్ స్పందించింది. అమెరికా వీసా అపాయింట్మెంట్ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

**కెనడాదే బాధ్యత**

కెనడాలో గుండెపోటు కారణంగా భారత సం తతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# సెట్స్ ప్రవేశ పరీక్షలకు.. ఆధార్, ఆపార్ ఐడీ తప్పనిసరి!




ముంబైః మహారాష్ట్ర రాష్ట్ర ఉమ్మడి ప్రవేశ పరీక్ష సెల్ 2026 కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది నుంచి జరిగే అన్ని సెట్ పరీక్షలకు ఆధార్ కార్డు, ఆపార్ ఐడీ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)ని తప్పనిసరిగా నమోదు చేయాలని ప్రకటించింది. వీటిలో ఎంహెచ్టి – సెట్ కూడా ఉంది. దరఖాస్తు ప్రక్రియలో ఇబ్బందులను నివారించడానికి విద్యార్థులు అవసరమైన అన్ని పత్రాలను ముందుగానే అప్డేట్ చేసుకోవాలని సెట్ కమిషనర్ దిలీప్ సర్దేశాయ్ వెల్లడించారు. కాగా మహారాష్ట్ర సెట్ 2026 పరీక్షల కోసం ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ త్వరలోనే అధికారిక వెబ్సైట్ లో ప్రారంభమవుతుంది. అంతకంటే ముందుగానే అభ్యర్థులు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా అప్డేట్ చేసుకుని ఉండాలి. అభ్యర్థుల పేరు, పుట్టిన తేదీ, ఫోటోగ్రాఫ్, చిరునామా, తండ్రి పేరు, మొబైల్ నంబర్ వంటి వ్యక్తిగత వివరాలు అన్నీ అప్డేట్ చేసుకోవాలి. ఈ వివరాలన్నీ 10వ తరగతి సర్టిఫికెట్లోని వివరాలతో తప్పనిసరిగా సరిపోలాలని ఎట్ కమిషనర్ దిలీప్ సర్దేశాయ్ పేర్కొంది. అలాగే ఆధార్తో లింక్ చేసిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా యాక్టివ్గా ఉండాలి.
ఆధార్తో పాటు అభ్యర్థులు, విద్యార్థుల విద్యా రికార్డులను నిర్వహించడానికి ఉపయోగించే ప్రత్యేకమైన 12-అంకెల విద్యా గుర్తింపు సంఖ్య ఆపార్ ఐడీని కూడా సమర్పించాల్సి ఉంటుంది. సెట్ 2026 కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులందరికీఆపార్ ఐడీ తప్పనిసరి అని ఎట్ సెల్ స్పష్టం చేసింది. వికలాంగుల కేటగిరీ కింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వైకల్య ధృవీకరణ పత్రాన్ని లేదా అందుబాటులో ఉన్న ప్రత్యేక వైకల్య ఐడి కార్డును సమర్పించడం తప్పనిసరి చేసింది. ఈ మేరకు వికలాంగ అభ్యర్థులు యుడిఐసడి కార్డును దరఖాస్తుకు ముందుగానే తీసుకుని ఉండాలని వెల్లడించింది.




## జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ : దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. డిసెంబరు 28న కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి సీ సార్టీ చేయనున్నారు.



ఈ విషయాన్ని శుక్రవారం రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఆమె గోవా, ఝార్ఖండ్, కర్నాటకలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోనే జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. రెండు నెలల క్రితం కూడా రాష్ట్రపతి ఇలాంటి సాహసమే చేశారు. రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్ లో ప్రయాణించిన సంగతి తెలిసిందే. ఇక, 2023 మే 8న ద్రౌపదీ ముర్ము అస్సాంలోని తేజ్పుర్ ఎయిర్ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో విహరించారు. ఈ ప్రయాణం చేసిన రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు సాధించారు. అంతకుముందు 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఇదే ఫైటర్జెట్లో గగనయానం చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా 2006లో పుణె వాయుసేన స్థావరం నుంచి సుఖోయ్-30 యుద్ధ విమానంలో విహరించారు.

## జనవరిలో తిరుపతి శ్రీ కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు

తిరుపతి, 2025 డిసెంబరు 26: తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో జనవరి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 3, 10, 17, 24, 31వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్సేవ నిర్వహిస్తారు. జనవరి 3న పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తారు.
జనవరి 4, 31వ తేదీలలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. జనవరి 18న అమావాస్య సందర్భంగా ఉదయం 8.30 గంటలకు సహస్ర కలశాభిషేకం జరుగనుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ నిర్వహిస్తారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి

**మైనార్టీలపై దాడులు ఆందోళనకరమన్న భారత విదేశంగా శాఖ**



బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారత్ స్పందించింది. ఇటీవల హిందూ యువకుడి హత్యను ఖండిస్తుస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. బంగ్లాదేశ్లో మైనార్టీలపై దాడులు తీవ్ర ఆందోళనకరమని పేర్కొంది. బంగ్లాదేశ్లో నిష్పాక్షికంగా ఎన్నికలు జరగాలని ఆకాంక్షించింది.
బంగ్లాదేశ్లో హిందువులు, క్రిస్టియన్లు, బౌద్ధులుసహా మైనార్టీలపై ముష్కర మూకలు కొంతకాలంగా జరుపుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల మైమేన్సింగ్ ప్రాంతంలో హిందువు యువకుడి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. నేరం చేసిన వ్యక్తులను శిక్షిస్తారని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ ఆక్రమణలుసహా 2900కుపైగా హింసాత్మక ఘటనలు మైనార్టీలపై జరిగాయి. ఈ ఘటనలను మీడియా కథనాలుగా, రాజకీయ హింస అని తోసిపుచ్చలేం అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి – రణధీర్ జైశ్వాల్, అన్నారు.

# చిన్నారుల స్క్రీన్ టైమ్ తగ్గింపు

**నిత్యం .. పేపర్ చదివేలా చర్యలు: యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

లక్నోః విద్యార్థులకు సంబంధించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . అన్ని సెకండరీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు వార్తా పత్రికలు చదవడాన్ని తప్పనిసరి చేసింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేందుకు, డిజిటల్ స్క్రీన్ టైమ్ ను తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల కోసం పాఠశాలల గ్రంథాలయాల్లో హిందీ, ఇంగ్లీష్ పేపర్లను అందుబాటులో ఉ



ంచనున్నారు. "ఉదయం స్కూల్ అసెంబ్లీలో కనీసం పది నిమిషాలు వార్తాపత్రిక చదవడానికి కేటాయించాలి. జాతీయ, అంతర్జాతీయ, క్రీడా రంగాలకు సంబంధించి కీలక అంశాలను విద్యార్థులు చదవాలి. అ లాగే వార్తా పత్రికల నుంచి కఠినమైన ఐదు పదాలను ఎంపిక చేసి, నోటీసు బోర్డుపై ప్రదర్శించాలి. ఈ 'వర్డ్ ఆఫ్ ది డే' ప్రక్రియ ద్వారా పదసంపద మెరుగవుతుంది. పేపర్ రీడింగ్ వల్ల విద్యార్థుల్లో జనరల్ నాలెడ్జ్, క్రిటికల్ థింకింగ్, ఏకాగ్రత పెరుగుతుంది. అంతేగాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి దోహదపడుతుంది. నకిలీ వార్తలకు చెక్ పెట్టడానికి ఉపకరిస్తుంది. వార్త పత్రికలు చదవడంతో పాటు సొంతంగా స్కూల్ న్యూస్పేపర్లు, మ్యాగజైన్లు ప్రచురించేలా విద్యార్థులను ప్రోత్సహించాలి. క్రాస్వర్డ్స్, సుడోకు వంటి పోటీలు నిర్వహించాలి. పత్రికల్లోని కటింగ్‌లను ఉపయోగించి స్క్రాప్ బుక్‌లు సిద్ధం చేసుకునేలా ప్రైమరీ స్థాయి విద్యార్థులను ప్రోత్సహించాలి" అని ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో పేర్కొంది.

# పాక్‌కు మరిన్ని కష్టాలు..

**వైమానిక దళం ఏర్పాటుకు ఉగ్రసంస్థ ప్రణాళిక..!**



పెషావర్ : అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) రెచ్చిపోతోంది. కొత్త ఏడాదిలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేలా ప్రణాళికలు చేసింది. ఇందులో భాగంగానే పాక్ సైన్యానికి పోటీగా వైమానిక దళం ఏర్పాటు చేయడానికి సిద్ధపడింది . దీనిపై సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టులు చేసింది. ఈ వార్త పాక్ అధికారులను భయపెడుతోంది. 2026లో ఈ వైమానిక దళం ఏర్పాటు చేస్తామని టీటీపీ ఓ ప్రకటనలో పేర్కొంది. సలీం హక్కానీ నాయకత్వంలో దీన్ని నడపనున్నట్లు తెలిపింది. దీంతో పాటు ప్రావిన్స్‌ల వారీగా మోహరింపులు, మిలిటరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మిలిటరీ కమాండర్లలతో కూడిన రెండు కొత్త పర్యవేక్షణ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. కశ్మీర్, గిల్గిత్- బాల్టిస్థాన్‌తో సహా మరికొన్ని ప్రావిన్స్‌లను తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్లాన్ చేస్తోంది. మిలిటరీ యూనిట్లలో నాయకత్వ మార్పులు కూడా చేపట్టింది. 2022 నవంబరులో పాక్ ప్రభుత్వంతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని టీటీపీ ముగించింది. ఆ తర్వాత నుంచి పాక్ భద్రతా దళాలు, పోలీసులు, అధికారులపై టీటీపీ వరుస దాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలోచిస్థాన్ ప్రావిన్స్‌లలో కార్యకలాపాలు విస్తరించింది. అఫ్గానిస్థాన్ భూభాగం నుంచి టీటీపీ ఉగ్రదాడులకు పాల్పడుతుందని పాక్ అధికారులు ఆరోపిస్తున్నారు. అయితే, తాలిబన్ ప్రభుత్వం వీటిని ఖండిస్తోంది.




# అధిష్టానం ఆదేశాలే శిరోధార్యం

- టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు నమ్మకాన్ని వమ్ము చేయను
- కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తాను పార్టీ అధిష్టానం ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తానని, క్రమశిక్షణగల కార్యకర్తగా దివంగత సీఎం, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావుపై నాడు తనకు ఉన్న అభిమానంతో తెగుదేశం పార్టీలో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన తనకు ఆ పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పించిందని, పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని, బాధ్యతగా తన విధు నిర్వర్తించి కృష్ణాజిల్లాలో తెగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని కృష్ణాజిల్లా తెగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. ఇటీవల గురుమూర్తిని తెగుదేశం పార్టీ అధిష్టానం కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమించిన సంగతి విధితమే. ఈ క్రమంలో గురుమూర్తి తన సతీమణి విజయలక్ష్మి, కుమారుడు పవన్ తో కలిసి కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృష్ణాజిల్లా అధ్యక్షుడు గురుమూర్తిని అభినందించారు. తన ఆశీస్సు ఎప్పుడూ మెండుగా ఉంటాయని, పార్టీ పటిష్టతే ధ్యేయంగా పనిచేయాలన్నారు. పార్టీ నాయకు, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవాలన్నారు. పార్టీ పెద్ద, పార్టీ నాయకు, పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగుతానన్నారు. అలాగే, పార్టీ కార్యకర్తలను నేరుగా కూ్తా వారితో మమేకం అవుతానని, వారి సమస్యలను తెుకుని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్య తీసుకుంటానన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ తరపున వారికి న్యాయం జరిగేలా చూస్తానని కృష్ణాజిల్లా తెగుదేశం పార్టీ అధ్యక్షుడు గురుమూర్తి పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలా అర్హుందరికీ అందేలా చూడాలని సీఎం చంద్రబాబు జిల్లా అధ్యక్షుడు గురుమూర్తికి సూచించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఇంతటి గురుతర బాధ్యతను అప్పగించినందుకు పార్టీకి, అధినేతకు కృతజ్ఞుడునై ఉంటానన్నారు. పార్టీ అధిష్టానం, సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తానని, పార్టీ ఆదేశా తూ.చ. తప్పకుండా అమ చేయడంతోపాటు పార్టీ కార్యకలాపా నిర్వహిస్తూ కృష్ణాజిల్లాలో గ్రామగ్రామాన తెగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిత్యం కృషి చేస్తానన్నారు. అధిష్టాన పెద్దల సూచనల తీసుకుంటూ.. పార్టీ పెద్ద, పార్టీ నాయకు, పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగుతానన్నారు. అలాగే, పార్టీ కార్యకర్తలను నేరుగా కూ్తా వారితో మమేకం అవుతానని, వారి సమస్యలను తెుకుని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్య తీసుకుంటానన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ తరపున వారికి న్యాయం జరిగేలా చూస్తానని కృష్ణాజిల్లా తెగుదేశం పార్టీ అధ్యక్షుడు గురుమూర్తి పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు,పార్టీ ప్రధాన నందమూరి కుటుంబసభ్యులకు, కృష్ణాజిల్లా పార్టీ గురుమూర్తి ప్రత్యేక ధన్యవాదా తెలిపారు.

# గర్భిణిలకు చిరునవ్వుతో సూచన

- కిల్కారి ద్వారా ప్రతి ఏడాది 2.5 లక్షల మందికి ఐవీఆర్ఎస్ వాయిస్ కాల్స్
- నెలవారీ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన
- ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మాతా, శిశు మరణాల్ని గణనీయంగా తగ్గించే చర్యల్లో భాగంగా ఃకిల్కారిః (చిన్నారి చిరునవ్వు) కార్యక్రమం ద్వారా ఐవీఆర్ఎస్ విధానంలో గర్భిణి, బాలింతలకు సలహా,సూచన ఇస్తున్నామని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ తెలిపారు. ప్రతి ఏడాదీ ఐవీఆర్ఎస్ ద్వారా సగటున 2.5 లక్షల మంది గర్భిణులకు ఐవీఆర్ఎస్ వాయిస్ కాల్స్ ద్వారా తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణ, పోషణ, టీకాల ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ, ఇతర అంశాలపై కనీసం 4 నిమిషాలపాటు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని తెగుతో పాటు 13 భాషల్లో నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఫోన్ నంబర్లను మార్చింది. జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన పోర్టల్ (ఆర్సీహెచ్) లో గర్భిణిలవివరాల్ని చరవాణి నెంబరుతో సహా ఎ. ఎన్. ఎం. వివరా నమోదుచేసిన వెంటనే ఐవీఆర్ఎస్ కాల్స్ గర్భిణులకు వెళ్తాయి. సాంకేతికంగా చేసిన మార్పుల్లో భాగంగా ఇటీవల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఫోన్ నెంబర్లను మార్చింది. ఐవీఆర్ఎస్ వాయిస్ కాల్స్ సంఖ్యను కూడా తగ్గించింది. అయితే కంటెంటుపరంగా ఎటువంటి మార్పు చేయకుండా విషయం నేరుగా, సంక్షిప్తంగా ఉండేలా జాగ్రత్త తీసుకుంది. గర్భిణిల సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అమ చేస్తున్న కల్కారి కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా అవగాన కల్పించాలని, ముఖ్యంగా జిల్లా వైద్యారోగ్య అధికారు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్య తీసుకోవాలని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

నెలకో సారి వాయిస్ కాల్ : ఇంతకుముందు నాగో నెలలో ప్రవేశించిన గర్భిణికి వారానికొకసారి చొప్పున ప్రసవం జరిగే వరకు ఐవీఆర్ఎస్ వాయిస్ కాల్స్ వెళ్లగా, తాజాగా నెలకోసారి వాయిస్ కాల్స్ వెళ్లేలా మార్పు జరిగినట్లు రాష్ట్ర సమన్వయాధికారి డాక్టర్ శిరీష తెలిపారు. గతంలో ఉన్న నెంబరు(0124451660) స్థానంలో కొత్తగా 1600403 660 నెంబరును ఖరారు చేశారు. కిల్కారి రీ-డయల్ నెంబర్లను కూడా 14423/18001321255గా మార్చినట్లు అధికారు వెల్లడించారు. కిల్కారి కార్యక్రమం పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని అధికారు తెలిపారు.

**ఫోన్‌కాల్ రిసీవ్‌చేయని పక్షంలో...**

గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు, పుట్టిన బిడ్డ ఏడాది వయస్సు వచ్చే వరకు, ప్రతి నెలా చరవాణికి ఒక ఆడియో కాల్ సమాచారం వెళ్తుంది. ఇందులో తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణ, పోషణ, టీకాల ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ, మాతాశిశు మరణాల విషయాల్లో చైతన్యం తీసుకువచ్చే సమాచారం ఉంటుంది. ఒకవేళ కాల్ వచ్చినప్పుడు రీసివ్ చేయని పక్షంలో రీ-డయల్ (14423/18005321255) ద్వారా కాల్ లోని సమాచారాన్ని వినే అవకాశాన్ని కూడా గర్భిణులకు కల్పించారు.గర్భిణి పేరు నమోదుతో కిల్కారి సేవఆశా వర్కర్ లేదా ఎ.ఎన్. ఎం. ధ్రువీకరించిన వెంటనే గర్భిణి పేరును ఆర్సీహెచ్ పోర్టల్లో రిజిస్టర్ చేస్తారు. నమోదు తరువాత ఆమె ఫోన్ నెంబరుకు నెలకు ఒకసారి ఆడియో కాల్ రూపంలో సమాచారం వస్తుంది. గర్భిణుల చరవాణిలో పైన పేర్కొన్న కిల్కారీ నెంబర్లను ఎ. ఎన్. ఎం. సేవ్ చేయిస్తారు. వరుసగా 6 నెలలపాటు కాల్స్ కి స్పందించకుండా ఉంటే ఆటోమేటిక్ గా అది డిస్కనెక్ట్ అవుతుంది.

**మొబైల్‌అకాడమీ ద్వారా డిజిటల్‌ట్రైనింగ్ :**మొబైల్ అకాడమీ ద్వారా ఆశా వర్కర్లకు దైనందిన విధుల్లో అనుసరించాల్సిన పద్ధతుల గురించి అధికారు వివరిస్తున్నారు. డిజిటల్ ట్రైనింగ్ కోర్సులో భాగంగా 4 గంటలపాటు ఈ కోర్సును నిర్వహిస్తున్నారు. ఇందులోనే కిల్కారీ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తున్నారు.

# భారత్ విశ్వ గురుస్థానాన్ని అధిరోహిస్తుంది

- క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థాయికి చేరుస్తుంది
- భారత్ విజ్ఞాన్ సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- పురాణాలను యువతకు భోదించాలి
- నాగరికతను ప్రపంచానికి తెలియజేసింది మనమే -సీఎం చంద్రబాబు




తిరుమల మేజర్ న్యూస్ డిసెంబర్ 26 : భారత్ త్వరలో విశ్వ గురు స్థానాన్ని అధిరోహిస్తుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్ అన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత వర్సిటీ వేదికగా సమగ్ర వికాసానికి భారతీయ చింతన అనే భావంతో నాలుగు రోజుల పాటు జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఆర్ఎస్ఎస్ నాయకులు, కేంద్రమంత్రి జితేంద్రసింగ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి భారతీయ విజ్ఞాన సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని, అనుభవంతో విజ్ఞానాన్ని సంపాదించవచ్చన్నారు. సరైన మార్గంలో పయనిస్తే లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకోగలమన్నారు. ప్రపంచం వేగంగా ముందుకెళ్తుందని పోటీపడాలంటే సాధన అవసరమన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలని సూచించారు. మనమంతా
విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉన్నామన్న విషయం గర్తుపెట్టుకోవాలని చెప్పారు. అనంతరం కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలల్లో భారత్ ప్రగతి పథంలో దూసుకెళ్లుతోందన్నారు. అంతరిక్ష విజ్ఞానంలోనూ, ఆయుధాల సరఫరాలోనూ, నూతన ఆవిష్కరణలు, పరిశోధన రంగాలల్లో ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందన్నారు.

**-పురాణాలను యువతకు బోధించాలి**

నేటి యువతకు పురాణాలను భోదించి సంస్కృతి అవసరం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనేందుకు అమరావతి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో తిరుపతి ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాలకు చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో జాతీయ సంస్కృత వర్సిటీ సమ్మేళనం ప్రాంగణానికి చేరుకున్నారు. కార్యక్రమాన్ని ఆయన గౌరవ అతిథిగా విచ్చేసి ప్రారంభించిన అనంతరం ఆయన సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారని కొనియాడారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసింది భారత్ మాత్రమేనని చెప్పారు. ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పామని, 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం... ఇప్పుడు 150 దేశాలు యోదాను పాటిస్తున్నాయన్నారు. 2600 ఏళ్ళ క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించిందని, పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మన భారత దేశమేనన్నారు. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్శిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనదేనన్నారు, జీరోను భారతీయులే కనుగొన్నారని, మెదడుకు పదును పెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదేనన్నారు. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతమని, అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్పవారు మన భారతీయులేనన్నారు, మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అద్భుతంగా కృషి చేస్తోందన్నారు. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగినప్పుడే నీటి భద్రత ఉంటుందన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ ఛాంపియన్గా వెలుగొందుతుందని, దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారని ప్రస్తుతం ప్రధాని నరేంద్ర అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.

**కొసమెరుపు ఏమిటంటే.... :** భారత్ విజ్ఞాన సమ్మేళనంలో సీఎం చంద్రబాబు ఆధ్యాంతం తన ప్రసంగంలో ఆర్ఎస్ఎస్
నాయకులను పొగడ్తలతో ముంచెత్తారు. దీంతో పాటు విజ్ఞాన సమ్మేళనం ముఖ్య ఉద్దేశంపై తక్కువ ప్రసంగిస్తూ, తన పాలనపై గొప్పలు చెప్పుకునేందుకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. తాము ఆంధ్రప్రదేశ్ లో నూతన టెక్నాలజీని ఉపయోగించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, త్వరలోనే ఏపీ నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నామని, టెలికాం సంస్కరణలతో కనెక్టివిటీ పెరిగిందని, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎయిరో స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్క్ వంటి వాటిని ఏర్పాటు చేస్తునామని చెప్పుకొచ్చారు. దీంతోగూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు విశాఖలో పెట్టబోతోందని, అలాగే ఇంకా చాలా కంపెనీలు ఏపీకి రాబోతున్నాయని తనదైన శైలిలో గొప్పలు చెప్పుకున్నారు.

**-పుస్తకావిష్కరణ :** అనంతరం విజ్ఞాన భారతి, ఐకేఎస్ డివిజన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ప్రచురించిన భారతీయ జ్ఞాన పరంపర (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్) అనే గ్రంథాన్ని అతిథులు ఆవిష్కరించారు. సమ్మేళనంలో భాగంగా వర్సిటీలో ఏర్పాటు చేసిన పలు యుద్ధపరికరాల స్టాల్స్ను, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను అతిథులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు, డీఆర్డీఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి, వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ శేఖర్ మాండే, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర, కేంద్ర నాయకులు, ఎమ్మెల్యేలు, స్థానిక కూటమి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ రాజు కుటుంబాన్ని సీఎం పరామర్శ**

జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో భారతీయ విజ్ఞాన సమ్మేళనానికే హాజరై అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని అధికారులు మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

అనంతరం బైరాగిపట్టెడ్డ టీటీడీ ఎంప్లాయిస్ కాలనీలోనిమంత్రులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో జాతీయ సంస్కృత వర్సిటీ సమ్మేళనం ప్రాంగణానికి చేరుకున్నారు. కార్యక్రమాన్ని ఆయన గౌరవ అతిథిగా విచ్చేసి ప్రారంభించిన అనంతరం ఆయన సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్, శ్రీధర్ వర్మ నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లి ఇటీవల మృతి చెందిన శ్రీధర్ వర్మ తండ్రి, టీడీపీ సీనియర్ నేత రామచంద్రరాజు(ఎన్టీఆర్ రాజు) కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. ఎన్టీఆర్ రాజు చిత్రపటానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు నివాళలర్పించారు.

**సీఎంకు సాదర వీడ్కోలు....**

తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని తిరుగు ఉండవల్లికి పయనమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎస్వి అగ్రికల్చర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సాదర వీడ్కోలు లభించింది.

రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి అనిత, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, డిఐ జి షిమోజి, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే లు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, నెలవెల విజయశ్రీ, కురుగొండ్ల రామకృష్ణ, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, ఏపీ గ్రీనింగ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- పోస్టర్లపై జంతు రక్తం చల్లి భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతి ఏమిటి?
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు అభినందనలు
- అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని.. వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# నిత్యం తిరుమలపై వైసీపీ కుట్ర

- వైసీపీ హయాంలో ఆలయాలకు భద్రత లేకుండా పోయింది
- కూటమి ప్రభుత్వ తిరుమలలో భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహిస్తుంది
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షు వేమూరి ఆనంద్ సూర్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి నిత్యం తిరుమలపై కుట్రచేస్తూ వైసీపీ రాజకీయ పబ్బంగడుపుకుంటోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుశ్రీ వేమూరి ఆనంద్ సూర్య ఘాటుగా మండిపడ్డారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం తిరుమలలోనూ, రాష్ట్రవ్యాప్తంగా ఇతర ఆలయాలలోనూ అనూహ్య రద్దీని సైతం సమర్థవంతంగా నిర్వహిస్తోందని, దీన్ని తట్టుకోలేని వైసీపీ ముఠా సాక్షి పత్రిక ద్వారా తొక్కిసలాట, ప్రభుత్వ నిర్లక్ష్యం అని తప్పుడు ప్రచారాచేస్తోందని ఆయన దుయ్యబట్టారు. స్వయంగా ఎస్పీ తిరుమలలో పర్యటించి ఎలాంటి తొక్కిసలాట జరగలేదని స్పష్టం చేశారని గుర్తుచేస్తూ, నిత్యం ఏదో అపచారం జరిగిపోతున్నట్లు విషప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీసే దుష్ట కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆలయాలపై వ్యాప్తి చేస్తున్న ఈ దుష్ప్రచారం ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని నాశనం చేయడానికి వైసీపీ ప్రారంభించిన దుష్ట సంప్రదాయమని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఆలయాలకు రక్షణ కరువైందని, ఇప్పుడు అధికారం కోల్పోయిన నిత్యం కొత్త కుట్రలతో ఆలయాలపై విషం చిమ్ముతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన ఆలయాలను లక్ష్యంగా చేసుకొని జరగని సంఘటనలను జరిగినట్లు అబద్ధాపుట్టించి సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారని, ఇది కేవలం ఆలయాలపై దాడి కాదు... కోట్లాది భక్తుల విశ్వాసాలపై ఘోర దాడి అని తీవ్రంగా దుయ్యబట్టారు.

నిత్యం తిరుమలపై నిరంతర కుట్ర : ఒకటా రెండా... తిరుమల కొండపై వైసీపీ మూక చేసిన దారుణా, దోపిడీ, దౌర్జన్యాఅనేకం అని గుర్తుచేస్తూ... గోశాలలో ఆవ ౹చనిపోతున్నాయని అబద్ధాకట్టి విషం చిమ్మారు. నిత్యాన్నదాన కార్యక్రమం సరిగా లేదంటూ వదంతుపుట్టించారు. తిరుమల దర్శన కంపార్ట్మెంట్లో వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామా ఆడించి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేద విద్యార్థులకు రూ.3000 భృతి ఇచ్చి సహకరిస్తున్నందుకు కూడా తప్పుడు విమర్శచేశారు. విలేఖర్లు సరదాగా మహాద్వారం గేటుకు తాళం వేసినట్లు ఫొటో దిగితే దాన్ని కూడా తప్పుడు ప్రచారానికి ఉపయోగించారు. టీటీడీ చైర్మన్ క్రిస్టియన్ అంటూ విషప్రచారం చేశారు. భక్తుపరుగుతీశారని, తికమక ప్రకటన వల్లే అని ఫేక్ వీడియోతో దుష్ప్రచారం చేశారు. వైసీపీ హయాంలో ముంతాజ్ హోటల్ అనుమతుఇచ్చి రద్దు చేసిన కూటమి ప్రభుత్వంపై విషంకక్కారు. డ్రామా ఆర్టిస్టులను పెట్టి తాగుతున్నారని విషం చిమ్మారు... ఇలాంటి నీచమైన కుట్రలతో నిత్యం దిగజారిపోతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ హయాంలో తిరుమల దోపిడీ -- ఘోర అనర్థా

చరిత్రలో మహ్మదీయుల దాడుల సమయంలో హిందూ ఆలయా, ధర్మం, సంప్రదాయాతీవ్రంగా నష్టపోయాయని, ఆలయ భూముకోల్పోయాయని గుర్తుచేస్తూ... అటువంటి ఘటనజగన్ రెడ్డి పాలనలో మరోసారి పునరావృతమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగరాజ్యమేలితే ఎన్ని అనర్థాజరుగుతాయో, దేవుడిని కూడా దోచుకుంటారో జగన్ హయాం ఒక ఉదాహరణ అని మండిపడ్డారు. దేవుడిపై నమ్మకం లేని నాస్తికుడైన భూమన కరుణాకర్ రెడ్డిని టీటీడీ చైర్మన్గా నియమించి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అస్తవ్యస్తం చేశారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో అన్యమతస్థుల నియామకా, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, కొండపై అన్యమత గుర్తు, టీటీడీ వెబ్సైట్లో అన్యమత బోధనజరిగాయని గుర్తుచేస్తూ... భక్తులకు అశ్లీల వెబ్ లింకుపంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్ గేట్, ప్రసాదాల ధరభారీగా పెంచి సామాన్య భక్తుడికి వెంకన్న దర్శనం అందకుండా చేశారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది లడ్డూలను కరపత్రాల్లా పంచి ఓట్ల కోసం దుర్వినియోగం చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఒకే సామాజిక వర్గానికి అధిక పదవుకట్టబెట్టారు. అన్నదానంలో నాణ్యత లేని బియ్యం, కల్తీ పదార్థావాడారు. స్వామి నిధులను తిరుపతి మున్సిపాలిటీ పేరుతో దారి మళ్లించి కోట్లు దోచుకున్నారు. వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్ల అమ్మకా, దర్శన టిక్కెట్లు, ప్రసాదాల్లో బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. శారదా పీఠానికి నిబంధనతుంగలో తొక్కి అక్రమ భూమి కేటాయింపు, అనధికార నిర్మాణాలకు అనుమతుఇచ్చారు. టీటీడీ ఫిక్స్ డిపాజిట్ రూ.5 వేల కోట్లు దారి మళ్లించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యి, పరకామణి దోపిడీ, తలనీలాల స్కాం, శాల దోపిడీ, గోపురం బంగారం దిగజార్చారని తీవ్రంగా మండిపడ్డారు.

# అంతర్జాతీయ సైబర్ నేరస్థుల నెట్ వర్క్ ఛేదించిన సీఐడీ

- డీఓటీ సమన్వయంతో భారీ సిమ్ బాక్స్ రాకెట్ బట్టబయ
- కీలక నిందితుల అరెస్టు కోట్ల రూపాయల సైబర్ మోసాలకు అడ్డుకట్టు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో సాగుతున్న సైబర్ నేరస్తుల నెట్వర్క్ను సీఐడీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, మంగళగిరి పోలీసుఛేదించారు. టెలికమ్యూనికేషన్ల శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ -- డీఓటీ) సమన్వయంతో చేపట్టిన ఈ ప్రత్యేక ఆపరేషన్లో భారీ సిమ్ బాక్స్ రాకెట్ను బట్టబయచేస్తూ పలు విదేశీ, స్థానిక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటన 2025 నవంబర్ 21న వెగులోకి వచ్చింది. సీఐడీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, మంగళగిరి పరిధిలో క్రైమ్ నెంబర్ 20/2025గా నమోదు చేసిన ఈ కేసులో అక్రమ టెలికం కార్యకలాపా, అంతర్జాతీయ సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేరస్తులపై దర్యాప్తు చేపట్టారు. విచారణలో మొత్తం 14 మంది నిందితులను అరెస్ట్ చేయగా, వీరిలో ఇద్దరు విదేశీ ఆపరేటర్లు, 11 మంది స్థానిక ఆపరేటర్లు, ఏడుగురు సిమ్ కార్డు అగ్రిగేటర్లుగా గుర్తించారు. అరెస్ట్ అయిన నిందితులను ఏ1 నుంచి ఏ20 వరకూ గుర్తింపు సంఖ్యలతో నమోదు చేశారు. దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, వియత్నాం, మయన్మార్, కంబోడియా, లావోస్, థాయ్లాండ్, మలేషియా వంటి దక్షిణ తూర్పు ఆసియా దేశాల్లో ఉన్న సైబర్ నేరస్తుల్యాప్టాప్లలో పనిచేసే ఎస్ఐపీ, వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ సాఫ్ట్వేర్లను ఉపయోగించి ఇంటర్నెట్ ఆధారిత క్ను విదేశీ సర్వర్ల ద్వారా భారత్కు పంపిస్తున్నారు. ఈ కాల్స్ భారతదేశంలో ఉన్న నిందితుల నివాసాల్లో ఏర్పాటు చేసిన ఫైబర్టు ది హోమ్ బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లకు చేరుతున్నట్లు గుర్తించారు.

ఆ బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లకు అనుసంధానించిన సిమ్ బాక్స్ పరికరాఈ ఇంటర్నెట్ క్ను స్థానిక జీఎస్ఎం కాల్గా మార్చి, ఎయిర్టెల్, జియో, విఐ, బీఎస్ఎన్ఎల్ వంటి భారతీయ మొబైల్ నెట్వర్క్లకు పంపుతున్నాయి. దీంతో బాధితుల మొబైల్ ఫోన్లకు వచ్చే కాల్స్ స్థానిక భారతీయ నంబర్లుగా కనిపించి, వారు సులభంగా మోసపోతున్నారు.టెలిగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విదేశాల్లో ఉన్న ప్రధాన నేరస్తు, భారత్లోని స్థానిక ఆపరేటర్లకు ఆదేశాఇస్తూ కార్యకలాపానిర్వహించారు. సిమ్ యాక్టివేషన్కు వచ్చే వన్ టైమ్ పాస్వర్డుపొందడం, నకిలీ గుర్తింపుఉపయోగించడం ద్వారా అసనేరస్తుల ఆనవాళ్లను దాచిపెట్టారు. ప్రభుత్వ శాఖల అధికారు, బ్యాంకు సిబ్బంది, పోలీస్ అధికారుఅంటూ నటిస్తూ బాధితుల్లో భయం, అత్యవసర పరిస్థితి సృష్టించి వారి వ్యక్తిగత వివరా, బ్యాంకు సమాచారం సేకరించి సైబర్ మోసాలకు పాల్పడ్డారు.ఈ కేసు టెలికమ్యూనికేషన్ల శాఖ ఆధ్వర్యంలోని సంచార్ సాథీ పోర్టల్లోని చక్షు మాడ్యూల్ ద్వారా వెగులోకి వచ్చింది. విశాఖపట్నం నగరంలోని పెదగంట్యాడ--గాజువాక ప్రాంతంలో అనుమానాస్పద కాలింగ్ కార్యకలాపాజరుగుతున్నట్లు ఫిర్యాదు అందడంతో డీఓటీ అధికారుపరిశీలించి అక్రమ సిమ్ బాక్స్ కార్యకలాపాజరుగుతున్నట్లు నిర్ధారించారు. ఆ సమాచారాన్ని సీఐడీకి అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.విచారణలో నిందితుసిమ్ బాక్స్ పరికరాలను నకిలీ పేర్లు, తప్పుడు చిరునామాలతో కూరియర్ సేవల ద్వారా దిగుమతి చేసుకుని, అద్దె ఇళ్లలో రహస్యంగా ఏర్పాటు చేసినట్లు తేలింది. డీఓటీ, కస్టమ్స్ శాఖల నుంచి అందిన కీలక ఆధారాలతో విశాఖపట్నం, హైదరాబాద్, రూర్కెలా (ఒడిశా), నలందా (బీహార్), ఆరంబోల్ (గోవా), కోల్కతా (పశ్చిమ బెంగాల్) ప్రాంతాల్లో సోదానిర్వహించగా, వియత్నాం దేశానికి చెందిన ఒక వ్యక్తితో పాటు పలు స్థానిక పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లు పట్టుబడ్డారు.ఈ దాడుల్లో 14 సిమ్ బాక్స్ పరికరా, 22 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్టాప్, ఎనిమిది రౌటర్లు, ఏడు కెమెరా, మూడు నిరంతర విద్యుత్ సరఫరా పరికరా, ఒక ఇన్వర్టర్ బ్యాటరీతో సహా, ఒక మానిటర్ మరియు 1496 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సిమ్ కార్డులపై ఆంధ్రప్రదేశ్లోనే అనేక ఫిర్యాదునమోదైనట్లు అధికారుగుర్తించారు. ఈ నెట్వర్క్ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.20 కోట్ల వరకు సైబర్ మోసాజరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు.ఈ ఆపరేషన్ డాక్టర్ ఎ. రవిశంకర్, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీఐడీ ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్స్ ఎస్పీ అధిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాగా నిర్వహించబడింది.




# కదం తొక్కిన కమల దళం

## 2025లో అపూర్వ విజయాలు కైవసం
## 2026లో జరగనున్న రాష్ట్రాలపై విజయకేతనాలకి సంకేతం

**పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టించడంతో ప్రారంభమైనప్పుడు, లోక్‌సభలో జరుగుతున్న గొడవ మధ్యే ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఒక భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ, బీహార్ ఎన్నికల ఫలితం ప్రజలు ప్రతిపక్షాలను తిరస్కరించారనడానికి నిదర్శనమని, అయినా ఓడిపోయినవారు ఇంకా గుణ-పాఠం నేర్చుకోలేదని వ్యాఖ్యానించారు. ఆ ఎంపీ అధికార పక్షంలోని తన తోటి సభ్యుల అభిప్రాయాలనే ప్రతిధ్వనిస్తున్నారు. ఓ సారి పరిశీలిస్తే....**

కేవలం ఏడాది క్రితం, మే-జూన్ లోక్‌సభ ఎన్నికల్లో చీలిక తీర్పు వెలువడిన తర్వాత, బీజేపీ ఇలాంటి ఎగతాళి మాటలను ప్రతిపక్షాల నుండి ఎదుర్కొంది. 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్. చంద్రబాబు నాయుడుకు చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ), నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్) వంటి మిత్రపక్షాల మద్దతుపై ఆధారపడవలసి వచ్చింది. 400 దాటుతాం అనే నినాదం ఇచ్చిన బీజేపీ, 272 మెజారిటీ మార్కును కూడా చేరుకోలేకపోయిందని, అయోధ్య, అలహాబాద్, చిత్రకూట్, నాసిక్, రామేశ్వరం, తిరుపతి వంటి స్థానాలను కోల్పోయిందని ప్రతిపక్షాలు పార్లమెంట్ లోపల, వెలుపల పదే పదే ఎత్తి చూపాయి. అది ఎద్దు ముందు ఎర్రటి గుడ్డ చూపినట్లుగా ఉంది. బీజేపీ తిరిగి ప్రణాళికలు రచించడం ప్రారంభించింది, వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే బూత్ స్థాయి క్షేత్రస్థాయి పనిని బలోపేతం చేసింది, ప్రతి రాష్ట్రంలో తన ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంలో ఏ అవకాశాన్నీ వదలకుండా మరింత పట్టుదలతో ఉంది. లోక్‌సభలో ఎదురైన ఈ ఎదురుదెబ్బ పార్టీని, దాని సైద్ధాంతిక గురువు అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను కార్యాచరణలోకి దిగేలా చేసింది. ఓటర్లను ఉత్తేజపరిచేందుకు, పెద్ద కుల కూటములను ఏర్పాటు చేయడానికి, హిందూ ఓట్లను ఏకీకృతం చేయడానికి క్షేత్రస్థాయిలో తమ ప్రయత్నాలను సమన్వయం చేసుకున్నాయి. పరిస్థితి తిరిగి తమకు అనుకూలంగా మారడానికి ఆరు నెలల కంటే తక్కువ సమయం పట్టింది.

బీజేపీ తనకు అత్యంత పట్టున్న పనిని కొనసాగించిందిఅదే తన సంస్థాగత పట్టును మరింత బలోపేతం చేసుకోవడం. అక్టోబర్ 2024లో, మనోహర్ లాల్ ఖట్టర్ పదేళ్ల పదవీకాలంపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొని, హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో 90 స్థానాలకు గాను 48 స్థానాలను గెలుచుకుని, ఎన్నికల విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. కేవలం నాలుగు నెలల ముందు జరిగిన లోక్‌సభ ఎన్నికలలో, కాంగ్రెస్ 10 స్థానాలకు గాను ఐదింటిని గెలుచుకుంది, 2019లో సున్నా స్థానాల నుండి తన సంఖ్యను పెంచుకుంది, ఓట్ల శాతం 18.74 శాతం పెరిగింది. అయితే, అసెంబ్లీ ఎన్నికలలో అది కేవలం 37 స్థానాలకే పరిమితమైంది, హర్యానాను గెలుచుకోవాలనే దాని ఆశలను చెల్లాచెదురు చేసింది. బీజేపీ జమ్మూ కాశ్మీర్ ఎన్నికలలో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) చేతిలో ఓడిపోయినప్పటికీ, జమ్మూ ప్రాంతంలో 29 స్థానాలను కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌సికి 23.43 శాతం ఓట్ల వాటా ఉండగా, బీజేపీ 25.64 శాతం ఓట్ల వాటాతో రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ స్థానాల సంఖ్య 12 నుండి ఆరుకు పడిపోయింది.

ఒక నెల తర్వాత, లోక్‌సభ ఎన్నికల్లో గణనీయమైన నష్టాలను ఎదుర్కొన్న పెద్ద రాష్ట్రాలలో ఒకటైన మహారాష్ట్రలో బీజేపీ ఘన విజయం సాధించింది. అధికార మహాకూటమి లేదా జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) 288 స్థానాలకు గాను 235 స్థానాలను గెలుచుకుని తిరిగి అధికారంలోకి వచ్చింది, ఇందులో బీజేపీ ఒక్కటే 132 స్థానాలను కైవసం చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీ 48 స్థానాలకు గాను కేవలం తొమ్మిది స్థానాలను మాత్రమే గెలుచుకుంది. 2019లో 48 స్థానాలకు గాను ఒకే స్థానంలో గెలిచిన కాంగ్రెస్, 2024 వేసవి సార్వత్రిక ఎన్నికల్లో తన బలాన్ని 13 స్థానాలకు పెంచుకున్నప్పటికీ, నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ట్రెండ్‌ను కొనసాగించడంలో విఫలమైంది. కేవలం 16 స్థానాలకే పరిమితమైంది, ఇది గత రాష్ట్ర ఎన్నికలతో పోలిస్తే 28 స్థానాల తగ్గుదల. హర్యానా మరియు మహారాష్ట్ర రెండు రాష్ట్రాలలోనూ, ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికలకు ముందు మహిళా-కేంద్రీకృత పథకాలను ప్రారంభించింది. జనాభాలో దాదాపు సగం ఉన్న మరియు పోలింగ్ బూత్‌లలో తమ భాగస్వామ్యాన్ని పెంచుకుంటున్న ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఈ పథకాలను ప్రవేశపెట్టింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం 2019లో 59.26 శాతం నుండి 2024లో 65.22 శాతానికి పెరిగింది. అదే సమయంలో ఎన్నికలు జరిగిన జార్ఖండ్‌లో, అధికార జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నేతృత్వంలోని కూటమి పేద మహిళల కోసం ఉద్దేశించిన ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) పథకాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. రాష్ట్రంలో గిరిజన జనాభా 26.21 శాతంగా ఉన్నందున, బంగ్లాదేశీ చొరబాటుదారుల అంశం ప్రభావం చూపకపోవడంతో బీజేపీ అంచనాలు తలకిందులయ్యాయి. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గిరిజన సెంటిమెంట్‌పై దృష్టి సారించి, ప్రకృతిని ఆరాధించే స్థానిక ప్రజల గుర్తింపును కాపాడటానికి సర్నా కోడ్ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లారు.

### బీహార్

గత రెండు సంవత్సరాలుగా, అన్ని రాజకీయ పార్టీలు మహిళలను తమ ఎన్నికల వ్యూహాలలో కీలక పాత్రధారులుగా పరిగణించి, వారి కోసం పథకాలను రూపొందించాయి. కుల విభేదాలను పట్టించుకోని ఈ వర్గం ఎన్నికలలో పెద్ద పాత్ర పోషించడం ప్రారంభించిందని స్పష్టమైంది. జేడీ(యూ) నాయకుడు మరియు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ 2005లో తన మొదటి పదవీకాలంలోనే ఈ వర్గాన్ని ఆకట్టుకోవడం ప్రారంభించారు, పంచాయతీ రాజ్ సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి, తర్వాత దానిని పట్టణ స్థానిక సంస్థలకు కూడా విస్తరించారు. సంవత్సరాలుగా, ఆయన పాఠశాల బాలికల కోసం పథకాలను ప్రారంభించారు, మద్యపాన నిషేధాన్ని ప్రకటించారు మరియు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరిచారు, ఇవన్నీ మహిళా ఓటర్లలో ఆయన ప్రజాదరణను నిలబెట్టాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో బీహార్ ఎన్నికలు ప్రకటించే నాటికి, బీజేపీ తన వ్యూహాన్ని ఇప్పటికే సిద్ధం చేసుకుంది. నితీష్ కుమార్ ఆరోగ్యంపై గుసగుసలు వినిపిస్తున్నప్పటికీ, ఆయన్నే ఎన్డీఏ ముఖంగా ప్రొజెక్ట్ చేయాలనే తన నిర్ణయంలో అది స్థిరంగా ఉంది. 2024 జనవరిలో, అప్పటికి ఐ.ఎన్.డి.ఐ.ఎ. కూటమి ఏర్పాటులో ముందున్న ముఖ్యమంత్రిని తమ వైపునకు తిప్పుకుని, ఎన్డీఏలో చేరేలా చేయడంలో బీజేపీ నాయకత్వం విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీజేపీని మిత్రపక్షాలపై ఆధారపడేలా చేయడంతో, మోడీ ప్రభుత్వానికి ఇకపై విధానాలు మరియు చట్టాలపై పూర్తి నియంత్రణ ఉండదనే ఊహాగానాలకు దారితీసింది.

### ఓటు బ్యాంకును విస్తరించే వ్యూహం



ఎన్నికలకు ముందు, కులాల వారీగా తమ ఓటు బ్యాంకును విస్తరించే వ్యూహంలో భాగంగా, బీజేపీ నాయకత్వం చిరాగ్ పాశ్వాన్ యొక్క లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) మరియు ఉపేంద్ర కుష్వాహా యొక్క రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)లను తమ కూటమిలో చేర్చుకుంది. తద్వారా దళిత మరియు కుష్వాహా ఓట్లు ప్రతిపక్షాలకు వెళ్లకుండా చూసుకుంది. జేడీ(యూ)తో సమాన సంఖ్యలో స్థానాల్లో పోటీపడిన బీజేపీకి, బీహార్ విజయం జేడీ(యూ)పై స్వల్ప ఆధిక్యాన్ని ఇచ్చింది. బీజేపీ స్ట్రైక్ రేటు 88 శాతంగా ఉండగా, దాని మిత్రపక్షం కంటే 4 శాతం ఎక్కువగా ఉంది. ఎన్‌డిఎ బీహార్ అసెంబ్లీలోని 243 స్థానాలకు గాను 202 స్థానాలను కైవసం చేసుకోగా, మహాకూటమిని 35 స్థానాలకు పరిమితం చేసింది, అందులో కాంగ్రెస్ కేవలం ఆరు స్థానాలను మాత్రమే గెలుచుకుంది. 2025 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ విజయ పరంపర కొనసాగింది, ప్రతిపక్షాలను మరింత బలహీనపరిచింది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో తన విజయోత్సవ ప్రసంగంలో, మోడీ మరోసారి కట్టా సర్కార్ గురించి ప్రస్తావిస్తూ, అది మళ్లీ ఎప్పటికీ అధికారంలోకి రాదని అన్నారు. ఆ తర్వాత ఆయన తన దృష్టిని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నాయకురాలు మరియు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వైపు మళ్లించి, రాష్ట్రంలో జంగిల్ రాజ్‌కు బీజేపీ ముగింపు పలుకుతుందని అన్నారు. బీహార్ విజయం పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం మరియు పుదుచ్చేరిలలో పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరిచిందని మోడీ అన్నారు, ఈ రాష్ట్రాలన్నింటికీ వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి.

### గమ్‌చాను ఊపుతూ రంగంలో మోడీ



బీహార్‌లోని తన ర్యాలీలలో, మోడీ సాంప్రదాయ పత్తి వస్త్రమైన గమ్‌చాను ఊపుతూ, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ)పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ మరియు ఆ తర్వాత ఆయన భార్య రబ్రీ దేవి హయాంలో ఉన్న శాంతిభద్రతల పరిస్థితిని సూచించే జంగిల్ రాజ్ అనే పదాన్ని ప్రజలకు గుర్తు చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వంపై తన దాడిలో ఢిల్లీలో ఆప్దా అనే పదాన్ని ఉపయోగించిన మోడీ, బీహార్‌లో ఆర్జేడీని లక్ష్యంగా చేసుకోవడానికి కట్టా సర్కార్ అనే పదాన్ని ఉపయోగించారు. దేశవాళీ ఆయుధమైన కట్టా, లాలూ కుమారుడు తేజస్వి యాదవ్ నేతృత్వంలోని మహాకూటమిని ఎదుర్కోవడానికి బీజేపీకి ఒక నినాదంగా మారింది.

### ముస్లింల భయాలను తొలగించడానికి ప్రయత్నం

లోక్‌సభ ఎన్నికలలో ఎదురైన ఎదురుదెబ్బ, బీజేపీని మిత్రపక్షాలపై ఆధారపడేలా చేయడంతో, మోడీ ప్రభుత్వానికి విధాన నిర్ణయాలు మరియు చట్టాల ఆమోదంపై ఇకపై నిరాటంకమైన ఆధిపత్యం ఉండదనే ఊహాగానాలకు దారితీసింది. బీజేపీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ మెజారిటీకి కొరత ఎదుర్కోకపోవడంతో, సంకీర్ణ రాజకీయాల డైనమిక్స్‌కు కొత్త అయిన మోడీ, తమ లౌకిక విశ్వసనీయత గురించి ఆందోళన చెందే టీడీపీ మరియు జేడీ(యూ) వంటి మిత్రపక్షాల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవలసి వస్తుందని అంచనా వేశారు. అయితే, ప్రభుత్వం తన సైద్ధాంతిక ఎజెండాకే కట్టుబడి ఉంది. ముస్లింలు సమాజం కోసం చేసే ధార్మిక లేదా మతపరమైన విరాళాలైన వక్ఫ్ ఆస్తుల పరిపాలనలో మార్పులు తెచ్చే వక్ఫ్ (సవరణ) బిల్లు ఆమోదంలో ఎన్‌డిఎలోని అంతర్గత రాజకీయ ప్రతిఘటనను నివారించగలిగింది. ఈ సవరణ ముస్లింలను అణగదొక్కి, వారి ఆస్తి హక్కులను హరించిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

**టార్గెట్ మమత :** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలకు ముందు ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉంది. అక్కడ వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్‌కు తన ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో యూ-టర్న్ తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బెనర్జీ, ఏ మతపరమైన ప్రదేశాన్ని ఎవరూ తాకడానికి తాను అనుమతించనని చెబుతూ ముస్లింల భయాలను తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు.

మూడు పర్యాయాలు బెనర్జీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్, బీజేపీకి తదుపరి పెద్ద రాజకీయ పరీక్ష. బీహార్ విజయంపై ఉత్సాహంతో ఉన్న ఆ పార్టీ ఎంపీలు పార్లమెంటులో ఇప్పటికే టీఎంసీపై విమర్శల దాడి మొదలుపెట్టి, పశ్చిమ బెంగాల్ తరువాత అని అంటున్నారు.

2026లో బీజేపీ మరింత కఠినమైన ఎన్నికల సవాళ్లను ఎదుర్కోబోతోంది. అస్సాం మినహా, వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న ఏ రాష్ట్రంలోనూ అది అధికారంలో లేదు. విజయాల సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, ఆ పార్టీ ఇప్పటికే తదుపరి యుద్ధభూమి కోసం ఎన్నికల మోడ్‌లోకి ప్రవేశించింది.

### 2025 ఫిబ్రవరిలో ఢిల్లీ పీఠం



శీతాకాలం ముగిసే సమయానికి, బీజేపీ మళ్లీ సంచలనం సృష్టించింది. అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పదేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకుని, 27 ఏళ్ల విరామం తర్వాత 70 అసెంబ్లీ స్థానాలకు గాను 47 స్థానాలను గెలుచుకుని ఢిల్లీలో అధికారాన్ని కైవసం చేసుకుంది. బీజేపీ ఢిల్లీ ప్రచారానికి నాయకత్వం వహించిన మోడీ, ఆప్ పార్టీ పేరును ఆపద అని చమత్కరించారు, ఈ పదం ప్రజల మనసులను ఆకట్టుకుంది. అలాగే కేజ్రీవాల్‌ను ఫర్జీవాల్ (మోసగాడు) అని సంబోధిస్తూ, అతను అవినీతిపరుడని ఆరోపించారు. ఎన్నికలకు ముందు, బీజేపీ ఆప్ పార్టీని దాని సొంత ఆటలోనే ఎదుర్కోవడానికి ఉచిత పథకాలను ప్రకటించింది, కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకుంది, రాబోయే ఐదేళ్లలో కాలుష్యాన్ని తగ్గించి యమునా నదిని శుభ్రపరుస్తామని హామీ ఇచ్చింది. 2020 అసెంబ్లీ ఎన్నికలలో మహిళల ఓట్లలో దాదాపు 60 శాతం వాటాను కైవసం చేసుకున్న ఆప్ నుండి ఓటు బ్యాంకును దూరం చేయడానికి, పేద మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తామని వాగ్దానం చేస్తూ వారిని ఆకట్టుకుంది. ఈ సంవత్సరం ఢిల్లీలో మహిళల ఓటింగ్ శాతం 60.92 శాతంగా ఉంది, ఇది పురుషుల ఓటింగ్ శాతం 60.21 శాతాన్ని అధిగమించింది. 70 స్థానాలలో 41 స్థానాలలో మహిళా ఓటర్ల పోలింగ్ శాతం పెరిగింది. ముఖ్యమంత్రులను ఎంపిక చేసేటప్పుడు కుల, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న బీజేపీ, ఢిల్లీలో తొలిసారిగా ఎన్నికైన శాసనసభ్యురాలు రేఖా గుప్తాను ఎంపిక చేసింది, ఆమె మోడీ హయాంలో పార్టీ నుండి మొదటి మహిళా ముఖ్యమంత్రి అయ్యారు.

### నితీష్ పట్టు పదిలం



రాష్ట్రంలో మార్పుకు ప్రతీకగా భావించే నితీష్ కుమార్, తాను పోషించిన నియోజకవర్గాలపై తన పట్టును సుస్థిరం చేసుకున్నారు అత్యంత వెనుకబడిన తరగతులు , ఇవి 112 కులాల సమ్మేళనం, రాష్ట్ర జనాభాలో 36 శాతంగా ఉన్నారు; మహాదళితులు; మరియు మహిళలు. మహిళా మద్దతుదారులను మరింతగా ఏకీకృతం చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్‌లో బీహార్‌లోని 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 10,000 చొప్పున బదిలీ చేసింది, ఇది మహిళా స్వయం సహాయక బృందాల (లు) సభ్యులకు విత్తన నిధిగా అందించబడింది. ఈ ప్రారంభ గ్రాంట్ తర్వాత, మహిళలు తమ వ్యాపారాల విజయం ఆధారంగా అదనంగా రూ. 2 లక్షల సహాయానికి అర్హులు. ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు, ప్రధానమంత్రి నితీష్ కుమార్ మరియు తనను తాను బీహార్ మహిళలకు ఇద్దరు సోదరులుగా అభివర్ణించారు. నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా రెండోసారి అధికారంలోకి వచ్చిన 2010 నుండి మహిళల ఓటింగ్ శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉంది. ఈ ఎన్నికలలో, రాష్ట్రంలో మహిళల ఓటింగ్ శాతం ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా దాదాపు 72 శాతంగా నమోదైంది, ఇది పురుషుల కంటే 9 శాతం ఎక్కువ.

# వైభవ్‌కు బాల్ పురస్కారం




యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీని శుక్రవారం రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్తో సత్కరించారు. ఈ 14 ఏళ్ల యువకుడు ఇటీవల కాలంలో తన అద్భుతమైన ప్రదర్శనలతో క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్నాడు. క్రీడ, ధైర్యం, ఆవిష్కరణ, సామాజిక శాస్త్రం, సేవ మరియు సంస్కృతితో సహా వివిధ రంగాలలో సాధించిన విజయాలకు గాను, 5 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇచ్చే భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారంతో ఈ 14 ఏళ్ల బాడిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతనితో పాటు మరో 19 మంది యువకులను కూడా సత్కరించారు, వారి విజయాలను ఈ వేడుకలో కొనియాడారు. రాష్ట్రపతి భవన్లో జరిగిన ఈ వేడుకకు హాజరుకావడం వల్ల అతను మణిపూర్తో జరిగిన మ్యాచ్కు దూరమయ్యాడు. తొలి మ్యాచ్లో అరుణాచల్ ప్రదేశ్పై కీలకమైన 190 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన తర్వాత ఈ యువ ఆటగాడు ఈ మ్యాచ్కు దూరమయ్యాడు. నిమీ విజయా దేశం మొత్తానికి స్ఫూర్తినిస్తాయి. ఈ రోజు సత్కరించబడిన ప్రతి బిడ్డ కూడా సమానంగా ముఖ్యమైనవారు మరియు విైనవారు. ఇలాంటి ప్రతిభావంతులైన పిల్లల వల్లే భారతదేశం ప్రపంచ వేదికపై నిరంతరం ప్రకాశిస్తూనే ఉంది,c అని ఆమె అన్నారు. ప్రతి అవార్డు గ్రహీత తమ తమ రంగాలలో విశేష కృషి చేశారని, వారి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యుల నిరంతర మద్దతుకు ఆమె కృతజ్ఞత తెలిపారు. వచ్చే ఏడాది జింబాబ్వేలో జరగనున్న అండర్-19 ప్రపంచ కప్ షెడ్యూల్ను పరిగణనలోకి తీసుకుంటే, ఈ యువ భారత ఓపెనర్ విజయ్ హజారే ట్రోఫీలోని మిగిలిన మ్యాచ్లకు దూరమయ్యే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జనవరి 15న ప్రారంభం కానున్న ప్రపంచ కప్ కోసం భారత అండర్-19 జట్టు సన్నద్ధమవుతున్నందున, అతను జట్టుతో కలిసి జింబాబ్వేకు వెళ్లే అవకాశం ఉంది. ఈ వారం ప్రారంభంలో, సూర్యవంశీ అరుణాచల్ ప్రదేశ్పై 84 బంతుల్లో 16 ఫోర్లు, 15 సిక్సర్ల సహాయంతో 190 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగు చేయడంలో అతను బీహార్ జట్టుకు కీలక పాత్ర పోషించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్మన్ కేవలం 36 బంతుల్లోనే వచ్చే ఏడాది జింబాబ్వేలో జరగనున్న అండర్-19 ప్రపంచ కప్ షెడ్యూల్ను పరిగణనలోకి తీసుకుంటే, ఈ యువ భారత ఓపెనర్ విజయ్ హజారే ట్రోఫీలోని మిగిలిన మ్యాచ్లకు దూరమయ్యే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జనవరి 15న ప్రారంభం కానున్న ప్రపంచ కప్ కోసం భారత అండర్-19 జట్టు సన్నద్ధమవుతున్నందున, అతను జట్టుతో కలిసి జింబాబ్వేకు వెళ్లే అవకాశం ఉంది. ఈ వారం ప్రారంభంలో, సూర్యవంశీ అరుణాచల్ ప్రదేశ్పై తన సెంచరీని పూర్తి చేసి, లిస్ట్ ఏ క్రికెట్లో అతి పిన్న వయస్కుడైన సెంచరీ సాధించిన ఆటగాడిగా నిలిచాడు.



# కోహ్లి- రోహిత్ విరుద్ధ ఫలితాలు



భారత క్రికెట్లోని ఇద్దరు దిగ్గజా, విరాట్ కోహ్లి మరియు రోహిత్ శర్మ, శతకా సాధించి విజయ్ హజారే ట్రోఫీలో తమ ప్రచారాన్ని అద్భుతంగా ప్రారంభించారు. పదేళ్లకు పైగా విరామం తర్వాత ఈ ఇద్దరూ ఈ టోర్నమెంట్కు తిరిగి రావడం దీనిని మరింత ప్రత్యేకంగా మార్చింది. అయితే, డిసెంబర్ 26, శుక్రవారం నాడు వారిద్దరికీ భిన్నమైన ఫలితా ఎదురయ్యాయి, ఒకరు గోల్డెన్ డక్గా వెనుదిరిగితే, మరొకరు అర్ధ సెంచరీ సాధించాడు. రోహిత్ శర్మ పరుగుల ఖాతా తెరవకుండానే అవుటయ్యాడు ముంబై జట్టు ఉత్తరాఖండ్తో తలపడింది, టాస్ గెలిచిన ఉత్తరాఖండ్ బౌలింగ్ ఎంచుకుంది. ముంబైని మొదట బ్యాటింగ్ చేయమని ఆహ్వానించారు, ఇన్నింగ్స్ ప్రారంభించిన మాజీ భారత కెప్టెన్ నుండి మరో అద్భుతమైన ఇన్నింగ్స్ను ప్రేక్షకు ఆశించారు. అయితే, బౌన్సర్ను పుల్ చేసే ప్రయత్నంలో విఫలమైన రోహిత్ను దేవేంద్ర సింగ్ బోరా పెవిలియన్కు పంపాడు. అంతకుముందు, సిక్కింపై రోహిత్ 94 బంతుల్లో 18 ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో 155 పరుగు చేశాడు, ఇది జట్టు సులభంగా లక్ష్యాన్ని ఛేదించడానికి సహాయపడింది. విజయ్ హజారే ట్రోఫీలోని మొదటి రెండు మ్యాచ్ల కోసం రోహిత్ ముంబై జట్టులో ఎంపికయ్యాడు మరియు ఇప్పటివరకు జట్టు తరపున రెండు మ్యాచ్లు ఆడాడు. ఇప్పుడు, మిగిలిన మ్యాచ్లకు రోహిత్ను ఎంపిక చేస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. విరాట్ కోహ్లి 77 పరుగు చేశాడు ఢిల్లీ జట్టు గుజరాత్తో తలపడింది, టాస్ గెలిచిన గుజరాత్ ఢిల్లీని బ్యాటింగ్ చేయమని ఆహ్వానించింది. మూడవ స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన కోహ్లి, క్రీజులో ఉన్నంత సేపు 61 బంతుల్లో 77 పరుగు చేశాడు. 37 ఏళ్ల ఈ ఆటగాడు క్రీజులో ఉన్నప్పుడు 13 ఫోర్లు మరియు ఒక సిక్స్ కొట్టాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేలతో సహా తన చివరి ఐదు మ్యాచ్లలో 50కి పైగా స్కోర్లు సాధించడంతో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ తన పాత ఫామ్ను తిరిగి పొందినట్లు కనిపిస్తున్నాడు. జనవరి 11 నుండి ప్రారంభం కానున్న న్యూజిలాండ్తో మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో కోహ్లి తదుపరి భారత జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు. క్రికెట్ వర్గాలలో ఈ ఇద్దరు భారత స్టార్ ఆటగాళ్ల భవిష్యత్తు గురించి మరియు వారు 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతారా లేదా అనే దానిపై చాలా చర్చ జరిగింది. అయితే, వారిద్దరూ దక్షిణాఫ్రికా సిరీస్లో మరియు ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలో తమ ప్రదర్శనలతో విమర్శకుల నోళ్లు మూయించారు.

# బాలాజీపై రాజ్‌పాల్ ఆశ



అనుభవజ్ఞుడైన శ్రీరామ్బాలాజీ భారత టెన్నిస్లో కీలక ఆటగాడని, తదుపరి డేవిస్కప్పోట్టి కోసం అతని పేరును తప్పకుండా పరిశీలిస్తామని భారత కెప్టెన్ రోహిత్రాజ్పాల్తెలిపాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7, 8 తేదీల్లో జరిగే డేవిస్కప్క్వాలిఫయర్స్లో నెదర్లాండ్స్తో తలపడే భారత జట్టుకు డబుల్స్స్పెషలిస్ట్ప్లేయర్బాలాజీ పక్కన బెట్టారు. దీనిపై రాజ్పాల్స్పందిస్తూ మేలైన కాంబినేషన్లో భాగంగానే అతన్ని పక్కన బెట్టాల్సి వచ్చిందని అన్నాడు.

బాలాజీ జట్టు అవసరాల కోసం గతంలో సింగిల్స్కూడా ఆడాడని కెప్టెన్గుర్తు చేశాడు. సీనియర్డబుల్స్ఆటగాడిని తప్పకుండా తదుపరి డేవిస్కప్మ్యాచ్ల కోసం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ాడబుల్స్లో మంచి కాంబినేషన్కోసం అన్వేషించాం. ఇందులో భాగంగాాడ్యూస్- కోర్ట్ప్లేయర్అయితే బాగుంటుందనిపించింది.

యూకీ బాంబ్రీాఆడ్- కోర్ట్ప్లేయర్అందుకే హైదరాబాదీ ఆటగాడు రిత్విక్చౌదరిబొల్లిపల్లిని ాడ్యూస్- కోర్ట్ప్లేయర్గా భావించి యూకీకి జతగా ఎంపిక చేశాం అని రాజ్పాల్వివరణ ఇచ్చాడు. డ్యూస్- కోర్ట్అంటే ఆట మొదలయ్యే కోర్టుకుడివైపున ఉండేది. ఆడ్- కోర్ట్అంటే అడ్వాంటేజ్ఎడమ వైపున ఉంటుంది.

**ఆర్యన్షా అవుట్**

భారత డేవిస్కప్జట్టులో రిజర్వ్ప్లేయర్గా ఎంపికైన ఆర్యన్షాను తొలగించినట్లు ఆలిండియా టెన్నిస్సంఘం (ఐటా) స్పష్టం చేసింది. ానెదర్లాండ్స్తో జరిగే డేవిస్పోరుకు అందుబాటులో ఉంటానని ఆర్యన్చెప్పడంతోనే అతని రిజర్వ్ఆటగాడిగా తీసుకున్నాం. కానీ జట్టును ప్రకటించాక తాను ఆ సమయంలో అందుబాటులో ఉండలేనంటూ ఐటాకు లేఖ రాశాడు.

ఇది ఏమాత్రం ఆమోద యోగ్యం కానేకాదు్ణ అని ఐటా ఉన్నతాధికారి ఒకరు ఆర్యన్వ్యవహారశైలిని తప్పుబట్టారు. సింగిల్స్లో 403 ర్యాంకర్ఆర్యన్షా భారత నంబర్వన్సుమిత్నగాల్(277 ర్యాంకు) తర్వాత మేటి ర్యాంక్ప్లేయర్. అయితే అతని కన్నా తక్కువ ర్యాంకుల్లో ఉన్న కరణ్(471), దక్షిణేశ్వర్సురేశ్(524) ప్రధాన జట్టుకు ఎంపిక చేసిన తనను మాత్రం రిజర్వ్గా ఉంచడంతో తప్పుకున్నాడు. లీడర్బోర్డులో చివరి స్థానంలో రోజును ప్రారంభించిన కైట్స్ జట్టు, ఫాల్కన్స్ను 24-19 తేడాతో ఓడించి సంచలనాత్మక పునరాగమనం చేసి, 58 పాయింట్లతో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్స్లో వారితో తలపడనున్న ాూూ ఈగల్స్ జట్టు, ఎదీ రియల్టీ హాక్స్ను 22-12 తేడాతో ఓడించి 65 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. భారతదేశపు గ్రాండ్స్లామ్ ఛాంపియన్ రోహన్ బోపన్న కూడా తన సొంత గడ్డపై భావోద్వేగ వీడ్కో పలికాడు. ఫాల్కన్స్ జట్టు తరపున ఆడుతూ, అతను మెద్వెదేవ్తో కలిసి నిక్ కిర్గియోస్ మరియు సురేష్లకు వ్యతిరేకంగా ఒక హై-ప్రొఫైల్ పురుషుల డబుల్స్ పోరులో తలపడ్డాడు. ఉత్కంఠభరితమైన పోరులో, మెద్వెదేవ్ మరియు బోపన్న 7-6 తేడాతో విజయం సాధించారు. భారతదేశంలో తన తొలి సీజన్లో, వరల్డ్ టెన్నిస్ లీగ్ ఈ క్రీడలోని కొంతమంది గొప్ప దిగ్గజాలను బెంగళూరుకు తీసుకువచ్చింది. అయితే, బెంగళూరులోని ఎస్.ఎం. కృష్ణ స్టేడియంలో జరిగిన పోటీల మూడవ రోజున సుమిత్ నాగల్, శ్రీవల్లి భామిడిపాటి మరియు దక్షిణేశ్వర్ సురేష్ వంటి భారతీయ ఆటగాళ్లు అందరి దృష్టిని ఆకర్షించారు. టెన్నిస్ పవర్ కపుల్, గాయెల్ మోన్ఫిల్స్ మరియు ఎలినా స్విటోలినా, శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే, ఈసారి, మిక్స్డ్ డబుల్స్ పోటీలో మోన్ఫిల్స్ మరియు స్విటోలినా కోర్టుకు ఇరువైపులా నిలబడ్డారు. ఆసక్తికరమైన పోరులో, హాక్స్ తరపున ఆడుతున్న స్విటోలినా మరియు యూకీ భాంబ్రి, మోన్ఫిల్స్-శ్రీవల్లి జోడీని 6-4 తేడాతో ఓడించారు. కానీ భారతదేశపు అగ్రశ్రేణి సింగిల్స్ ఆటగాడు నాగల్, పురుషుల సింగిల్స్లో ఆధిపత్య ప్రదర్శనతో హాక్స్ జట్టును నిరించాడు. 28 ఏళ్ల అతను మాజీ వింబుల్డన్ ఫైనలిస్ట్ డెనిస్ షపోవలోవ్పై దూకుడుగా ఆడి, 6-1 తేడాతో గెలిచి తన జట్టుకు ఊపునిచ్చాడు. మొదటి రెండు రోజు శ్రీవల్లి డగౌట్ నుండి తన జట్టును ఉత్సాహపరిచింది, కానీ మూడవ రోజున ఆమె సునాయాసంగా వెగులోకి వచ్చింది. మిక్స్డ్ డబుల్స్లో సమర్థవంతమైన ప్రదర్శన తర్వాత, 24 ఏళ్ల శ్రీవల్లి, రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతున్న టీనేజ్ సంచలనం మాయాతో తలపడింది. శ్రీవల్లి త్వరగా తన లయను కనుగొని, తన పదునైన షాట్లతో బెంగళూరు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది, 16 ఏళ్ల మాయాను 6-2 తేడాతో ఓడించింది. ఆ తర్వాత శ్రీవల్లి, పౌలా బడోసాతో జతకట్టి స్విటోలినా-మాయా జోడీని 6-3 తేడాతో ఓడించింది. మ్యాచ్ తర్వాత, బడోసా తన యువ భాగస్వామిని ప్రశంసలతో ముంచెత్తింది. cభారతదేశం, మీకు ఇక్కడ భవిష్యత్ స్టార్ ఉన్నారు,c అని ఈ సంవత్సరం ఆస్ట్రేలియన్ ఓపెన్లో సెమీ-ఫైనలిస్ట్ అయిన బడోసా ప్రేక్షకులను ఉద్దేశించి అన్నారు. cఆమె ఈ రోజు జట్టును నడిపించింది. నేను ఆమెతో కలిసి ఆడిన మొదటి రోజు నుండి, ఆమె సర్వ్ మరియు దూకుడు ఆటతో నేను ఆకట్టుకున్నాను.cఈ రోజు రెండవ మ్యాచ్లో, మార్తా కోస్ట్యుక్ కైట్స్కు విజయవంతమైన ఆరంభాన్ని ఇచ్చింది, ఆమె మాగ్డా లినెట్ను 6-4 తేడాతో ఓడించింది. శుక్రవారం జరిగిన నాగు సెట్లలో మూడింటిని కైట్స్ గెచుకుని ఫాల్కన్స్ మరియు హాక్స్ను ఓడించి ఫైనల్లో స్థానం సంపాదించింది అనేది ఒక ప్రత్యేకమైన మిశ్రమ-జట్టు టెన్నిస్ టోర్నమెంట్, ఇది ప్రత్యేకమైన వేగవంతమైన ఫార్మాట్లో అగ్రశ్రేణి భారతీయ మరియు అంతర్జాతీయ ఆటగాళ్లను ఒకచోట చేర్చింది. రౌండ్-రాబిన్ దశలో, ప్రతి జట్టు నాగు సెట్ మ్యాచ్లలో ఒకదానితో ఒకటి తలపడిన తర్వాత, ఈగల్స్ మరియు ఆసీస్ మావెరిక్స్ కైట్స్ యొక్క చివరి ఎన్కౌంటర్ను ఏర్పాటు చేసింది.

# క్రికెట్ మైదానంలో వేద పండితుడు



భీమవరం: వారు వేదాలలో నిష్ణాతు, నిత్యం పూజ, హోమా, మతపరమైన ఆచారా నిర్వహిస్తూ భక్తులకు మార్గనిర్దేశం చేస్తారు. కానీ వారు క్రికెట్ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, నిర్భయమైన బ్యాట్స్మన్లుగా, పదునైన బౌలర్లుగా మారిపోతారు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మల మాదిరిగా పరుగు సాధిస్తూ, జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యాల లాగా వేగంతో, కచ్చితత్వంతో వికెట్లు తీస్తూ, ఈ వేద పండితు సంప్రదాయం మరియు క్రీడ రెండూ కలిసి సాగగలవని నిరూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు తమిళనాడుకు చెందిన పూజారు, అర్చకు, వేద పండితు ఇక్కడ గన్నబత్తుల స్పోర్ట్స్ గ్రౌండ్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ లీగ్ మూడవ సీజన్లో తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. వారి ఉత్సాహభరితమైన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, అనేక జట్లు ట్రోఫీలను గెచుకోవడానికి కూడా సహాయపడ్డాయి. వేదాల నుండి విజయాల వరకు పార్వతీపురం మన్యం జట్టు కెప్టెన్ ఆర్. వెంకటసాయికుమార్ ప్రయాణం స్ఫూర్తిదాయకం. cనేను ఇప్పటికే 60 క్రికెట్ మ్యాచ్లు ఆడాను. కెప్టెన్గా నాగు కప్పు గెచుకున్నాను,c అని ఆయన చెప్పారు. బహుముఖ క్రీడా ప్రతిభ ఉన్న ఆయన, సుమారు 50 జోనల్ స్థాయి వాలీబాల్ మ్యాచ్లు కూడా ఆడి ఒక అంతర్జాతీయ స్థాయి కప్పును గెచుకున్నారు. బీఎస్సీ పూర్తి చేసిన తర్వాత, ఆయన వేద అధ్యయనాలలో ప్రతిష్ఠ కల్పను అభ్యసించారు. cప్రస్తుతం నేను ఏడు గ్రామాలలో పూజారిగా సేవ చేస్తున్నాను,c అని ఆయన చమత్కరించారు. సచిన్ టెండూల్కర్ స్ఫూర్తితో హైదరాబాద్కు చెందిన నౌదూరు సుబ్రహ్మణ్య శర్మ తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వేదాలలో స్మార్త ఎంఏ పూర్తి చేశారు. cనేను సచిన్ టెండూల్కర్కు పెద్ద అభిమానిని. అలానే నాకు క్రికెట్పై ఆసక్తి మొదలైంది,c అని ఆయన చెప్పారు. 10 టోర్నమెంట్లు, సుమారు 40 మ్యాచ్లు ఆడిన ఆయన, నాగు కప్పు గెచుకుని ఆల్-రౌండర్గా గుర్తింపు పొందారు. cఅంతర్జాతీయ క్రీడాకారుడిగా గుర్తింపు పొందడమే నా లక్ష్యం,c అని ఆయన అన్నారు. క్రికెట్ నా ప్రాణంతో సమానంహైదరాబాద్ జట్టు కెప్టెన్ ముక్కరాల సిద్ధార్థ శర్మ భక్తిని, క్రీడలను సమానమైన అభిరుచితో సమతుల్యం చేస్తారు. cక్రికెట్ నా ప్రాణంతో సమానం,c అని ఆయన అన్నారు. స్మార్త పండితుడైన సిద్ధార్థ, సీతారామ కళ్యాణం మరియు వివిధ హోమా నిర్వహించడానికి అమెరికా మరియు యునైటెడ్ కింగ్డమ్లకు వెళ్తుంటారు. ఆయన 12 టోర్నమెంట్లలో పాల్గొని నాగు కప్పు గెచుకున్నారు. cఅధిక మాసం మరియు ఇతర అశుభ సమయాలలో పూజారులకు సాధారణంగా ఖాళీ సమయం ఉంటుంది. ఆ సమయాన్ని మేము క్రికెట్ ఆడటానికి ఉపయోగించుకుంటాము మరియు ఈ క్రీడలో గుర్తింపు పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నాము,c అని ఆయన వివరించారు. బ్యాటింగ్పై ప్రేమహైదరాబాద్లోని నాగ్కో చెందిన గంగాధర గౌతమ కుమార్ శర్మ అవధాని కృష్ణ యజుర్వేదాన్ని పూర్తి చేసి, ప్రస్తుతం ఎల్ఎల్బి చదువుతున్నారు. cనా ఆసక్తితో ఖాళీ సమయంలో క్రికెట్ నేర్చుకున్నాను,c అని ఆయన చెప్పారు. సుమారు 40 మ్యాచ్లు మరియు మూడు టోర్నమెంట్లు ఆడిన ఆయన, రెండు కప్పు గెచుకున్నారు. cనాకు బ్యాటింగ్ అంటే చాలా ఇష్టం,c అని ఆయన చమత్కరించారు. ఈ పండిత-క్రికెటర్లు మూస పద్ధతులను తిరగరాస్తూ, ఆధ్యాత్మిక విద్యపై అంకితభావం క్రీడలలో నైపుణ్యంతో పాటుగా కొనసాగగలదని నిరూపిస్తున్నారు. పవిత్ర గ్రంథాల నుండి క్రికెట్ మైదానం వరకు వారి ప్రయాణం యువ తరానికి ఒక ప్రత్యేకమైన మరియు స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా స్తుంది.

# ముంబై సిటీపై సిఎఫ్‌జి నిష్క్రమణ



ఐఎస్ఎల్ భవిష్యత్తుపై అనిశ్చితి నేపథ్యంలో, క్లబ్లో మెజారిటీ వాటాను కలిగి ఉన్న సిటీ ఫుట్బాల్ గ్రూప్ తన మొత్తం వాటాను ఇండియన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీ వ్యవస్థాపక భాగస్వాములకు అప్పగించినట్లు ముంబై సిటీ ఎఫ్సి శుక్రవారం ధృవీకరించింది. ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ దిగ్గజా మాంచెస్టర్ సిటీతో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక అగ్ర క్లబ్లను సిటీ ఫుట్బాల్ గ్రూప్ కలిగి ఉంది. ముంబైకి చెందిన ఐఎస్-ఎల్ జట్టు పూర్తి యాజమాన్యం ఇప్పుడు వ్యవస్థాపక భాగస్వాములైన బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ మరియు వ్యాపారవేత్త బిమల్ పరేఖ్లకు తిరిగి వస్తుంది. cముంబై సిటీ ఎఫ్సి (ది క్లబ్) సిటీ ఫుట్బాల్ గ్రూప్ లిమిటెడ్ (సిఎఫ్జి) క్లబ్లో తన వాటాను విక్రయించిందని నిర్ధారించగలదు. వ్యవస్థాపక యజమాను సంస్థ యొక్క పూర్తి నియంత్రణను ముందుకు తీసుకుంటారుc అని క్లబ్ తన సోషల్ మీడియా హ్యాండిల్స్లో ఒక ప్రకటనలో తెలిపింది. 2019 నుండి, సిఎఫ్జి మరియు ముంబై సిటీ ఎఫ్సి కొత్త శిఖరాలకు చేరుకున్నాయి, రెండు ఐఎస్ఎల్ లీగ్ విన్నర్స్ షీల్డ్ మరియు రెండు ఐఎస్ఎల్ కప్ టైటిళ్లను గెచుకున్నాయి, క్లబ్ యొక్క ఫుట్బాల్ కార్యకలాపాలను బలోపేతం చేశాయి మరియు భారతదేశంలో ఆట వృద్ధికి అర్థవంతమైన సహకారాన్ని అందించాయి.c సిటీ ఫుట్బాల్ గ్రూప్ (సిఎఫ్జి) 2019లో ముంబై సిటీ సిఎఫ్జి లో 65 శాతం వాటాను కొనుగో చేసింది. ముంబై సిటీ ఎఫ్సి ఐఎస్ఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటి, నాగు టైటిళ్లను గెచుకుంది, ఇందులో రెండు లీగ్ విన్నర్స్ షీల్డ్ మరియు రెండు ఐఎస్ఎల్ కప్లు ఉన్నాయి. సమగ్ర వాణిజ్య సమీక్ష తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని మరియు ఐఎస్ఎల్ చుట్టూ ఉన్న కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా ఇది రూపొందించబడిందని సిఎఫ్జి తెలిపింది. cసమగ్ర వాణిజ్య సమీక్ష తర్వాత మరియు ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) భవిష్యత్తు చుట్టూ ఉన్న కొనసాగుతున్న అనిశ్చితి దృష్ట్యా సిఎఫ్జి ఈ నిర్ణయం తీసుకుంది.c ఈ చర్య సిఎఫ్జి యొక్క క్రమబద్ధమైన మరియు వ్యూహాత్మక విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది దీర్ఘకాలంలో అత్యంత గొప్ప ప్రభావాన్ని చూపగల రంగాలపైనే తన దృష్టి కేంద్రీకృతమై ఉండేలా చూస్తుంది,c అని అది పేర్కొంది.c సిఎఫ్జి తన విజయాల పట్ల గర్విస్తోంది మరియు ముంబై సిటీ సిఎఫ్జి కి సంబంధించిన ఆటగాళ్లు, కోచ్లు, సిబ్బంది, అభిమాను మరియు భాగస్వాములతో సహా ప్రతి ఒక్కరి నిబద్ధత మరియు అభిరుచికి హృదయపూర్వకంగా కృతజ్ఞత తెపుతోంది. రాబోయే సంవత్సరాల్లో భారతదేశంలో తన సంబంధాలను మరియు భాగస్వామ్యాలను కొనసాగించడానికి ఎదురుచూస్తోంది.

# ర్యాపిడ్ బ్లిట్జ్‌కు తెరలేవింపు



ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ ఛాంపియన్షిప్ పోటీలకు నేడు తెరలేవనుంది. తొలి మూడు రోజు ర్యాపిడ్విభాగం గేమ్లు... ఆ తర్వాత రెండు రోజు బ్లిట్జ్విభాగం గేమ్లు జరుగుతాయి. మహిళల ర్యాపిడ్వి భాగంలో భారత స్టార్, ఆంధ్రప్రదేశ్గ్రాండ్మాస్టర్కోనేరు హంపి డిఫెండింగ్ఛాంపియన్గా బరిలోకి దిగనుంది. 2019, 2024లలో ప్రపంచ ర్యాపిడ్ఛాంపియన్గా నిలిచిన హంపి మూడోసారి ఈ టైటిల్సాధించాలనే లక్ష్యంతో ఉంది. మహిళల విభాగంలో భారత్నుంచి హంపితోపాటు ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్ముఖ్, వైశాలి, వంతిక, పద్మిని రౌత్, సవితా శ్రీ, నందిత, నూతక్కి ప్రియాంక, ఇషా శర్మ, రక్షిత, పర్ణాలి, చర్వీ పోటీపడుతున్నారు. ఓపెన్విభాగంలో భారత్నుంచి ఇరిగేశి అర్జున్, గుకేశ్, ప్రజ్ఞానంద, పెంటేల హరికృష్ణతోపాటు మరో 25 మంది గ్రాండ్మాస్టర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఓపెన్ర్యాపిడ్విభాగంలో 13 రౌండ్లు... మహిళల ర్యాపిడ్విభాగంలో 11 రౌండ్లు నిర్వహిస్తారు. ఓపెన్బ్లిట్జ్విభాగంలో 19 రౌండ్లు... మహిళల బ్లిట్జ్విభాగంలో 15 రౌండ్లు ఉంటాయి. బ్లిట్జ్విభాగంలో నిర్ణీత రౌండ్లు ముగిశాక టాప్- 4లో నిలిచిన వారు సెమీఫైనల్కు అర్హత సాధిస్తారు. ర్యాపిడ్విభాగంలో మాత్రం అత్యధిక పాయింట్లు సాధించిన వారికి టైటిల్లభిస్తుంది. ఓపెన్, మహిళల ర్యాపిడ్, బ్లిట్జ్విభాగాల విజేతలకు 70 వేల యూరోల (రూ. 74 లక్ష) చొప్పున ప్రైజ్మనీ లభిస్తుంది.

సూర్య www.suryaa.com

# సినిమా

# భారీ గ్యాప్ తీసుకుంటున్న టాలీవుడ్ దర్శకులు

**సినిమా సినిమాకు గ్యాప్ పెంచేసుకుంటూపోతున్నారు టాలీవుడ్ స్టార్ డైరెక్టర్లు. గ్యాప్ వీళ్ళు తీసుకుంటున్నారా.. లేక సహజంగా గ్యాప్ వస్తుందా అన్న విషయాన్ని పక్కన పెడితే ప్రతీ ఒక్కరూ సంవత్సరాల తరబడి గ్యాప్‌ని అయితే మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. ఇక రాజమౌళి గురించి అయితే ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఒకే సినిమాని 3,4 సంవత్సరాలు తీయడం సర్వసాధారణం అయపోయింది. ఒక హీరోని 2,3 ఏళ్ళు బ్లాక్ చేయడం అంటే అది ఒక్క జక్కన్న వల్లే సాధ్యం. ఒక రకంగా చెప్పాలంటే సినిమాని ఏళ్ల తరబడి చెక్కడంలో దిట్ట అని చెప్పాలి. ఇక దర్శకుల విషయానికి వస్తే... వంశీ పైడిపల్లి 'ఎవడు' తర్వాత 'ఊపిరి'కి టూ ఇయర్స్ గ్యాప్ తీసుకున్న వంశీకి 'మహర్షి'ని దింపడానికి మూడేళ్లు పట్టింది. 'మహర్షి' నుండి 'వారిసు'కి ఏకంగా ఐదు ఏళ్ల గ్యాప్ తీసుకున్నాడు ఈ స్టార్ డైరెక్టర్. కరోనా టైం కాబట్టి.. ఈ గ్యాప్ వచ్చింది అనుకుంటే ఓకే.. 'వారిసు' తర్వాత నెక్స్‌ట్ ఏం మూవీ చేస్తున్నాడో..? ఎవరితో చేస్తున్నాడో క్లారిటీ లేదు. మొన్నా మధ్య సల్మాన్‌ను డీల్ చేస్తున్నాడని టాక్ వచ్చినప్పటికీ.. కాదన్నది మరో వాదన.**

**వివేక్ ఆత్రేయ :** 'అంటే సుందరానికి' మూవీతో నానికి సరైన హిట్ ఇవ్వలేకపోయానని కసిమీద వర్క్ చేసి 'సరిపోదా శనివారం'తో లెక్కలు సరిచేశాడు వివేక్ ఆత్రేయ. ఈ సినిమా వచ్చి ఏడాది దాటిపోయినా నెక్స్‌ట్ ఏ హీరోతో సినిమా చేయబోతున్నాడో క్లారిటీ లేదు. సూర్యకు కథ చెప్పి ఓకే చేయించుకున్నాడన్న టాక్ మాత్రం బయట చక్కర్లు కొడుతోంది. కోలీవుడ్‌లో స్ప్రెడ్ అయ్యింది కానీ.. ట్రాక్ ఎక్కేంత వరకు డౌటే.



**శౌర్యువ్ :** 'హాయ్ నాన్న'తో నానిని ఫ్యామిలీ ఆడియన్స్‌కు మరింత చేరువ చేసి సూపర్‌డూపర్ హిట్ కొట్టిన శౌర్యువ్ కూడా భారీ గ్యాపే తీసుకుంటున్నాడు. ఇప్పటి వరకు అతడి సెకండ్ ఫిల్మ్ ఏంటో అప్‌డేట్ లేదు. మళ్లీ తిరిగి నాని దగ్గరకే వచ్చినట్లు సమాచారం. అంటే మళ్లీ అలాంటి జానర్‌నే టచ్ చేస్తాడా లేక కొత్త జానర్‌తో సరికొత్తగా ఏమైనా చేస్తాడా అన్నది వేచి చూడాలి.

**కొరటాల శివ :** ఈ సినిమాతో జూనియర్ ఎన్టీఆర్ సోలో హీరోగా రూ. 500 కోట్లు టేస్ట్ చేశాడు కొరటాల. 'దేవర2' ఉంటుందని ఎనౌన్స్ చేశారు కూడా. కానీ తారక్ కమిట్మెంట్స్, లైనప్ వల్ల సినిమా ఉందో లేదో కూడా చెప్పలేని పరిస్థితి. అంతేకాక సినిమా కూడా అనుకున్న రేంజ్‌లో హిట్ కాలేదు. ఉందని కొన్ని సార్లు.. లేదు షెడ్డుకు వెళ్లిందని ఇంకొన్ని సార్లు న్యూస్ స్ప్రెడ్ కావడంతో కొరటాల మళ్లీ మెగాఫోన్ ఎప్పుడు పడతాడా అని చూస్తున్నారు ఆడియన్స్.

**ప్రశాంత్ వర్మ :** 'హనుమాన్'తో తాను కూడా ఊహించని బ్లాక్ బస్టర్ నమోదు చేశాడు ప్రశాంత్ వర్మ. 'జై హనుమాన్' ప్రకటించి సుమారు రెండేళ్లు కావొస్తుంది. కానీ ఇప్పటి వరకు సెట్స్ పైకి వెళ్లిన దాఖలాలు లేవు. రిషబ్ 'కాంతార2'తో బిజీగా ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని సమాచా రం. దీని కోసమే అధీర, మహాకాళి బాధ్యతలు మరొకరికి అప్పగించాడు ప్రశాంత్. తన డైరెక్షన్‌లో మోక్షజ్ఞ, రణవీర్ ని నివ వాలనుకు ంటే ఏమయ్యాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. మోక్షజ్ఞ పెద్దగా ఇంట్రస్ట్ చూపించడం లేదు. ఒక రణవీర్ విషయానికి వస్తే వీరిద్దరి మధ్య క్రియేటివ్ విషయంలో కాస్త తేడాలు రావడంతో కొంత వెనక్కు వెళ్ళవలసి వచ్చింది.







**నాగ్ అశ్విన్ :** 'కల్కి2'కి లీడ్ ఇచ్చి కల్కిని ఇన్ కంప్లీట్ చేశాడు నాగ్ అశ్విన్. కానీ 'కల్కి2' కోసం స్టోరీని రెడీ చేసినా కూడా డేట్స్ కేటాయించలేకపోతున్నాడు డార్లింగ్. 'రాజా సాబ్' పోస్ట్ పోన్, 'ఫౌజీ' షూటింగ్.. ఇప్పుడే మొదలైన 'స్పిరిట్'.. 'కల్కి2' కన్నా ముందుగా వెయిట్ చేస్తున్న 'సలార్' సీక్వెల్ డార్లింగ్ లైనప్‌లో ఉన్నాయి. వీటన్నింటి మధ్యలో నాగ్ అశ్విన్ కి ప్రభాస్ ఎప్పుడు టైం ఇస్తాడో తెలియని పరిస్థితి. దీంతో మెగాఫోన్ పట్టేందుకు నాగ్ అశ్విన్ కి గ్యాప్ వచ్చేట్లుగానే కనిపిస్తోంది.




**సాయి రాజేష్ :** ఇక 'బేబి'తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సాయి రాజేష్ కూడా మళ్లీ కెమెరా టచ్ చేయలేదు. బేబిని హిందీలో రీమేక్ చేద్దామని అనుకుంటే.. హీరో పేచీ పెట్టుకోవడంతో ఆగింది. మరి ఈ దర్శకులంతా ఇలా ప్రేక్షకులని వెయిట్ చెయిస్తారా లేక చెక.. చెకా.. సినిమాలను చేసుకుంటూ పోతారా అన్నది వేచి చూడాలి.



# 2025 బాలీవుడ్ బాక్సాఫీస్‌ను రూల్ చేసిన భామలు

**బాలీవుడ్ హీరోయిన్లు చాలా మంది ఈ ఏడాది బాక్సాఫీస్ బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అయితే కొంత మంది మాత్రమే బాక్సాఫీస్ ను రూల్ చేశారు. వాళ్ళు ఎవరెవరంటే... బాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్లు చాలా మంది ఉన్నారు. ఈ ఏడాది బాక్సాఫీస్ బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అయితే కొంత మంది మాత్రమే స్టార్టింగ్ టు ఎండింగ్... బాక్సాఫీస్ రూల్ చేశారు. రొమాన్స్, డ్రామా, కామెడీ... ఏదైనా ఈ హీరోయిన్లు ప్రతి పాత్రలోనూ తమదైన ముద్ర వేశారు.**



**రష్మిక మందన్న:** ఈ ఏడాది రష్మిక మందన్న రెండు విభిన్న చిత్రాలతో ముందుకు వచ్చింది. 'ఛావా'లో ఆమె చారిత్రక నేపథ్యంలో గౌరవం, దృఢత్వం, సున్నితత్వంతో కూడిన పాత్రలో నటించింది. 'థామా'లో రొమాన్స్, కామెడీ, హారర్, డ్రామాను సహజంగా ప్రదర్శించింది. రెండు చిత్రాలలోనూ రష్మిక ఏ జానర్ లేదా సవాలుతో కూడిన పాత్రనైనా సహజంగా మరియు ఆత్మ విశ్వాసంతో పోషించగలదని నిరూపించింది. తెలుగులో ఆమెకు 'ది గర్ల్ ఫ్రెండ్' మరొక హిట్ ఇచ్చింది.

**అనీత్ పడ్డా:** అనీత్ పడ్డా 'సయ్యారా' సినిమాతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆమె నటన సహజంగా ఉందని ప్రశంసలు వచ్చాయి. తన పాత్రను ఎంత అందంగా ప్రదర్శించిందంటే... ప్రేక్షకులు మొత్తం కథలో లీనమైపోయారు. అనీత్ పడ్డా భవిష్యత్తులో సినిమా రం గంలో ఒక పెద్ద స్టార్‌గా మారబోతోందని ఈ చిత్రం నిరూపిస్తుంది.





**తృప్తి డిమ్రి:** ఈ ఏడాది తృప్తి డిమ్రి 'ధడక్ 2'తో తన నటనలోని బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకుంది. ప్రేమ, హృదయ విదారకం, పోరాటం... ప్రతి భావోద్వే గంలో ఆమె ఎంతో నిజాయితీగా నటిం చింది. ఈ సినిమా ఆమె కెరీర్‌లో ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచింది. పెద్ద స్థాయి కథల్లోనూ భావో ద్వేగంతో కూడిన సున్నితత్వాన్ని నిజాయితీగా ఎలా నటించవచ్చో తృప్తి చూపించింది.



**యామీ గౌతమ్:** యామీ గౌతమ్ 'హక్' సినిమాతో ఈ ఏడాది థియేటర్లలోకి వచ్చింది. తనపై ప్రేక్షకులలో ఉన్న అంచనాలను అందుకుంది. ఇందులో ఆమె పాత్ర దృఢంగా, నిజాయితీగా భావోద్వేగాలతో నిండి ఉంది. ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా, యామీ కథకు ప్రాణం పోసింది. ఈ సినిమాతో ఆమె కేవలం గ్లామర్ పాత్రలనే ఎంచుకోదని, ప్రేక్షకులను ఆలోచింపజేసే మరియు అనుభూతి చెందే కథలను ఎంచుకుంటుందని స్పష్టం చేస్తుంది. 'హక్' ఆమెను హిందీ సినిమాలోని అత్యంత ప్రభావవంతమైన నటీమణులలో ఒకరిగా నిలిపింది.








**జాన్వీ కపూర్:** జాన్వీ కపూర్ ఈ ఏడాది తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. 'సన్నీ సంస్కారీ కి తులసి కుమారి'లో ఆమె కామెడీ టైమింగ్ తెరపై పాత్రకు ప్రాణం పోసింది. ఆ తర్వాత 'పరమ సుందరి'లో ఆమె కాన్ఫిడెన్స్ అద్భుతంగా ఉంది. 'హోమ్‌బౌండ్'లో నిజాయితీ, భావోద్వేగ భరిత పాత్రను పోషించింది. అది ప్రేక్షకుల హృదయాలను తాకింది. ఆ చిత్రం ఆస్కార్‌కు షార్ట్‌లిస్ట్ అయింది.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044